CELEBRATING 11TH YEAR ANNIVERSARY
ప్రకటన కర్తలకు,పాఠకులకు, తెలుగు ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పెన్‌పవర్ వారి
11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 9 సంచిక : 48 పేజీలు :12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కాకినాడ శనివారం 25 అక్టోబర్ 2025 వెల : 5/-రూ ॥

VOLUME :9 ISSUE : 48 PAGES :12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : KAKINADA SAT 25 OCTOBER 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Kakinada,Ongole,Visakhapatnam,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur





- హైదరాబాద్ నుంచి బెంగళూరుకు జర్నీ
- వేమూరి కావేరి బస్సుకు అంటుకున్న నిప్పు
- ఇప్పటి వరకు 19 మంది మృతదేహాలు వెలికితీత
- బస్సు ప్రమాదానికి కారణమైన బైకర్, అనధికారికంగా క్యారేజీ కేబిన్లో ప్రయాణిస్తున్న మరో ఇద్దరు మృతి..
- ప్రమాద సమయంలో ఇద్దరు డ్రైవర్లతో సహా 43 మంది
- బస్సు నుంచి సురక్షితంగా బయటపడ్డ 23 మంది

# బస్సు బుగ్గి

## కర్నూలు జిల్లాలో ఘోర బస్సు ప్రమాదం

## క్షణాల్లో 22 మంది సజీవ దహనం

### బస్సు డ్రైవర్ ను అదుపులోకి తీసుకున్నాం

హెూంమంత్రి అనిత



- కర్నూలు జిల్లాలో ఘోర బస్సు ప్రమాదం..
- దుర్ఘటనపై 16 బృందాలతో లోతైన దర్యాప్తునకు ఆదేశం
- ఏపీకి చెందిన మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారం
- డీఎన్ఏ పరీక్షల ద్వారా మృతదేహాల గుర్తింపు ప్రక్రియ

చిమ్మచీకట్లో 90 కిలోమీటర్ల వేగంగా దూసుకుపోతున్న ఓ ప్రైవేటు బస్సు అంతలోనే చిన్న కుదుపు.. ఏం జరిగింటే తెలుసుకునే లోపే బస్సులో అగ్నిప్రళయం.. క్షణాల్లో 22 మంది జీవితాలు సజీవదహనం అయ్యాయి. ఊహకు అందని విషాదం.. కర్నూలు జిల్లాలో శుక్రవారం తెల్లవారుజామున 3.30 గంటలకు భయానక దృశ్యం.. కల్లూరు మండలం చిన్నటేకూరు సమీపంలోని ఉల్లిందకొండ క్రాస్ వద్ద ప్రయాణికు లతో వెళ్తున్న ప్రైవేట్ వేల్స్ బస్సును బైక్ ఢీకొట్టింది. దీంతో ఒక్కసారిగా మంటలు అంటుకుని నిమిషాల్లోనే బస్సును చుట్టుముట్టాయి. అక్కడికక్కడే 22 మంది సజీవదహనం కాగా, మరో 23 మంది మరక్షితంగా బయటపడ్డారు. ఈ ప్రమాదానికి కారణమైన బైకర్ శంకర్, అనధికారికంగా క్యారేజ్ కేబిన్లో ప్రయాణిస్తున్న మరో ఇద్దరు కాలిబూడిదయ్యారు.. దీంతో మృతుల సంఖ్య 22కి పెరిగింది. గాయపడిన వారిని కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వీరిలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు డాక్టర్లు తెలిపారు.

వివరాలు 2లో..

## ప్రఖ్యాత ఎంసీజీలో మంత్రి నారా లోకేశ్...



- మెల్బోర్న్ క్రికెట్ గ్రౌండ్‌లో క్రికెట్ విక్టోరియా ప్రతినిధులతో మంత్రి లోకేశ్ భేటీ
- ఏపీ, విక్టోరియా మధ్య ఉమ్మడి శిక్షణా శిబిరాలు, మ్యాచ్‌ల నిర్వహణపై చర్చ
- ఏడాది పొడవునా ఆదాయం తెచ్చే ఎంసీజీ రెవెన్యూ మోడల్‌పై ఆసక్తి
- అమరావతిలో స్పోర్ట్స్ సిటీ నిర్మాణాన్ని వేగవంతం చేయడమే లక్ష్యం
- ఆంధ్రా క్రికెట్‌తో భాగస్వామ్యం, హై-పర్ఫార్మెన్స్ అకాడమీల ఏర్పాటుకు ప్రణాళిక
- క్రీడలు ఆర్థిక వ్యవస్థలను కూడా నడిపిస్తాయన్న మంత్రి నారా లోకేశ్

వివరాలు 2లో..

## బాలకృష్ణ బాడీ లాంగ్వేజ్ తెలిసి కూడా జగన్ అలా మాట్లాడడం పద్ధతి కాదు

- బాలకృష్ణపై జగన్ వ్యాఖ్యలను ఖండించిన మంత్రి పార్థసారథి
- అసెంబ్లీకి రాకుండా మాట్లాడటం సరికాదని హితవు
- జగన్ హయాంలో అదానీ డేటా సెంటర్ ఎందుకు రాలేదని ప్రశ్న
- నివాసయోగ్యం కాని సెంటు భూమి లేఅవుట్లు రద్దు చేస్తామని ప్రకటన



వివరాలు 2లో..

## స్వేచ్ఛా హక్కులపై భారత్‌కు ఐక్యరాజ్య సమితి సూచన..

## తీవ్రంగా స్పందించిన జైశంకర్

- మైనార్టీల రక్షణకు, భావ ప్రకటన, మీడియా స్వేచ్ఛా హక్కులు కాపాడాలన్న ఐరాస
- ఐరాస నిర్ణయాలు ప్రపంచ ప్రాధాన్యతలను ప్రతిబింబించలేవన్న జైశంకర్
- ఐరాసలో అర్థవంతమైన సంస్కరణలు జరగాలని వ్యాఖ్య

పెన్ పవర్ డెస్క్:మైనారిటీల రక్షణ, భావ ప్రకటన, మీడియా స్వేచ్ఛా హక్కులను కాపాడేందుకు భారత్ సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలని ఐక్యరాజ్య సమితి

వివరాలు 2లో..



## కర్నూల్ బస్సు ప్రమాదంపై షర్మిల దిగ్భ్రాంతి..

## ఉన్నతస్థాయి విచారణకు డిమాండ్



పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (ఏపీసీసీ) అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కర్నూలు జిల్లాలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ దురదృష్టకర ఘటనపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులను కఠినంగా శిక్షించాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆమె 'ఎక్స్' వేదికగా స్పందించారు. కర్నూలు జిల్లా చిన్నటేకూరు వద్ద ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ప్రమాదానికి గురైన ఘటన తనను తీవ్రంగా కలచివేసిందని షర్మిల

వివరాలు 2లో..

- కర్నూల్ బస్సు ప్రమాద ఘటనపై స్పందించిన వైఎస్ షర్మిల
- ప్రమాదం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందన్న ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు
- సజీవదహనం కావడం అత్యంత విచారకరమని ఆవేదన

## నమ్మలేకపోతున్నాను...

### అబుదాబిలో హిందూ ఆలయాన్ని చూసి ముగ్ధుడైన సీఎం చంద్రబాబు



- యూఏఈ పర్యటనలో అబుదాబి బీఏపీఎస్ ఆలయాన్ని సందర్శించిన సీఎం చంద్రబాబు
- తన జీవితంలో ఇదొక అద్భుతమైన అనుభవమని వ్యాఖ్య
- ఆలయ శిల్పకళను చూసి 'నిజమైన అద్భుతం' అని ప్రశంస
- చరిత్రలో నిలిచిపోయే అద్భుతమని ఆలయ నిర్మాణంపై కితాబు
- ఆలయ నిర్మాణానికి యూఏఈ నాయకత్వం సహకారాన్ని కొనియాడిన సీఎం

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, ప్రస్తుతం యూఏఈలో మూడు రోజుల పర్యటనలో ఉన్న సంగతి తెలిసిందే. ఈ పర్యటనలో భాగంగా ఆయన అబుదాబిలోని బోచాసన్వాసి అక్షర్ పురుషోత్తం స్వామినారా యణ్ సంస్థ

వివరాలు 2లో..

## బంగాళాఖాతంలో మరో అల్పపీడనం...

## ఈ నెల 27 నాటికి తుపాను

- శనివారానికి వాయుగుండంగా మారే అవకాశం
- సోమవారం నాటికి మరరింత బలపడి తుపానుగా రూపాంతరం
- మత్స్యకారులు, రైతులు అప్రమత్తంగా ఉండాలని ఏపీఎస్డీఎంఏ సూచన
- తీరం వెంబడి బలమైన ఈదురుగాలులు వీస్తాయని వెల్లడి

వివరాలు 2లో..



## సుంకాలపై ట్రంప్ బెదిరింపులు.. పీయూష్ గోయల్ కీలక వ్యాఖ్యలు

- భారతదేశం ఎవరికీ తలొగ్గదని, హడావుడి నిర్ణయాలు తీసుకోదన్న గోయల్
- అభివృద్ధి చెందిన దేశంగా మారడానికి వ్యూహాత్మక విధానాలను అనుసరిస్తోందన్న కేంద్ర మంత్రి
- మరిన్ని సుంకాలు వేస్తామంటే కొత్త మార్కెట్లను వెతుక్కుంటామని హెచ్చరిక

పెన్ పవర్ డెస్క్:అమెరికా – భారత్ ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కోసం చర్చలు జరుగుతున్న సమయంలో కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ కీలక వ్యాఖ్యలు చేశారు. వాణిజ్య ఒప్పందాల విషయంలో భారత్ ఎవరికీ తలొగ్గదని, తొందరపాటు నిర్ణయాలు తీసుకోదని ఆయన స్పష్టం చేశారు. జర్మనీ రాజధాని బెర్లిన్‌లో జరిగిన ప్రపంచ దేశాల ఉన్నతస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ, అభివృద్ధి చెందిన దేశంగా మారడానికి భారత్ అనేక వ్యూహాత్మక విధానాలను అనుసరిస్తోందని అన్నారు. కరోనా

వివరాలు 2లో..



## ఎడిటర్ వ్యూ

# గూగుల్ డేటా సెంటర్.. వంద అనుమానాలు

గ్లోబల్ టెక్ దిగ్గజం గూగుల్ వైజాగ్‌లో ఎంటరవుతోంది. ఇంటర్నెట్ ప్రపంచాన్నే తన గుప్పిట్లో పెట్టుకున్న గూగుల్.. ప్రపంచంలోనే అతిపెద్ద %ూ×% హబ్‌ను విశాఖపట్నంలో ఏర్పాటు చేస్తోంది. ఇంతవరకూ అమెరికాబయట గూగుల్ ఇంత భారీ ప్రాజెక్టు ఏర్పాటు చేయలేదు. ఏకంగా లక్షా 30వేల కోట్ల పెట్టుబడి వస్తున్నట్లు ప్రకటించింది. ఇంత పెద్ద సంస్థ అంత పెద్ద పెట్టుబడిని పెడుతుంటే.. అది రాష్ట్రానికి గర్వకారణంగానేఉంటుంది. అయితే ఈ ప్రాజెక్టుపై సంబరం ఎంతుందో ఆందోళన కూడా అదే స్థాయిలో ఉంది. ఒక బిగ్ జెయింట్ వచ్చినప్పుడు.. ఎలాంటి ఎకోసిస్టమ్ వస్తుందన్న దానికి హైదరాబాద్‌లో మైక్రోసాఫ్ట్ ఉదాహరణగా ఉంది.ఇప్పుడు అదే సిమిలారిటీ వైజాగ్‌లో కనిపిస్తోంది. కానీ మరి అలాంటి డవలప్‌మెంట్ ఇక్కడ వస్తుందా..? ప్రభుత్వం చెప్పే ఉద్యోగాలు రావు అని, పర్యావరణపరంగా సమస్యలు అని.. ఈ ప్రభుత్వం గూగుల్‌ను రప్పించడంకోసం ఉదారంగా చాలా తాయిలాలు ఇచ్చేసిందని.. ప్రచారం జరుగుతోంది. ఇంత జరుగుతున్నప్పుడు.. ప్రభుత్వం వైపు నుంచి దానిపై క్లారిటీ ఇవ్వాల్సిన అవసరం ఉంది. గూగుల్ రాకపై అధికార ప్రకటన వచ్చింది, ఆతర్వాత సంబంధిత మంత్రి లోకేష్ మీడియా సమావేశంలో చాలా విషయాలు చెప్పారు. అయినా కానీ కొన్ని ప్రశ్నలు అలాగే మిగిలిపోయాయి. దీనిపై ప్రభుత్వం నుంచి మాత్రం క్లారిటీ రావడం లేదు. లక్ష కోట్లకు పైగాపెట్టుబడి అంటే.. ఆ స్థాయిలో ఉద్యోగాలు ఉండాలి కదా.. ప్రభుత్వం ఏకంగా 1.8లక్షల ఉద్యోగాలు వస్తాయంటోంది. దీనిపైనే ఎక్కువ సందేహాలున్నాయి. మామూలుగా ఓ డేటా సెంటర్‌లో 200 కు మించి శాశ్వతఉద్యోగాలు ఉండవని లెక్కలు చెబుతున్నాయి. పరోక్ష ఉద్యోగాలు ఓ 600 ఉంటాయి. అంటే మొత్తం 1000కి మించి వచ్చే అవకాశం లేదు. నిర్మాణ సమయంలో 20వేల మందికి తాత్కాలిక ఉద్యోగాలు ఉంటాయి. వైసీపీ ప్రభుత్వంలో అదానీ సెంటర్ 300 మెగావాట్లతో ఏర్పాటు చేస్తున్నప్పుడు.. 39వేల ఉద్యోగాలు వస్తాయని స్వయంగా అప్పటి సీఎం జగన్ చెప్పారు. ఇప్పుడు వస్తోంది.. దానికి 3రెట్లు ఉంది. అంటే లక్షా 20వేలఉద్యోగాలు రావాలి... డేటా సెంటర్‌తో పాటు.. ఐటీ పార్క్, స్కిల్ యూనివర్సిటీ కూడా ఉంది అందుకే అన్ని ఉద్యోగాలు చెప్పామంటోంది. అప్పటి ఐటీ మంత్రి గుడివాడ అమరనాథ్ ఉద్యోగాల గురించి ప్రశ్నిస్తున్నారు. కానీఅన్ని ఉద్యోగాలు ఎలా వస్తాయని ప్రభుత్వం నుంచి అధికారికంగా క్లారిటీ ఇవ్వడం లేదు. డేటా సెంటర్ కాకుండా ఇంకేమైనా వస్తాయా..?డేటా సెంటర్ కోసం తుర్లవాడలో 200 ఎకరాలు, ఆనందపురం ముడసర్లోవలో100 ఎకరాలు, రాంబిల్లిలో 160 ఎకరాలు తీసుకున్నారు. ఈ మూడూ ఒకచోట లేవు. ఈ మూడు చోట్ల కలిపి క్లస్టర్ వస్తోందా.. లేదా వేరు వేరు ప్రాజెక్టులా.. దీనిపై స్పష్టత రావాల్సి ఉంది. పెద్ద ప్రాజెక్టు రావాలన్నాఎన్విరాన్‌మెంటల్ ఇంపాక్ట్ అసెస్‌మెంట్ జరగాలి.. ఈ ప్రాజెక్టు కోసం ఆ అసెస్‌మెంట్ జరిగిందా.. జరిగితే దాని ఇంపాక్ట్ ఏంటి.. అన్నది ఎక్కడా పబ్లిక్ డాక్యుమెంట్ లేదు. ఈ ప్రాజెక్టు వల్ల పర్యావరణంపై పడే ప్రభావంఏంటన్నదానిపై ప్రభుత్వం క్లారిటీ ఇవ్వడం లేదు. పర్యావరణ ప్రభావ అంచనా కోసం పబ్లిక్ హియరింగ్ జరపాలి. బహుశా దానిని ముందు ముందు నిర్వహిస్తారా లేక అన్ని అనుమతులు ఇచ్చేశారా... దీని గురించిచెప్పడం లేదు. ప్రాజెక్టుకు సంబంధించిన ఏ నివేదికలు బయట పెట్టడం లేదు కాబట్టి భూ కేటాయింపులు రద్దు చేయాలని హ్యూమన్ రైట్స్ ఫోరమ్ డిమాండ్ చేస్తోంది. గూగుల్ లాంటి భారీ ప్రాజెక్టును ఆకర్షించడానికిఇన్సెంటివ్‌లు ఇవ్వాల్సి ఉంటుంది. అందులో ఏం తప్పు లేదు. చాలా సందర్భాల్లో సంప్రదింపుల ద్వారా ఇది జరుగుతుంది. ఒక్కో సందర్భంలో ఇలాంటి ప్రతిష్టాత్మక ప్రాజెక్టును తీసుకురావడానికి.. ఇతర రాష్ట్రాలతోపోటీని తట్టుకోవడానికి ఎక్కువగానే రాయితీలు ఇవ్వాల్సి ఉంటుంది. అయితే గూగుల్‌తో వస్తున్న లాభం కంటే.. ప్రభుత్వం ఇస్తున్న రాయితీలే ఎక్కువ అని విమర్శలు వచ్చాయి. కర్ణాటక మంత్రి ప్రియాంక్ ఖర్గే.. ఏపీ
ప్రభుత్వం 22వేల కోట్ల రాయితీలు ఇచ్చిందని.. చెప్పారు. ఏపీలో ఉన్న ఆర్థిక పరిస్థితికి అంత అవసరమా.. ఇది రైట్ ఇన్వెస్ట్‌మెంట్ కాదు అని ఆయన విమర్శించారు. గూగుల్‌కి ఏమిచ్చారు అన్నది స్పష్టంగా ఎక్కడాచెప్పలేదు. మనీ కంట్రోల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో లోకేష్ మాత్రం భూమిని ఊరికే ఇవ్వలేదని మార్కెట్ ప్రైస్‌లో కొంత డిస్కౌంట్ ఇచ్చామని చెప్పారు. అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం భూమి విలువలో25శాతం, కమర్షియల్ విద్యుత్‌లో యూనిట్‌కు ఒక రూపాయి... స్టేట్ జీఎస్టీ ఎస్జీఎస్టీలో పూర్తిగా మినహాయింపు, స్టాంప్ డ్యూటీ, ఎలక్ట్రిసిటీ డ్యూటీ మినహాయింపులు ఇచ్చారని చెబుతున్నారు. దీని ద్వారా వచ్చే లాభంఇన్ సెంటివ్ లను మించి ఉంటుందని ప్రభుత్వం స్పష్టంగా చెప్పడం లేదు. మిగతా రాష్ట్రాల్లో ఈ స్థాయిలో రాయితీలు లేవని చెబుతున్నారు. ఇప్పుడు ప్రజల్లో ఆందోళనకు కారణమైన అంశం ఇది. ఇతర దేశాల్లో డేటాసెంటర్లపై వ్యతిరేకత ఉందని.. దీనికి భారీ ఎత్తున నీళ్లు అవసరం అవుతాయని.. వైజాగ్‌లో డేటా సెంటర్ చుట్టుపక్కల భూగర్భ జలాలు అడుగంటి పోతాయని.. అక్కడ భూములు కొనొద్దని చాలా ప్రచారాలుజరుగుతున్నాయి. ఈ ఆందోళనలను ప్రభుత్వం పట్టించుకోవాలి. ఈ డేటాసెంటర్‌కు ఎంత నీరు అవసరం అవుతుందన్న డాక్యుమెంట్ లేదు. అయితే ఓపెన్ %ూ×% సోర్సుల ద్వారా అంచనా కట్టింది ఏంటంటే.. గూగుల్‌డేటా సెంటర్‌కు ప్రతిరోజూ 11-19 మిలియన్ లీటర్ల నీరు అవసరం అని లెక్క గట్టారు. వైజాగ్ కు సరిపడా నీరు అవసరం అవుతుందా అని పరిశీలిస్తే.. అంత ఉండకపోవచ్చు. విశాఖపట్టణానికి ప్రతిరోజూ 400మిలియన్ గ్యాలన్ల నీరు అవసరం అవుతోంది. ఏడాదికి 146 బిలియన్ లీటర్లు అవసరం.. డేటా సెంటర్‌కు ఏడాదికి 4-7 బిలియన్ లీటర్లు అవసరం. విశాఖ అవసరాల్లో 3-5% అవసరం అవుతుందని అర్థంఅవుతోంది. ఈ లెక్కల ప్రకారం ఏడాదికి 0.25%ఎవీజ% అవసరం. అయితే ఇది అధికారిక సమాచారం కాదు. ఇది గోదావరి నుంచి ఇస్తామని చెబుతున్నారు కానీ.. ఏంత అనే క్లారిటీ లేదు. ఇది మరో ముఖ్యమైనవిషయం. దీనిపై కూడా ప్రభుత్వం నుంచి ఎంత అవసరమో చెప్పలేదు. ఓపెన్ సోర్సులో ఉన్న సమాచారం ప్రకారం 1 %+ఔ% డేటా సెంటర్‌ను ఒక గంట నిర్వహించాలంటే.. గిగా వాట్ విద్యుత్ అవసరం. ఇది ఒకరోజుకు 24 మిలియన్ వాట్ అవర్ అవసరం అవుతుంది. వైజాగ్ సిటీ మొత్తం ఉపయోగించేది రోజులు 18 మిలియన్ వాట్ అవర్. అంటే వైజాగ్ వాడే విద్యుత్ కంటే.. 30శాతం ఎక్కువ. ఈ లెక్కలు కరెక్టు అనికాదు.. అందుబాటులో ఉన్న సమాచారం మాత్రమే. అయితే దీనిపై లోకేష్ ఓ క్లారిటీ ఇచ్చారు. దీని కోసం ప్రత్యేకంగా గ్రిడ్ ఏర్పాటు చేస్తున్నామంటున్నారు. ఎంత విద్యుత్ అవసరమో చెప్పలేదు కానీ.. ఆ విద్యుత్‌మొత్తం రెన్యువల్ ఎనర్జీ.. అంటే సోలార్, విండ్, స్టోరేజ్ ద్వారా చేస్తామన్నారు. ప్రత్యేకమైన గ్రిడ్ ఏర్పాటుకు గూగుల్ పెట్టుబడి పెడుతుందని.. ఆ విద్యుత్‌లో తాము డిస్కౌంట్ ఇస్తామని లోకేష్ చెప్పారు. అయితే ఈ గ్రిడ్‌ద్వారా వచ్చే విద్యుత్ సరిపోతుందా.. పీక్ అవర్స్ లో సరిపోకపోతే.. థర్మల్ విద్యుత్ వాడాల్సి ఉంటుందన్న విమర్శలు ఉన్నాయి. దీనిపై స్పష్టత లేదు, గూగుల్ విషయంలో మరో విమర్శ.. ఇది చాలా రహస్యంగాఉంచడం గురించి. పెట్టుబడులు కన్‌ఫామ్ అయ్యే వరకూ రహస్యంగా ఉంచడం అనేది వ్యూహాత్మక నిర్ణయమే. కానీ పారదర్శకతపై సందేహాలు వస్తున్నప్పుడు క్లారిటీ ఇవ్వాల్సి ఉంటుంది. గూగుల్ పెట్టుబడి పెట్టడానికిముందు రోజు కూడా ప్రభుత్వ అధికారిక ప్రెస్‌నోట్‌లో 10 బిలియన్ డాలర్ల పెట్టుబడి అన్నారు. కానీ.. ఒప్పందం కుదిరిన తర్వాత.. అది 15 బిలియన్ డాలర్లు అని చెప్పారు. ఏకంగా 40వేల కోట్ల పెట్టుబడి పెరిగిపోయింది. ఒక్క రోజులో అంత పెరుగుదల ఎలా సాధ్యం అయింది.? గూగుల్‌తో పాటు.. అదానీ, ఎయిర్‌టెల్ చేరాయి. ఇదంతా ఎలా జరిగిందన్న విషయంలో పారదర్శకత లేదన్న వ్యాఖ్యానాలు ఉన్నాయి. ఇవికాకుండా.. డేటా సెక్యూరిటీ.. డేటా సావరినీటి వంటి విషయాలపైనా చర్చ జరుగుతోంది. అయితే ఇండియాకు సంబంధించిన డేటా దేశం దాటి పోదని.. ఆ విషయంలో చట్టపరమైన రక్షణ ఉందని లోకేష్ చెప్పారు. కానీపైన చర్చించిన మిగిలిన విషయాలపై ప్రభుత్వం క్లారిటీ ఇవ్వడం లేదు.

## ప్రఖ్యాత ఎంసీజీలో మంత్రి నారా లోకేశ్...

ఆంధ్రప్రదేశ్‌లో క్రీడారంగ అభివృద్ధి, ముఖ్యంగా అమరావతిలో ప్రపంచ స్థాయి స్పోర్ట్స్ సిటీ నిర్మాణమే లక్ష్యంగా రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఆస్ట్రేలియాలో పర్యటిస్తున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన శుక్రవారం చారిత్రాత్మక మెల్బోర్న్ క్రికెట్ గ్రౌండ్ (ఎంసీజీ)ను సందర్శించి, క్రికెట్ విక్టోరియా ఎగ్జిక్యూటివ్‌లతో సమావేశమయ్యారు.ఈ భేటీలో, ఆంధ్రప్రదేశ్, విక్టోరియా మధ్య క్రీడా సంబంధాలను బలోపేతం చేసే అంశంపై ప్రధానంగా చర్చించారు. ఇరు ప్రాంతాల క్రీడాకారుల నైపుణ్యాన్ని పెంచేందుకు ఉమ్మడి శిక్షణా శిబిరాలు, స్నేహపూర్వక మ్యాచ్‌లు నిర్వహించే అవకాశాలను పరిశీలించాలని లోకేశ్ వారిని కోరారు. ఏపీలో క్రీడలకు ఉన్న ఆదరణ, ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహాన్ని ఆయన వివరించారు.ఎంసీజీ కేవలం క్రికెట్ మ్యాచ్‌లకే పరిమితం కాకుండా, ఏడాది పొడవునా ఆదాయం ఆర్జించే విధానం తనను ఎంతగానో ఆకట్టుకుందని ఈ సందర్భంగా లోకేశ్ తెలిపారు. మైదానంలో ఎలాంటి క్రీడా కార్యకలాపాలు లేనప్పుడు కూడా, ఇక్కడి కన్వెన్షన్, బాంకెట్ హాళ్లు నిత్యం కార్యక్రమాలతో నిండి ఉంటాయని తెలుసుకుని ఆశ్చర్యపోయినట్లు చెప్పారు. ఈ స్టేడియం ద్వారానే విక్టోరియా ప్రభుత్వానికి పర్యాటకం, పన్నుల రూపంలో ఏటా 1.3 బిలియన్ ఆస్ట్రేలియన్ డాలర్ల ఆదాయం వస్తోందని అధికారులు వివరించినట్లు పేర్కొన్నారు.క్రీడలు కేవలం యువతకు స్ఫూర్తినివ్వడమే కాకుండా, ఆర్థిక వ్యవస్థలను కూడా బలోపేతం చేస్తాయని లోకేశ్ అభిప్రాయపడ్డారు. ఇదే తరహాలో అమరావతిలో స్పోర్ట్స్ సిటీని అభివృద్ధి చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఇందుకోసం ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్‌తో భాగస్వామ్యం ఏర్పాటు చేసుకోవడం, హై-పర్‌ఫార్మెన్స్ అకాడమీలను నెలకొల్పడం, స్పోర్ట్స్ సిటీ నిర్మాణాన్ని వేగవంతం చేయడమే తమ రోడ్‌మ్యాప్ అని ఆయన వివరించారు.

# బస్సు బుగ్గి

**మృత్యు ప్రయాణం ఇలా..**

-నేమూరి కావేరి ట్రావెల్స్ మెయిన్ ఆఫీస్ పటాన్చెరులో ఉంది. కూకట్పల్లిలో మరో కార్యాలయం ఉంది. ప్రమాదానికి గురైన వోల్వో బస్సు (డీడీ01ఎన్ 9490).. రాత్రి 9.30గం. పటాన్ చెరు నుంచి ప్రారంభమైంది. బీరంగూడ, గండి మైసమ్మ. బాచుపల్లి ఎక్స్ రోడ్, సూరారం, మియాపూర్, ఆల్విన్ ఎక్స్ రోడ్. వనస్థలి పురం పాయింట్లలో ప్రయాణికులను ఎక్కిం చుకొని బెంగళూరు వైపు బయల్దేరింది అర్ధరాత్రి 3.30గంటల ప్రాంతంలో కర్నూలు జిల్లా కలూరు మండలం చిన్నటేకూరు ఉల్లింద కొండ క్రాస్ వద్దకు చేరుకోగానే ఓ బైక్ను బస్సు ఢీకొట్టింది. బైకోను ఈడ్చుకెళ్లడంతో ఇంజిన్ వద్ద పైప్ పగిలి మంటలు చెలరేగి ఈ ఘోరం సంభవించింది. మంటలు చెలరేగాక.. ఎమర్జెన్సీ డోర్ తెరుచుకోలేదు. బస్సు ఆగడంతో కొందరికి మెలుకువ వచ్చి లేచి చూశారు.

**మంటలు చెలరేగడంతో..**

కాగా, బస్సు డ్రైవర్, సహాయకుడు, కొందరు ప్రయాణికులు ఎమర్జెన్సీ డోర్లు బద్దలు కొట్టుకుని బయటపడ్డారు. ఆ సమయంలో అటుగా వెళ్తున్న
నవీన్ తన కారులో గాయపడ్డ ఆరుగురిని ఆస్పత్రికి తరలించారు.
హైమారెడ్డి అనే మరో మహిళ మంటలు చెలరేగడాన్ని చూసి అప్రమ తమై పోలీసులకు సమాచారం అందించారు.

**డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే..**

డ్రైవర్ నిర్లక్ష్యంతోనే ఈ ఘోర ప్రమాదం జరిగిం దీని.. బైక్ ను ఢీ కొట్టినప్పుడే డ్రైవర్ బస్సును ఆపి ఉంటే ఇంతటి ఘోరం జరిగి ఉండేది కాదని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. "మంటలు అంటుకోగానే అద్దాలు బద్దలు కొట్టి బయటకు దూకేశాం. అప్పటికే మా సోదరుడ్ కుటుంబం మంటల్లో చిక్కుకుంది. డ్రైవర్ నాళ్ల రక్షణ వాళ్లు చూసుకున్నారు. ప్రమాణీకులను పట్టించుకో
"లేదు" అని గాయపడ్డ ఓ ప్యాసింజర్ వాపోయారు. అలాగే.. ఘటన జరిగిన తర్వాత వాళ్ల రక్షణ చూసుకున్నారే తప్ప.. తమను అప్రమత్తం చేయలేదని, అది జరిగి ఉంటే అంతా క్షేమంగా బయటపడేవాళ్లని చికిత్స పొందుతున్న మరో ప్రయాణికుడు తెలిపాడు.

**బైకర్ కూడా సజీవ దహనం...**

ప్రమాదానికి కారణమైన బైక్ సైతం బస్సు కిందే కాలిన స్థితిలో ఉండిపోగా.. బైకర్ మృతదేహం రోడ్డు పక్కనే పడి ఉంది. అతని పేరు శివ శంకర్ గా గుర్తించారు కొడుకు మృతితో యశోదమ్మ బోరున విలపిస్తూ కనిపించింది.

**మృతుల సంఖ్య పెరగొచ్చు: డీఐజీ**

ఈ ఘటనపై కర్నూల్ రేంజ్ ఐజీ కోయ ప్రవీణ్ స్పందించారు. బస్సు మ్యానుఫ్యాక్చరింగ్ లోనే లోపాలున్నాయని ఆరోపించారు.
బస్సులు ప్రమాదాలకు గురైతే.. ప్రయాణికుల ప్రాణనష్టం తగ్గించేలా బస్సు నిర్మాణంలో మెటీరియల్ వాడటం లేదన్నారు. ప్రయాణి కులు ప్రాణాలతో బయటపడేలా బస్సు నిర్మాణంలో ప్రికాషన్స్ లేవన్నారు. బస్సుల ఫైర్ యాక్సిడెంట్ సేఫ్టీపై సమీక్ష జరగాలని, బస్సు నిర్మాణానికి ఎలాంటి మెటీరియల్ వాడాలన్న దానిపై కూడా అధ్యయనం చేయాలని ఐజీ కోయ ప్రవీణ్ తెలిపారు. ట్రావెల్స్ బస్సు ప్రమాదానికి గురైన సమయంలో బస్సులో 39 మంది ప్రయాణి కులు. ఇద్దరు పిల్లలు ఉన్నారని తెలిపారు. వారిలో కొందరు మాత్రం అద్దాలు పగలగొ ట్టుకుని ప్రాణాలతో బయటపడ్డారని, స్వల్ప గాయాలు కావడంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారని తెలిపారు. ఏసీ స్లీపర్ బస్సు కావడంతో మంటలకు పొగ బస్సు మొత్తం అలుముకుని ప్రయాణికులకు ఊపిరాడని పరిస్థితి నెలకొందని వివరించారు. బస్సు డోర్ తెరుచుకోకపోవడం. బస్సులో నుంచి బయటికి వచ్చే దారి కూడా ఇరుకుగా ఉండటంతో చాలా మంది లోపలే ఉండిపోయి ప్రాణాలు కోల్పోయారని చెప్పారు. బస్సు నిర్మాణానికి వాడిన మెటీరియల్ మంటల తీవ్రతను పెంచేలా ఉందన్నారు. ప్రమాద సమయంలో సిబ్బందితో కలిపి మొత్తం 43 మంది ఉన్నారు. గాఢ నిద్రలో ఉండడంతో తేరుకునే లోపే ఘోరం జరిగిపోయింది. ఘటన నుంచి 23 మంది బయటపడ్డారు. ప్రమాద తీవ్రతను డ్రైవర్ అంచనా వేయలేదు. ఇప్పటిదాకా 19 మృతదేహాలను నెలికి తీశాం. చికిత్స పొందుతున్నవాళ్ల పరిస్థితి. విషమంగా ఉంది. దీంతో మృతుల సంఖ్య పెరగొచ్చు అని డీఐజీ కోయప్రవీణ్ అన్నారు.

# బస్సు డ్రైవర్ ను అదుపులోకి తీసుకున్నాం

కర్నూలు జిల్లాలో చోటుచేసుకున్న ఘోర బస్సు ప్రమాదం పెను విషాదాన్ని మిగిల్చింది. ఈ దుర్ఘటనలో ఇద్దరు చిన్నారులతో సహా మొత్తం 19 మంది ప్రయాణికులు సజీవ దహనమయ్యారు. ఈ భయంకర ఘటనపై ప్రభుత్వం తక్షణమే స్పందించింది. ప్రమాదంపై లోతైన దర్యాప్తు కోసం 16 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడంతో పాటు, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున ఆర్థిక సహాయాన్ని ప్రకటించింది.శుక్రవారం కర్నూలులోని వ్యాస్ ఆడిటోరియంలో రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత, రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించి ప్రమాద వివరాలను వెల్లడించారు. ప్రమాద సమయంలో బస్సులో నలుగురు చిన్నారులు, 39 మంది పెద్దలు ఉన్నారని హోం మంత్రి తెలిపారు. 19 మంది చనిపోయారని వెల్లడించారు. మృతుల్లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుంచి ఆరుగురు చొప్పున, కర్ణాటక, తమిళనాడు నుంచి ఇద్దరు చొప్పున, బీహార్, ఒడిశా నుంచి ఒక్కొక్కరు ఉన్నారని ఆమె వివరించారు. మరో మృతదేహాన్ని ఇంకా గుర్తించాల్సి ఉందన్నారు. ప్రమాదంలో గాయపడిన తొమ్మిది మందికి కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నట్లు పేర్కొన్నారు.

**డీఎన్ఏ పరీక్షలతో మృతదేహాల గుర్తింపు**

ప్రమాద తీవ్రతకు మృతదేహాలు పూర్తిగా కాలిపోయి గుర్తుపట్టలేని విధంగా ఉన్నాయని హోం మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో, మృతుల గుర్తింపు కోసం డీఎన్ఏ పరీక్షలు నిర్వహించాలని నిర్ణయించామన్నారు. శాంపిల్స్ సేకరించి, కుటుంబ సభ్యుల డీఎన్ఏతో సరిపోల్చిన తర్వాతే మృతదేహాలను వారికి అప్పగిస్తామని స్పష్టం చేశారు. ఈ ప్రక్రియకు కొంత సమయం పట్టవచ్చని, బాధితుల కుటుంబాలు సహకరించాలని కోరారు.

**అన్ని కోణాల్లో దర్యాప్తు**

ఈ దారుణ ఘటనపై ఇప్పటికే కేసు నమోదు చేశామని, దర్యాప్తును ముమ్మరం చేశామని మంత్రి అనిత తెలిపారు. బస్సు డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు చెప్పారు. డ్రైవర్ ఇచ్చిన ప్రాథమిక సమాచారం ఆధారంగా కొన్ని కీలక అంశాలను పరిశీలిస్తున్నామన్నారు. ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలను నిగ్గు తేల్చేందుకు 16 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామని, అన్ని కోణాల్లో లోతైన దర్యాప్తు జరుగుతుందని ఆమె హామీ ఇచ్చారు. దర్యాప్తు నివేదిక వీలైనంత త్వరగా ప్రభుత్వానికి అందుతుందని పేర్కొన్నారు.

**బాధితులకు ప్రభుత్వ అండ**

అనంతరం, రవాణా శాఖ మంత్రి రాం ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు తక్షణ సహాయక చర్యలు చేపట్టామన్నారు. ప్రమాదంలో మరణించిన ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారి కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున ఆర్థిక సహాయం
అందిస్తామని ప్రకటించారు. అలాగే, గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించడంతో పాటు రూ.2 లక్షల ఆర్థిక సాయం అందజేస్తామని తెలిపారు. బాధితుల కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. ఈ దుర్ఘటన రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది. దర్యాప్తు పూర్తయితే ప్రమాదానికి సంబంధించి మరిన్ని వివరాలు వెలుగులోకి వస్తాయి.

# కర్నూల్ బస్సు ప్రమాదంపై షర్మిల దిగ్భ్రాంతి.. ఉన్నతస్థాయి విచారణకు డిమాండ్

- మొదటి పేజి తరువాయి

పేర్కొన్నారు. ప్రమాదంలో ప్రయాణికులు సజీవదహనం కావడం అత్యంత విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.
ప్రభుత్వం తక్షణమే స్పందించి సహాయక చర్యలను ముమ్మరం చేయాలని షర్మిల సూచించారు. ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్య సేవలు అందించి, మృతుల సంఖ్య పెరగకుండా చూడాలని కోరారు. మరణించిన వారి కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఘటనపై ఉన్నతస్థాయి విచారణ జరిపించాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.
కాగా, ఈ ప్రమాద సమయంలో బస్సులో మొత్తం 42 మంది ప్రయాణికులు ఉన్నట్లు తెలుస్తోంది. వీరిలో 19 మంది సురక్షితంగా ప్రాణాలతో బయటపడినట్లు సమాచారం. మృతదేహాలు పూర్తిగా కాలిపోవడంతో ఫోరెన్సిక్ నిపుణులు వాటిని గుర్తించే పనిలో నిమగ్నమయ్యారు.

# సుంకాలపై ట్రంప్ బెదిరింపులు.. పీయూష్ గోయల్ కీలక వ్యాఖ్యలు

- మొదటి పేజి తరువాయి

మహమ్మారి సమయంలో ప్రపంచ దేశాల మధ్య ఏర్పడిన అంతరాయాల నేపథ్యంలో, 2021లో భారతదేశ వాణిజ్య విధానంలో మార్పు తీసుకువచ్చామని ఆయన పేర్కొన్నారు. అభివృద్ధి చెందిన దేశంగా మారాలంటే ఒంటరిగా ఉండకూడదని, ఇతర దేశాలతో విశ్వసనీయ సంబంధాలను కొనసాగించాలని నిర్ణయించుకున్నట్లు వెల్లడించారు. అందులో భాగంగానే అభివృద్ధి చెందిన దేశాలతో వాణిజ్య సంబంధాలను ఏర్పరుచుకుంటున్నామని తెలిపారు. దీని ద్వారా సాంకేతికత, పెట్టుబడులు, అంతర్జాతీయ మార్కెట్లు వంటి ప్రయోజనాలు ఉంటాయని అన్నారు. భారత్ వాణిజ్య ఒప్పందాలకు
కట్టుబడి ఉంటుందని, కానీ ఒత్తిడితో మాత్రం చర్చలు జరపదని స్పష్టం చేశారు. ఇప్పటికే భారత్‌పై ఉన్న సుంకాలను అంగీకరిస్తున్నామని, అలాగని మరిన్ని సుంకాలు వేస్తామనే బెదిరింపు ధోరణిని అంగీకరించేది లేదని తేల్చి చెప్పారు. ప్రత్యామ్నాయ మార్గాలు, కొత్త మార్కెట్లను అన్వేషిస్తామని వ్యాఖ్యానించారు.

# బంగాళాఖాతంలో మరో అల్పపీడనం... ఈ నెల 27 నాటికి తుపాను

ఆగ్నేయ బంగాళాఖాతంలో కొత్తగా మరో అల్పపీడనం ఏర్పడింది. ఇది వేగంగా బలపడుతోందని, రానున్న 72 గంటల్లో తుపానుగా మారే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) వెల్లడించింది. దీని ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు.శుక్రవారం ఉదయం నాటికి ఆగ్నేయ బంగాళాఖాతంలో కేంద్రీకృతమై ఉన్న ఈ అల్పపీడనం, పశ్చిమ-వాయవ్య దిశగా నెమ్మదిగా కదులుతోంది. ఇది మరింత బలపడి అక్టోబర్ 25 (శనివారం) నాటికి వాయుగుండంగా, అక్టోబర్ 26 (ఆదివారం) నాటికి తీవ్ర వాయుగుండంగా మారనుందని ఐఎండీ తెలిపింది. అక్టోబర్ 27 (సోమవారం) ఉదయానికి నైరుతి, పశ్చిమ-మధ్య బంగాళాఖాతంలో ఇది తుపానుగా రూపాంతరం చెందే అవకాశం ఉందని స్పష్టం చేసింది.ఈ తుపాను ప్రభావంపై ఏపీ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ (%ూ్రాణహీూ%) ఎండీ ప్రఖర్ జైన్ కీలక వివరాలు వెల్లడించారు. అల్పపీడనం ప్రభావంతో రాష్ట్రంలో శుక్ర, శనివారాల్లో కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తాయని తెలిపారు. ఆదివారం భారీ నుంచి అతి భారీ వర్షాలు, సోమవారం అత్యంత భారీ వర్షాలు పడే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. రైతులు వ్యవసాయ పనుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రజలు సురక్షితంగా ఇళ్లలోనే ఉండాలని సూచించారు.తీరం వెంబడి బలమైన ఈదురుగాలులు వీచే ప్రమాదం ఉన్నందున మత్స్యకారులు ఎట్టిపరిస్థితుల్లోనూ సముద్రంలోకి వేటకు వెళ్లరాదని అధికారులు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉందని, ప్రజలు ఎప్పటికప్పుడు వాతావరణ శాఖ సూచనలను పాటిస్తూ జాగ్రత్తగా ఉండాలని కోరారు.

### స్వేచ్ఛా హక్కులపై భారత్‌కు ఐక్యరాజ్య సమితి సూచన..

# తీవ్రంగా స్పందించిన జైశంకర్

- మొదటి పేజి తరువాయి

మానవ హక్కుల కమిషన్ ఛైర్మన్‌గా ఉన్న స్విట్జర్లాండ్ వ్యాఖ్యానించింది. ఈ వ్యాఖ్యలపై భారత విదేశాంగ మంత్రి జైశంకర్ గట్టిగా స్పందించారు. ఐక్యరాజ్య సమితి నిర్ణయాలపై ఆయన తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఐరాస నిర్ణయాలు ప్రపంచ ప్రాధాన్యతలను ప్రతిబింబించలేవని స్పష్టం చేశారు.ఐరాస 80వ వార్షికోత్సవం సందర్భంగా పోస్టల్ స్టాంపు విడుదల చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, వివాదాల యుగంలో శాంతి అవశ్యమని జైశంకర్ అన్నారు. ప్రస్తుతం ప్రపంచం క్లిష్ట పరిస్థితుల్లోకి వెళు తోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి సమయంలో ఐక్యరాజ్య సమితిలో అంతా సరిగా లేదని అన్నారు. ఐరాసలో అర్థవంతమైన సంస్కరణలు జరగాలని పిలుపునిచ్చారు. ఐక్యరాజ్య సమితిలో మార్పులు జరిగేలా సంస్కరణలు ఉండాలని అభిప్రాయపడ్డారు.ఐక్యరాజ్య సమితికి భారత్ ఎప్పుడూ బలమైన మద్దతుదారుగానే ఉంటుందని, అలాగే కొనసాగుతుందని తెలిపారు. కానీ ఐక్యరాజ్య సమితి నిర్ణయాలు దాని సభ్యత్వాన్ని, ప్రపంచ ప్రాధాన్యతలను ప్రతిబింబించవని వ్యాఖ్యానించారు. జాత్యాహంకారం, వివక్ష, విదేశీయులపై విద్వేషం వంటి అంతర్గత సవాళ్లను స్విట్జర్లాండ్ ఎదుర్కొంటున్న సంగతిని ఆయన ప్రస్తావించారు.

# నమ్మలేకపోతున్నాను...

## అబుదాబిలో హిందూ ఆలయాన్ని చూసి ముగ్ధుడైన సీఎం చంద్రబాబు

- మొదటి పేజి తరువాయి

హిందూ మందిరాన్ని సందర్శించారు. ఆలయ సందర్శన అనంతరం ఆయన మాట్లాడుతూ, ఇది తన జీవితంలో అత్యంత అద్భుతమైన అనుభవాలలో ఒకటి అని అభివర్ణించారు.ఆలయానికి విచ్చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు బ్రహ్మవిహారిదాస్ స్వామి సాదర స్వాగతం పలికారు. అనంతరం ఆలయ విశిష్టతలను, అద్భుతమైన శిల్పకళను, ఆధునిక ఆవిష్కరణలను, ఐక్యత సందేశాన్ని ఆయనకు వివరించారు. ఆలయంలోని సుందరమైన, సున్నితమైన కళానైపుణ్యాన్ని చూసి ముగ్ధుడైన చంద్రబాబు, దీనిని "ఒక నిజమైన అద్భుతం" అని కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన ఆలయంలోని దేవతామూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గతంలో తిరుపతిలోని శ్రీనివాస-పద్మావతి సన్నిధి వద్ద విగ్రహ నిర్మాణం పర్యవేక్షించిన ఒక దక్షిణాది వలంటీర్‌ను అబుదాబి ఆలయంలో కలిసి ఆయన సేవలను అభినందించారు.ఆలయ ప్రాంగణమంతా కలియదిరిగిన చంద్రబాబు, దాని నిర్మాణ శైలి, వైభవాన్ని చూసి ఎంతగానో ప్రశంసించారు. ఆలయాన్ని పూర్తిస్థాయిలో చూడటం ఇదే మొదటిసారని ఆయన తెలిపారు. యువతకు ఇలాంటి నిర్మాణాలు ఎంతో అవసరమని పేర్కొంటూ, "మన సంస్కృతీ విలువలను యువతకు అర్థమయ్యే రీతిలో చెప్పాలి. ఈ ఆలయం ఆ పని చేస్తోంది" అని ఆయన అన్నారు. చారిత్రకమైన ఈ సాంస్కృతిక సౌధం నిర్మాణానికి యూఏఈ నాయకత్వం అందించిన బలమైన మద్దతును కూడా ఆయన ప్రశంసించారు.ఈ సందర్భంగా, దక్షిణాదికి చెందిన ఒక భక్తుడు ముఖ్యమంత్రితో మాట్లాడుతూ, "నేను వందకు పైగా సార్లు ఇక్కడికి వచ్చాను. ఇది కేవలం ప్రార్థనా స్థలం కాదు, ఇది నా ఇల్లు. మన మూలాలు, సంస్కృతి ఇక్కడ సజీవంగా ఉన్నాయనడానికి ఇదొక గుర్తు" అని తన ఆనందాన్ని పంచుకున్నారు.ఆలయ సౌందర్యాన్ని చూసి అబ్బురపడిన చంద్రబాబు, "నా జీవితంలో ఎన్నో విజయగాథలు చూశాను. కానీ ఇది ఒక ప్రత్యేకమైన విజయం. కేవలం ఐదేళ్లలో మీరు చరిత్రలో నిలిచిపోయే, ఒక వారసత్వంగా మిగిలిపోయే అద్భుతాన్ని సాధించారు. ఇక్కడ నేను చూసింది నిజంగా నమ్మశక్యంగా లేదు" అని తన ముగింపు వ్యాఖ్యలలో పేర్కొన్నారు.

# బాలకృష్ణ బాడీ లాంగ్వేజ్ తెలిసి కూడా జగన్ అలా మాట్లాడడం పద్ధతి కాదు

వైసీపీ అధినేత జగన్ పై రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. టీడీపీ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణను ఉద్దేశించి జగన్ చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. అసెంబ్లీ సమావేశాలకు హాజరు కాకుండా, సహచర శాసనసభ్యుడి గురించి ఇష్టానుసారంగా మాట్లాడటం జగన్‌కు తగదని హితవు పలికారు.శుక్రవారం నాడు సచివాలయంలో మంత్రివర్గ ఉపసంఘం సమావేశం అనంతరం మంత్రి పార్థసారథి మీడియాతో మాట్లాడారు. బాలకృష్ణ బాడీ లాంగ్వేజ్ గురించి, ఆయన ప్రవర్తన గురించి రాష్ట్ర ప్రజలందరికీ తెలుసని, అలాంటి వ్యక్తిపై అభ్యంతరకర వ్యాఖ్యలు ఎలా చేస్తారని జగన్‌ను ప్రశ్నించారు. ఇది సరైన పద్ధతి కాదని సూచించారు. అనంతరం విశాఖ డేటా సెంటర్ అంశాన్ని ప్రస్తావిస్తూ, జగన్ హయాంలో అదానీ డేటా సెంటర్ ఎందుకు ఏర్పాటు కాలేదని నిలదీశారు. ఆ సంస్థ ఏపీ నుంచి ఎందుకు వెనక్కి వెళ్లిపోయిందో జగన్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.మంత్రివర్గ ఉపసంఘం సమావేశంలో తీసుకున్న పలు కీలక నిర్ణయాలను పార్థసారథి వెల్లడించారు. గత ప్రభుత్వం పేదలకు కేటాయించిన సెంటు భూమి స్థలాలు చాలాచోట్ల నివాసయోగ్యంగా లేవని విమర్శించారు. ఈ నేపథ్యంలో, ఇంకా నిర్మాణాలు ప్రారంభం కాని లేఅవుట్లను రద్దు చేసి, లబ్ధిదారులకు 2 నుంచి 3 సెంట్ల స్థలం కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ఇప్పటికే నిర్మాణాలు మొదలుపెట్టి పూర్తికాని వారికి కూడా ఇదే తరహాలో కేటాయింపులు చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు.ఈ సమావేశంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించే అంశంపై కూడా చర్చించామని, ఈ విషయంలో ఉన్న సమస్యలను అధిగమించి త్వరలోనే ముందుకు వెళతామని మంత్రి కొలుసు పార్థసారథి స్పష్టం చేశారు.

# వృద్ధులు, దివ్యాంగులకు ఇంటి వద్దకే రేషన్ సరుకులు



**ఆలమూరు,పెన్ పవర్, అక్టోబర్ 24:**65 ఏళ్లు పైబడిన వృద్ధులు, దివ్యాంగులు, అస్వస్థతతో బాధపడుతున్న బియ్యం కార్డు లబ్ధిదారులకు రేషన్ సరుకులు డీలర్లు వారి ఇంటి వద్దకే వచ్చి అందిస్తారని తహశీల్దార్ కేజే ప్రకాష్ బాబు తెలిపారు. ఆయన ఆధ్వర్యంలో మండల కేంద్రమైన ఆలమూరు తాసిల్దార్ కార్యాలయం వద్ద శుక్రవారం చౌక దుకాణాల డీలర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే వృద్ధులు,దివ్యాంగులు, అస్వస్థతతో బాధపడుతున్న వారికి చౌకదుకాణాల డీలర్లు ఇంటి వద్దకే వెళ్లి నిత్యావసర సరుకులు అందిస్తున్నారని, వృద్ధులు,దివ్యాంగులు రేషన్ షాపుల వద్దకు రావలసిన అవసరం లేదని తెలిపారు. అలాగే ప్రభుత్వ నిబంధనలకు లోబడి ప్రతి రేషన్ డీలర్లు పనిచేస్తున్నారని, రేషన్ షాపులు వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఆయన చూసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

పెన్ పవర్
ఉభయ గోదావరి
కాకినాడ । డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూర్పు గోదావరి । పశ్చిమ గోదావరి । ఏలూరు



# టీడీపీ లో చేరిన వైసీపీ ఎంపీటీసీ భాస్కరరావు

**కపిలేశ్వరపురం పెన్ పవర్ అక్టోబర్ 24**

డాక్టర్ బి అర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కపిలేశ్వరపురం మండలం ,కపిలేశ్వరపురం ఎంపిటిసి-2 శీలం భాస్కరరావు వైసీపీ పార్టీ వీడి తెలుగుదేశం లో చేరారు.కపిలేశ్వరపురం టీడీపీ నాయకులు,మాజీ ఇంచార్జి ఎంపీపీ నెక్కంటి రాంజీ, ఆ గ్రామ సర్పంచ్ సాక శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండపేట తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో శుక్రవారం రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు సమక్షంలో టీడీపీ లో చేరారు. ఈ సంధర్భంగా భాస్కరరావు కు ఎమ్మెల్యే వేగుళ్ళ టీడీపీ కండువాను కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

# 2027 గోదావరి పుష్కరాల నిర్వహణకు సమగ్ర కార్యాచరణ






**కలెక్టర్ కీర్తి చేకూరి ఆదేశాలు**

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, అక్టోబర్ 24**

వచ్చే 2027లో జరగనున్న గోదావరి పుష్కరాలను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి సూచించారు. శుక్రవారం బొమ్మూరు కలెక్టరేట్ సమావేశ మందిరంలో గోదావరి పుష్కరాల ఏర్పాట్లకు సంబంధించి ప్రణాళికలు, సన్నద్ధతపై సంబంధిత శాఖలతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. పోలీస్, టౌన్ ప్లానింగ్, ఇరిగేషన్, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పుష్కరాలకు చేపడుతున్న ఏర్పాట్లను వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, 2027 గోదావరి పుష్కరాలను విజయవంతంగా నిర్వహించేందుకు సమగ్ర కార్యాచరణ రూపొందించాలని సూచించారు. సుమారు ఆరు కోట్ల మంది భక్తులు వస్తారని అంచనా ఉన్నందున, మౌలిక సదుపాయాలు, క్రౌడ్ మేనేజ్మెంట్, రవాణా వ్యవస్థ, వసతి, ఆహారం, వైద్య సేవలు స్వచ్ఛత వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. దీర్ఘకాలిక, మధ్యకాలిక, స్వల్పకాలిక లక్ష్యాలను నిర్దేశించి దశలవారీగా పనులు పూర్తి చేయాలని, ట్రాఫిక్, క్రౌడ్ డిజాస్టర్ మేనేజ్మెంట్ అంశాలపై పోలీస్ శాఖ రూపొందించిన ప్రణాళికలను శాస్త్రీయంగా అమలు చేయాలని సూచించారు.

విశాఖపట్నం, విజయవాడ, ఖమ్మం ప్రాంతాల నుంచి రాజమండ్రి వచ్చే వాహనాలను పట్టణంలోకి రానివ్వకుండా ప్రత్యామ్నాయ రోడ్డు మార్గాలు సిద్ధం చేయాలని కలెక్టర్ తెలిపారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చే వాహనాలు పట్టణ సరిహద్దుల్లో ప్రత్యేక పార్కింగ్ జోన్లలో నిలిపి, షటిల్ బస్సులు నడిపి భక్తులను ఘాట్లకు తరలించి ట్రాఫిక్ ఒత్తిడిని తగ్గించాలన్నారు. రెండు లక్షల మంది రైలుమార్గంలో, 25 వేల మంది బస్సుల ద్వారా రావచ్చని అంచనా ఉన్నందున, రైల్వే, ఆర్టీసీ, రవాణా శాఖలు సమన్వయంతో సమగ్ర ప్రణాళిక సమర్పించాలని సూచించారు.పుష్కరాలకు నగరం లో సుమారు 25 ప్రధాన రోడ్ల విస్తరణ ప్రతిపాదనలో ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. తూర్పు రైల్వే స్టేషన్, ఎయిర్పోర్ట్, కాతేరు, మొరంపూడి నుంచి సరస్వతి ఘాట్ రోడ్డు కోటిలింగాల ఘాట్ రోడ్డు మార్గాల విస్తరణ ఉందని వివరించారు. రాజమహేంద్రవరం లో 34 ఘాట్లు, కొవ్వూరు నియోజకవర్గంలో 31 ఘాట్లు కలిపి మొత్తం 65 ఘాట్లు 2.7 కిలోమీటర్ల మేర ఉన్నాయని, కొత్తగా 1.95 కిలోమీటర్ల మేర ఘాట్లను నిర్మించడం ద్వారా మొత్తం 4.7 కిలోమీటర్ల మేర ఘాట్లు అందుబాటు లోకి వస్తాన్నారు.ధవలేశ్వరం నుంచి సీతానగరం వరకు గోదావరి ఫ్లడ్ బ్యాంక్ రహదారి అభివృద్ధి చేయడం ట్రాఫిక్ ఒత్తిడి తగ్గుతుందని ఇరిగేషన్ అధికారులు వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్, రాజమహేంద్రవరం మున్సిపల్ కమిషనర్ రాహుల్ మీనా, డీఆర్ఓ టి. సీతారామమూర్తి, ఆర్డీవోలు రాణి సుష్మిత, ఆర్. కృష్ణ నాయక్, ఆర్.ఎం.సి అదనపు కమిషనర్ రామలింగేశ్వర్, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# కార్తీక దీపోత్సవంలో ఎమ్మెల్యే సతీమణి బత్తుల వెంకటలక్ష్మి....

## కార్తీక వన సమారాధనకు లక్ష రూపాయలు విరాళం..

**కోరుకొండ, పెన్ పవర్, అక్టోబర్ 24**:కోరుకొండ లక్ష్మీ నరసింహ స్వామి దీపోత్సవ కార్యక్రమం మూడవరోజు అత్యంత వైభవంగా నిర్వహించారు. శుక్రవారం సాయంత్రం ఎమ్మెల్యే సతీమణి బత్తుల వెంకటలక్ష్మి స్వామివారి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి దీపారాధనలు చేపట్టారు. ఈ సందర్భంగా కార్తీక వన సమారాధనకు లక్ష రూపాయలు విరాళం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ గౌరవ అధ్యక్షులు బైరెడ్డి దొర, కటకం చలం,కర్రీ లక్ష్మీ సరోజ గణేష్ లు, సుంకర శ్రీను, తెలగంశెట్టి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# అరకొరగా అత్యవసర' సేవలు

- మరమ్మతులకు గురైన 108 వాహనం
- సకాలంలో ఆస్పత్రులకు చేర్చలేకపోతున్న వైనం
- క్షతగాత్రులకు తప్పని ఇబ్బందులు






**సీతానగరం, పెన్ పవర్, అక్టోబర్ 24:** ప్రమాదాలు జరిగినప్పుడు 108 అంబులెన్స్ సేవలు అరకొరగా అందుతున్నాయి. 108 సేవలను ఆశ్రయిస్తున్న తరుణంలో వాహనాలు అందుబాటులో లేవనే సమాధానంతో క్షతగాత్రులు, వారి సహాయకులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఒకప్పుడు ఫోన్ చేసిన వెంటనే నిమిషాల వ్యవధిలోనే క్షతగాత్రుల ముందు వాలిపోయిన 108 వాహనాలు ఇప్పుడు ఫిట్నెస్ సమస్యలతోసత మతమవుతున్నాయి. పలు వాహనాలకు కాలం చెల్లిపోవడంతో తరచూ మరమ్మతులకు గురై షెడ్లకే పరిమితమవుతున్నాయి.

సీతానగరం మండలంలోని 21. గ్రామాలకు ఎప్పుడు ఫోన్ చేసినా కుయ్ కుయ్ అని వెంటనే వచ్చే 108 వాహనం మరమ్మత్తులకు గురికావడంతో రోగులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. అత్యవసర సమయాల్లో ఉపయోగపడాల్సిన వాహనాల పట్ల ప్రభుత్వం, సంబంధిత నిర్వాహకులు, ఇంత నిర్లక్ష్యం వస్తే, మారుమూల పల్లెలో అత్యవసర చికిత్సలు అందాల్సిన రోగుల పరిస్థితి ఎంత దారుణంగా ఉంటుందో ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మండల కేంద్రంగా పనిచేస్తున్న 108 అంబులెన్స్ పూర్తిగా పనిచేయని స్థితికి చేరింది మరమత్తులతోనే ఇంతకాలం సేవలు అందించి గత కొద్ది రోజుల నుండి వాహనం కదలలేని స్థితిలో ఉందని సిబ్బంది తెలిపారు. అయితే ప్రస్తుతం ఉన్న వాహనాలు ఎలా ఉన్నాయో తెలుసా ఆగితే స్టార్ట్ కావు స్టార్ట్ అయితే ఆగవు అనేలా ఉన్నాయి. ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగులను కాపాడే వాహనాలు నేడు ప్రాణ సకటంగా మారాయి. కాలం చెల్లిన వాహనాలు కారణంగా అటు సిబ్బంది ఇటు క్షతగాత్రులు అనేక ఇబ్బందులు పడుతున్నారు ప్రమాదంలో గాయపడిన వారు సమయానికి 108 రాక ప్రాణాలు కోల్పోతున్నారు.108 వాహనాలకు రూపకల్పన చేసి రెండు శతాబ్దాలు ఉన్న నిర్వాహన గాలికి వదిలేయడంతో ఇబ్బందులు తప్పడం లేదు. ఉన్నత అధికారులు స్పందించి నూతన వాహనాన్ని నిర్మించాలని మండల ప్రజలు కోరుతున్నారు.




# ప్రజారోగ్య పరిరక్షణకు కూటమి ప్రభుత్వం కృషి.

## మెగా వైద్య శిబిరాన్ని ప్రారంబించిన మంత్రి వాసంశెట్టి సుభాష్.



**కె గంగవరం పెన్ పవర్ అక్టోబర్ 24:**

ఆరోగ్యానికి మించిన సంపద మరొకటి లేదని, ప్రజారోగ్య పరి రక్షణకు కూటమి ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తోందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం నియోజకవర్గంలోని కె. గంగవరం మండల కేంద్రంలో శుక్రవారం పైప్ లైన్ ఇన్ఫ్రా స్ట్రక్చర్, టి ట్రీ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో రెండు రోజులు పాటు జరిగే మెగా ఉచిత వైద్య శిబిరాన్ని మంత్రి వాసంశెట్టి సుభాష్ ప్రారంభించారు. ఈ వైద్య శిబిరం ఏర్పాటు చేసిన నిర్వాహకులను మంత్రి సుభాష్ ఈ సందర్భంగా అభినందించారు. అనంతరం సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మంత్రి సుభాష్ మాట్లాడుతూ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ ద్వారా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో పైప్‌లైన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్, టీ ట్రీ హాస్పిటల్స్, ఫౌండేషన్ బెంగళూరు సంస్థలు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం పట్ల ప్రతినిధులను మంత్రి అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ లోకంలో ఎన్ని సంపదలు ఉన్నా ఆరోగ్యం లేకుంటే సమస్తం సూన్యమని అన్నారు. నియోజకవర్గంలో ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలనే ఆశయంతో ఆరోగ్య రామచంద్రపురం లక్ష్యంగా పలు ఆరోగ్య సేవా కార్యక్రమాలు చేపట్టామన్నారు. ముఖ్యంగా క్యాన్సర్ తో బాధపడే వారికి గుంటూరు తరలించి కార్పొరేట్ ఆసుపత్రిలో ప్రత్యేక వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 500 మందికి పైగా ఉచిత వైద్యం మందులు పొందారన్నారు. సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అనే నినాదంతో ప్రభుత్వం వైద్య రంగ బలోపేతానికి కృషి చేస్తుందన్నారు. సీఎం చంద్రబాబు ఆశయం మేరకు తమ ఫౌండేషన్ ద్వారా పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు. సామాజిక సేవలో భాగంగా వైద్య శిబిరం ఏర్పాటు పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అనుభవజ్ఞులైన వైద్య నిపుణులు పాల్గొని బీపీ, షుగర్, ఈఎన్టీ, స్త్రీ వ్యాధులు (గర్భాశయ క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్ ), పురుషుల ప్రొస్టేట్ పరీక్షలు, కంటి పరీక్షలు (ఉచిత కళ్లజోళ్ల పంపిణీతో), దంత పరీక్షలు, ఫిజియోథెరపీ వంటి పలు వైద్య సేవలను అందించారు. అలాగే సి.బి.సి., ఈ.సి.జి., డిజిటల్ ఎక్స్-రే వంటి ఉచిత నిర్ధారణ పరీక్షలు మందుల పంపిణీ చేశారు. ప్రజల ఆరోగ్య భద్రతకు వైద్య సేవ శిబిరాలు దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, పిల్ ఎండి అఖిల్ మల్హోత్రా, సీఈఓ ప్రదీప్ చౌహన్, హెడ్ కె.దివాకర్, ఏపీ హెడ్ సత్య శ్రీనివాస్, సీనియర్ జీఎం కే ప్రసాద్, చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసిన నిర్వాహకులను మంత్రి సుభాష్, ముఖ్య అతిథుల చేతుల మీదుగా జ్ఞాపికలతో సత్కరించారు.

# కూటమి ప్రభుత్వం అసమర్థత వల్ల మద్యం, నాటుసారా నేరాలు




- జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు టి కె: విమర్శ
- బాధిత హాస్టల్ విద్యార్థినికి న్యాయం చేయాలని సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ధర్నా

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, అక్టోబర్ 24**
కూటమి ప్రభుత్వ అసమర్థ పాలనలో రాష్ట్రంలో నిత్యం మహిళలపై దాడులు, అత్యాచారాలు జరుగుతున్నాయని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు టి కే విశ్వేశ్వర రెడ్డి విమర్శించారు. బాలికలు, మహిళలకు రక్షణ కల్పించడంలో కూటమి ప్రభుత్వం వైఫల్యం చెందిందని ఆయన ఆరోపించారు. బాధిత హాస్టల్ విద్యార్థినికి న్యాయం చేయాలని కోరుతూ సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద శు క్రవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు
టి కే వి ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. బాలికల వసతి గృహంలోని విద్యార్థినిపై జరిగిన అత్యాచారాన్నీ ఖండిస్తూ కాంగ్రెస్ శ్రేణులు విద్యార్థినిలు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన హాస్టల్ వార్డెన్ ను ఉద్యోగం నుంచి తొలగించాలని, నిందితుల కు మరణశిక్ష వేయాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా టి కె మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం హయాంలో రోజూ , బాలికలపై మహిళలపై అత్యాచారాలు జరుగుతున్నా నిందితుల పైన చర్యలు తీసుకున్న దాఖలాలు లేవని విమర్శించారు. నగరంలోను, రూరల్ లోని వెంకటనగరం లంకల్లోనూ నాటసారా తయారవు తుందని, మద్యం షాపులు,నాటు సారా ,గంజాయి, అమ్మకాలు విచ్చలవిడిగా సాగుతున్నాయని వీటి వల్లనే నేరస్తులు రెచ్చిపోతున్నారని దుయ్యబట్టారు. సిటీ, రూరల్ ఎమ్మెల్యే లు అసమర్థత వల్ల మహిళలపై దాడులు, దౌర్జన్యాలు పెరిగాయని ఆయన ఆరోపించారు. హాస్టల్ వార్డెన్ ను ఉద్యోగం నుండి తొలగించాలని, పాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా వేగంగా విచారణ జరిపి నిందితులకు మరణ శిక్ష విధించాలని డిమాండ్ చేశారు. జరిపి నిందితులకు వర్శిక్ష వేయాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు జేటి రామారావు మాట్లాడుతూ, రక్షణ మధ్య ఉండాల్సిన బాలికల వసతి గృహంలోని విద్యార్థినిని ఇద్దరు యువకులు బయటకు తీసుకువెళ్ళి ఒక లాడ్జిలో అత్యాచారం చేయడం దారుణమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వ వసతి గృహంలోని బాలికలకు రక్షణ లేదని ఆయన ధ్వజమెత్తారు. లాడ్జి నిర్వాహకులు తెలుగుదేశం అనుచరులని, అందుకే పోలీసులు లాడ్జి నిర్వాహకుల పై చట్ట పర చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. అనంతరం కార్యాలయం ఏవో కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు డాక్టర్ వడియారు శ్రీను ,చిన్న మురళీకృష్ణ , మేడవరపు భద్రం తదితరులు పాల్గొన్నారు

# మందేశ్వర కటాక్షంతో ఆలయాభివృద్ధి దిశగా కూటమి అడుగులు

భక్తిశ్రద్ధలతో ధర్మకర్తల మండలి సేవలందించాలంటూ ఎమ్మెల్యే బండారు సూచన





**కొత్తపేట,పెన్ పవర్, అక్టోబరు 24:**డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం మందపల్లి గ్రామంలోని శ్రీ పార్వతీ సమేత శ్రీ మందేశ్వర (శనేశ్వర) స్వామి దేవస్థానం లో శు క్రవారం నూతన ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకార కార్యక్రమం ఆధ్యాత్మిక వైభవంగా జరిగింది.కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ధర్మకర్తల మండలి సభ్యుల చేత ప్రమాణ స్వీకారం చేయించినారు.
నూతన ధర్మకర్తల మండలి సభ్యులు
గంధం సత్య వెంకట నాగాజి, దేంగేటి సాయి నాగభూషణం, నేరేడుమిల్లి మహాలక్ష్మి, గవర సత్యనారాయణ, చిలకమర్తి అనంతలక్ష్మి సావిత్రి, దేవపాటి వెంకటేశ్వరరావు, కొత్తపల్లి నాగ శిరోమణి, తణుకు వీరభద్రం, కముజు స్వప్న, అయలూరి శ్రీరామ్మూర్తి.ఈసందర్భంగా ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మాట్లాడుతూ, మందేశ్వర స్వామి ఆలయం కోనసీమలోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా భక్తుల ఆధ్యాత్మిక కేంద్రంగా నిలిచిందని పేర్కొన్నారు. ఆలయ అభివృద్ధి పట్ల కొత్త ధర్మకర్తల మండలి సభ్యులు భక్తిశ్రద్ధలతో కృషి చేయాలని సూచించారు,విజయనగరం మహారాజా వంశీకులు, గోవా గవర్నర్ పూసపాటి అశోక్ గజపతి రాజు ఫౌండర్ కుటుంబ సభ్యులుగా ఉన్న ఈ దేవాలయం గొప్ప చారిత్రక, ఆధ్యాత్మిక నేపథ్యాన్ని కలిగి ఉందని గుర్తుచేశారు.శనివారాల్లో అధిక సంఖ్యలో వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించే దిశగా పాలకమండలి చర్యలు తీసుకోవాలని సూచించారు.
కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత దేవాలయాల అభివృద్ధి దిశగా కొత్త బాటలు వేస్తోందని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించిందని ఆయన వివరించారు."మందేశ్వర స్వామి కటాక్షంతో మందపల్లి గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని ఆకాంక్షిస్తున్నాను అన్నారు.తరువాత ఎమ్మెల్యే బండారు సత్యానందరావు దేవస్థానంలో నూతనంగా నిర్మించిన బాత్రూములను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జనసేన ఇన్‌చార్జ్ బండారు శ్రీనివాస్, కూటమి నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# రాజ్యాంగంపై అవగాహన పోటీల్లో విద్యార్థుల ప్రతిభా ప్రదర్శన




**రావులపాలెం పెన్ పవర్ అక్టోబర్ 24:**రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా రావులపాలెం మండల మానవ వనరుల కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన వ్యక్తిత్వ వికాస పోటీల్లో రావులపాడు హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. శుక్రవారం మండల అభివృద్ధి కేంద్రం (ఎంఆర్సీ) లో జరిగిన ఈ పోటీలలో మండల పరిధిలోని ఉన్నత పాఠశాలల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. రాజ్యాంగంపై అవగాహన పెంపొందించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు అధికారులు తెలిపారు.
వ్యక్తిత్వ వికాస (ఎలక్యుషన్) విభాగంలో ప్రధమ బహుమతి యం. పూజిత, ద్వితీయ బహుమతి టి. నిత్యా గెలుచుకోగా, వ్యాసరచన విభాగంలో మొదటి బహుమతి ఎస్. షర్మిల సాధించింది. ఈ ముగ్గురు విద్యార్థులు నియోజకవర్గ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు.
విజేతలకు బహుమతులు అందజేస్తూ మండల విద్యాశాఖ అధికారులు నాగకుమార్, శ్రీనివాస్ రాజు, రావులపాలెం గర్ల్స్ హైస్కూల్ ఎస్ ఎం సి ఛైర్మన్ కోట సోమేశ్ అభినందనలు తెలిపారు.
విద్యార్థులను శిక్షణ ఇచ్చిన గైడ్ టీచర్ కె.వి. శేఖర్ ను ప్రధానోపాధ్యాయులు మధుసూదనరావు, ఉపాధ్యాయులు పి.వి. గిరి, జ్యోతి బాస్ తదితరులు అభినందించారు.అధికారులు మాట్లాడుతూ "రాజ్యాంగ విలువలను యువతలో నాటడం ద్వారా ప్రజాస్వామ్య బలం పెరుగుతుంది" అని పేర్కొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా కు అంతరాయం

**వై.రామవరం, పెన్ పవర్,అక్టోబర్ 24 :** విద్యుత్ సబ్ స్టేషన్ మరమ్మతులు, మెయింటినెన్స్ కారణంగా శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని రంపచోడవరం ఇ.ఇ.వెంకటరమణ పత్రికా ప్రకటనలో తెలిపారు.
శనివారం 220 కె వి రంపచోడవరం విద్యుత్ సబ్ స్టేషన్ మరమ్మతులు, మెయింటెనెన్స్ కారణంగా అడ్డతీగల, వై.రామవరం, రాజవొమ్మంగి మండలాలకు సంబంధించిన గ్రామాలలో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ఇ ఇ తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## భారీ వర్షాలకు నీట మునిగిన రహదారులు, అంతర పంటలు





**అంబాజీపేట, పెన్ పవర్ అక్టోబర్ 24:**గత రెండు రోజులుగా ఎడతెరిపి లేని భారీ వర్షాలకు ప్రజలు, రైతులు, విద్యార్థులు, చిరు వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రహదారులన్నీ జలమయంగా మారాయి. రహదారులు వర్షపు నీటితో మునిగిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. డ్రైనేజీలు పొంగిపొర్లాయి. కార్తీక మాసం సందర్భంగా ఆయాల్లో భక్తుల రద్దీ తగ్గింది. పాఠశాలల్లో విద్యా శాతం తగ్గిపోయింది. అత్యవసర ప్రయాణాలు తప్ప మిగిలిన వారంతా ఇళ్లకే పరిమితమయిపోయారు. భారీ వర్షాలకు మండలంలోని కొబ్బరి కోకో, అరటి, కూరపాదులు నీట మునిగాయి. ఎడతెరిపి లేకుండా వర్షాలకు జన సంచారం లేక ప్రధాన రహదారులన్నీ నిర్మాణుష్యంగా మారాయి. మరో రెండు రోజులు పాటు ఇటువంటి భారీ వర్షాలు ఉండే సూచనలు ఉన్నాయని, ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని అధికారులు చెబుతున్నారు.

## రాష్ట్రస్థాయి బాస్కెట్ బాల్ పోటీలకు అంబాజీపేట విద్యార్థి



**అంబాజీపేట, పెన్ పవర్, అక్టోబర్ 24:**అంబాజీపేట ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ జీ ఎఫ్) ఉమ్మడి తూర్పుగోదావరి స్థాయిలో నిర్వహించిన బాస్కెట్బాల్ పోటీలకు ఎంపికయింది.
అండర్ -14 విభాగంలో జి .సిరిమల్లి 7 తరగతి ఎంపికయ్యారని వచ్చే నెల 1,2,3 తేదీలలో అన్నమయ్య జిల్లాలో మదనపల్లి లో జరిగే బాస్కెట్ బాల్ పోటీలలో పాల్గొంటుందని పీడీ కుంపట్ల ఆదిలక్ష్మి, పిఈటీ ఆకుల ఉమామహేశ్వరరావు, తెలిపారు. ఎంపికైన వారిని మండల విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరరావు, మోకా ప్రకాష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కడలి సాయిరాం, ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయులు బిఎస్ఎన్ఎల్ మూర్తి, పిఈటి సూర్యకుమారి, ఉపాధ్యాయలు అభినందించారు.

## ముంపులో 682 వరి పంట

మండల వ్యవసాయ అధికారి బలుసు రవి



**కపిలేశ్వరపురం పెన్ పవర్ అక్టోబర్ 24** :బంగాళాఖాతంలో ఏర్పడిన అల్ప పీడన ప్రభావం తో మండలం లో సుమారు 682 ఎకరాల వరిపంట నేలకొరిగిందనీ మండల వ్యవసాయ అధికారి బలుసు రవి వ్యవసాయ సిబ్బంది సాయం తో ప్రాథమిక అంచనా వేశారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన రైతులను ఉద్దేశించి మాట్లాడారు. మండలం లోని గ్రామాల్లో తుఫాను, ఈదురు గాలులు,వర్షాల వల్ల వ్యవసాయ క్షేత్రాల్లో దెబ్బతిన్న వరి పంటలు పాడవకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా పంట నష్టాన్ని తగ్గించవచ్చని,
కోతకి సిద్దంగా ఉన్న వరి కోత దశలో ఉన్న పంటలను వర్షాలకు ముందు కోయరాదనీ,అలాగే ఇప్పటికే
కోసిన పంట పూర్తిగా ఆరని పంట పనలను కుప్పలు గా వేసేటప్పుడు ఎకరాకు 25 కిలోల ఉప్పును పనలపై చల్లుకుంటూ కుప్ప వేసుకోవడం వల్ల నష్టాన్ని నివారించుకోవచ్చున్నారు. కోత కోసి పొలంలో ఉన్న పనలు వర్షానికి తడిచినట్లైతే గింజ మొలకెత్తకుండా ఉండడానికి 5% ఉప్పు ద్రావణాన్ని పనలపై పడేవిధంగా పిచికారీ చేయాలి. ఒక వేళ పొలం లో నీరు నిలిచి ఉన్నట్లయితే పనలను గట్ల పైకి తెచ్చుకొని విడగొట్టి ఉప్పు ద్రావణం చల్లుకోవాలి. వర్షాలు తగ్గి ఎండ రాగానే పనలను తిరగేసి ఎండబెట్టి నూర్చుకోవాలి.
కల్లాల మీద ఉన్న ధాన్యాన్ని వర్షానికి తడవకుండా భద్రపరుచుకోవాలి. నూర్చిన ధాన్యం 2-3 రోజులు ఎండ బెట్టడానికి వీలు కాకపోతే కుప్పలలో గింజ మొలకెత్తడమే కాక రంగు మారి పాడవుతుందన్నారు. వర్షాలు తగ్గే వరకూ పంట కోతలు నిలుపుదల చేయాలని రవి రైతులకు సూచించారు.

# కర్నూలు బస్సు ప్రమాద ఘటనలో మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపిన అమలాపురం మాజీ ఎంపీ చింతా అనురాధ



**అల్లవరం,పెన్ పవర్,అక్టోబర్ 24:** కర్నూలు జిల్లా కల్లూరు మండలం చిన్నటేకూరు సమీపంలో జరిగిన ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఘోర అగ్ని ప్రమాద ఘటనపై అమలాపురం మాజీ పార్లమెంట్ సభ్యులు చింతా అనురాధ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. హైదరాబాద్ నుండి బెంగుళూరు వెళ్తున్న బస్సు దుర్ఘటనకు గురై పలువురు ప్రాణాలు కోల్పోవడం హృదయవిదారకమని ఆమె పేర్కొన్నారు. మృతుల కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఈ ప్రమాదంలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం వారికి మెరుగైన వైద్యసేవలు, తగిన పరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

## ప్రత్తిపాడు ఆరోగ్య కేంద్రంలో డిప్యూటేషన్ గందరగోళం..

- ప్రత్తిపాడు సి హెచ్ సి లో రోగులకు పూర్తి స్థాయిలో అందని వైద్య సేవలు
- రెండు నెలలుగా అందుబాటులో లేని గైనకాలజిస్ట్
- ఆసుపత్రి ఇబ్బందులపై ఎప్పటికీ ఉన్నతాధికారులకు తెలుపామంటున్న సూపరింటెండెంట్ సౌమ్య





**ప్రత్తిపాడు, పెన్ పవర్, అక్టోబర్ 24 :**ప్రత్తిపాడు సమాజ ఆరోగ్య కేంద్రం ( సి హెచ్ సి)లో వైద్య సేవలు అస్తవ్యస్తమయ్యాయి. ఉన్న డాక్టర్లను డిప్యూటేషన్‌పై ఇతర ప్రాంతాలకు పంపడం వల్ల ఆసుపత్రిలో కేవలం ఒకే డాక్టర్ మాత్రమే విధుల్లో ఉన్నారు. ప్రతిరోజూ 350–400 మంది రోగులు వివిధ గ్రామాల నుంచి వైద్యం కోసం ఈ కేంద్రానికి వస్తున్నా, అందరికీ సరైన సేవలు అందడం కష్ట సాధ్యమవుతోంది.

**డిప్యూటేషన్లతో దెబ్బతిన్న ప్రజా ఆరోగ్యం...**

సెంటర్‌లో ఉన్న ఇద్దరు వైద్యులను శాంతి ఆశ్రమం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు, మరొకరిని సామర్లకోటకు డిప్యూటేషన్‌పై పంపడంతో పరిస్థితి పూర్తిగా అస్తవ్యస్తమైంది. ఎముకల వైద్యుడిని (ఆర్థో) సదరం క్యాంపుకి మళ్లీ నియమించడం వల్ల నిపుణ వైద్యులు అందుబాటులో లేకపోవడం రోగులలో తీవ్ర అసంతృప్తి రేపుతోంది. రాత్రి డ్యూటీ చేసిన డాక్టర్ ఉదయం సెలవు తీసుకోవడంతో మత్తు డాక్టర్ ఏదైనా సర్జరీ ఉంటే అక్కడికి వెళ్లిన సమయంలో ఏ డాక్టర్ అందుబాటులో లేని పరిస్థితులు గురువారం నెలకొన్నాయి. మత్తు డాక్టర్ సైతం ఓపి చూసిన పరిస్థితి గురువారం నెలకొంది. అన్నిరకాల వైద్య సేవల కోసం వచ్చే రోగులకు కేవలం ఒక డాక్టర్ వైద్యం అందించగలరా అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. రెండు నెలలుగా గైనకాలజిస్టు అందుబాటులో లేదు. నెలకు 80 నుండి 100 ప్రసవాలు జరిగే ఈ ఆసుపత్రిలో మహిళల చికిత్స కోసం అత్యవసరమైన గైనకాలజిస్టు రెండునెలలుగా అందుబాటులో లేకపోవడం వల్ల గర్భిణీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. "ప్రసవ సమయాల్లో గైనకాలజిస్టు లేకపోవడం వల్ల ప్రమాదాలు తలెత్తే అవకాశం ఉంది" అని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

సూపరిండెంట్ డాక్టర్ సౌమ్య మాట్లాడుతూ, "ప్రత్తిపాడు సీహెచ్‌సీకి వచ్చే రోగుల సంఖ్య చాలా ఎక్కువ. కానీ ప్రస్తుతం కేవలం ఒకే డాక్టర్ అందుబాటులో ఉన్నారు. ఇతరులు డిప్యూటేషన్‌లో ఉండడంతో ఈ పరిస్థితిపై ఇప్పటికే ఉన్నతాధికారులకు లేఖలు పంపాం, ఎమ్మెల్యే దృష్టికి కూడా తీసుకెళ్లాం," అని తెలిపారు.

**ప్రజల్లో అసహనం పెరుగుతోంది**

సామాన్య ప్రజలు వైద్య సేవలు అందక ఇబ్బందులు పడుతున్నారు. "ఒక పెద్ద నియోజకవర్గ కేంద్రంలో డాక్టర్లు లేకపోవడం సిగ్గుచేటు" అని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పిల్లలు, వృద్ధులు, గర్భిణీలు సరైన చికిత్స కోసం ప్రైవేట్ ఆస్పత్రుల దారిని పట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది.

**స్థానిక నాయకులు, ప్రభుత్వం వెంటనే స్పందించాలని ప్రజల డిమాండ్**

ప్రజలు స్థానిక నాయకులు, ప్రభుత్వం, ఆరోగ్యశాఖ తక్షణమే చర్యలు తీసుకొని డిప్యూటేషన్‌లో ఉన్న వైద్యులను తిరిగి ప్రత్తిపాడుకు నియమించాలని, గైనకాలజిస్టు, ఆర్థో, జనరల్ ఫిజిషన్ సేవలను ప్రజలకు అందజేయాలని డిమాండ్ చేస్తున్నారు. "ప్రత్తిపాడు సీహెచ్‌సీ లో రోగులు కుప్పకూలేలోపే వైద్య సేవలను బలోపేతం చేయాలని స్థానికులు హెచ్చరిస్తున్నారు.

# ఈరోజు అడ్డతీగల,వై. రామవరం మండలాలకు విద్యుత్ అంతరాయం.



**అడ్డతీగల, పెన్ పవర్, అక్టోబర్24:** శనివారం 220 కె.వి రంపచోడవరం విద్యుత్ సబ్ స్టేషన్ మరమ్మతులు మరియు మైంటెనెన్సు కారణంగా అడ్డతీగల,వై.రామవరం మండలాలకు సంబంధించిన గ్రామాలకు ఉదయం9 గంటలనుండి మధ్యాహ్నం 2 గంటలవరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుంది అని, కావున విద్యుత్ వినియోగదారులు సహకరంచ వలసిందిగా విద్యుత్ శాఖ ఇ.ఇ బి. వెంకటరమణ తెలిపారు.

# అధైర్య పడొద్దు.. అన్నదాతకు అండగా ఉంటాం.





- ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తాం.
- పంట పొలాల్లో దిగి పరిశీలించిన మంత్రి సుభాష్.

**కె గంగవరం పెన్ పవర్ అక్టోబర్ 24:** రాష్ట్రంలోని అన్నదాతలను ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందు ఉంటుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు.ఇటీవల కురిసిన భారీ వర్షాలు, గాలివానల కారణంగా రామచంద్రపురం అసెంబ్లీ నియోజకవర్గంలోని పలు మండలాల్లో పంటలు,నీట మునిగి నేలమట్టమయ్యాయి.ఈ నేపథ్యంలో నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో శుక్రవారం పంట పొలాలను మంత్రి సుభాష్ కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం,ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు.అక్కడ రైతులతో మాట్లాడి ధైర్యం చెప్పారు.అధైర్య పడవద్దు.. కూటమి ప్రభుత్వం మీకు అన్నివేళలా అండగా ఉంటుందంటూ భరోసా ఇచ్చారు. ఎంతమంది రైతులు క్రాఫ్ ఇన్సూరెన్స్ చేయించుకున్నారో తెలుసుకొని ఒక నివేదిక ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ రామచంద్రపురం, కె. గంగవరం, కాజులూరు మండలాల్లో మొత్తం 36,511 ఎకరాల్లో ఖరీఫ్ పంటలు సాగులో ఉన్నాయని, అందులో సుమారు 2,056 ఎకరాల్లో పంటలు పడిపోయినట్లు గుర్తించామన్నారు. ప్రస్తుతం పంటలు గింజ గట్టిపడే దశ నుండి పాలు నిండే దశ వరకు ఉన్నాయన్నారు. అకాల వర్షాల కారణంగా రైతాంగం ఆందోళన చెందుతున్నారని అన్నారు. ఈ సీజన్లో పంట అంచనా దిగుబడి సుమారు 1.49 లక్ష మెట్రిక్ టన్నులుగా ఉందన్నారు.

వ్యవసాయ శాఖ అధికారులు పూర్తిస్థాయిలో పంటల పరిశీలనలు క్షేత్రస్థాయిలో నిర్వహిస్తూ, నష్టపోయిన రైతులకు అవసరమైన సహాయక చర్యలు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశామన్నారు. అలాగే 68 పీపీసీలు (%భాజం%) ద్వారా ధాన్యం కొనుగోలు కార్యకలాపాలు ఈ అక్టోబర్ 27 నుండి నవంబర్ 10 వరకు ప్రారంభమయ్యే అవకాశం ఉందని మంత్రిమంత్రి సుభాష్ వెల్లడించారు. అన్నదాతలు కలత చెందవద్దని, రైతులు నష్టపోకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. మంత్రి సుభాష్ వెంట కూటమి పార్టీ నాయకులు, అధికారులు ఉన్నారు.

# మురుగుకాలువ పూడికతీత పనులు వేగవంతం

## సర్పంచ్ నాగాబత్తుల శాంతకుమారి





**అంబాజీపేట, పెన్ పవర్, అక్టోబర్24:** ఈనెల 23 వతేదీన ప్రచురణ అయిన రహదారులు జలమయం, డ్రెయినేజీ వ్యవస్థ అధ్వాన్నం వార్తకు మాచవరం గ్రామ సర్పంచ్ నాగాబత్తుల శాంతకుమారి క్షేత్రస్థాయిలో పలు కాలను పర్యటించి తక్షణమే మురుగు కాలువల పూడికతీత పనులను జెసిబి తో చేపట్టారు.

ఇటీవల కురిసిన భారీ వర్షానికి మాచవరం పంచాయతీలోని పలుకాలనీలు, రహదారులు జలమయం అయ్యాయి. నాగాబత్తులవారిపాలెంలో వర్షపు నీరుతో రహదారులు నిండిన మురుగునీరు పారుతుండంతో జెసిబి తో మురుగుకాలువలను శుభ్రం చేయించి వర్షపు నీరును మళ్లించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శాంతకుమారి మాట్లాడుతూ పంచాయతీ పరిధిలో ఉన్న కాలనీలలో పరిసరాలను పరిశుభ్రం చేయాలని సిబ్బందికి ఆదేశించామని సత్వరమే చర్యలు తీసుకుంటామని ఆందోళన చెందవద్దని నాగాబత్తులవారి పాలెంలో రహదారి నిర్మాణంతో పాటు డ్రెయినేజీ ని నిర్మాణమునకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని వర్షాలు తగ్గిన అనంతరం పనులకు భూమిపూజ చేస్తామని కాలని వాసులకు సర్పంచ్ హామీ ఇచ్చారు. నాగాబత్తుల సుబ్బారావు, కార్యదర్శి కె. సత్యనారాయణ, వార్డు సభ్యులు గోసంగి సత్యనారాయణ, పంచాయతీ సిబ్బంది, నాయకులు పితాని ఆనందరావు, కొల్లూరి దివాకర్ స్థానికులు ఉన్నారు.


రహదారులు జలమయం

డ్రైనేజీ వ్యవస్థ అధ్వాన్నం పట్టించుకోని పంచాయతీ సిబ్బంది

**అంబాజీపేట, పెన్ పవర్, అక్టోబర్23:** ఇటీవల కురిసిన భారీ వర్షానికి మాచవరం పంచాయతీలోని పలుకాలనీలు, రహదారులు జలమయం అయ్యాయి. మురుగుకాలువలలో పూడిక తీత పనులు చేపట్టకపోవడంతో వర్షపు నీరు రహదారులు నిండిపోతున్నాయి. నాగాబత్తులవారిపాలెం మురుగుకాలవలు పూడిక తీయకపోడంతో రహదారిపై మురుగునీరు పారుతుంది. పలు కాలనీలలో నీరు నిలబండడంతో అంటువ్యాధులు వ్యాప్తి చెందుతాయని ప్రజలు ఆందోళన చేందుతున్నారు. మాచవరం గ్రామ పంచాయతీకి మేజర్ పంచాయితీ అయినప్పటికి వర్షాకాలంలో డ్రైనేజీలను పూడికతీత పనులు చేపట్టాల్సి ఉండగా పంచాయతీ సిబ్బంది చేపట్టకపోవడంతో పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. డ్రెయినేజీ వ్యవస్థను అభివృద్ధి కి కృషిచేయడమలేదని మండిడుతున్నారు. సమస్యలు తలెత్తుత్తున్న సమయంలో తూతూ మంత్రంగా పనులను చేపడుతున్నారు. డ్రెయినేజీ వ్యవస్థను మెరుగు పర్చేందుకు పటిష్ఠమైన ప్రాణాళికలు చేయకపోవడం పై ప్రజలు మండిడుతున్నారు. ఇప్పటికైనా రహదారులు పైన, పలు కాలనీలలో చేరిన వర్షపు నీరును బయటకు మళ్ళించేందుకు మురుగు కాలువల పనులు చేపట్టాలని పలు కాలనీవాసులు కోరుచున్నారు.

epaperpenpower.in
24 Oct 2025 - Page 4

పెన్ పవర్ EXCLUSIVE ఎఫెక్ట్

# కాంట్రాక్టు లెక్చరర్స్ రెగ్యులరైజేషన్ కోరుతూ ఈ నెల 26న విజయవాడలో రాష్ట్ర సదస్సు

**విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాణిక్యం గొర్ల విజ్ఞప్తి**



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, అక్టోబర్ 24:** గత ఎలక్షన్ కోడ్ కారణంగా చివరి దశలో నిలిచిపోయిన కాంట్రాక్టు లెక్చరర్స్ సర్వీస్ రెగ్యులరైజేషన్ ప్రక్రియ పునఃప్రారంభించాలని కోరుతూ ఈ నెల 26 న విజయవాడ,బాలోత్సవ భవన్ లో రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నట్టు కాంట్రాక్టు లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు డాక్టర్ వై.జాన్ బాబు, మాణిక్యం గొర్ల పేర్కొన్నారు.ఈ మేరకు శుక్రవారం పేర్కొన్నారు. కాంట్రాక్టు ఉద్యోగుల రెగ్యులరైజేషన్ కోసం యాక్ట్ 30 అమల్లోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తయి మూడో సంవత్సరం వచ్చిన సందర్భంగా ప్రభు త్వానికి గుర్తు చేయడం కోసం సదస్సు నిర్వహిస్తున్నామన్నారు.సదస్సు అనంతరం బందర్ రోడ్డులో గల అంబేద్కర్ విగ్రహానికి నోటికి నల్ల రిబ్బన్ కట్టుకుని రాజ్యాంగం బద్ధంగా చేసిన చట్టాన్ని అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ వినతి పత్రం సమర్పిస్తామన్నారు.ఈ సదస్సు కి ఎ పి ఎన్ జి ఒ రాష్ట్ర అధ్యక్షులు అలపర్తి విద్యాసాగర్,యు టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శులు నక్కా వెంకటేశ్వర్లు,ప్రసాద్,పి డీ ఎఫ్ ఎమ్మెల్సీ బొర్రా గోపిమూర్తి,పలువురు మాజీ ఎమ్మెల్సీలు హాజరౌతారని తెలిపారు.గత ప్రభుత్వం ఎలక్షన్ కోడ్ వచ్చేంతవరకు తాత్సారం చేసి నమ్మించి ద్రోహం చేసిందని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కాంట్రాక్టు లెక్చరర్స్ కి న్యాయం చేస్తామని ఎన్నికల ప్రచారంలో చంద్రబాబు హామీ ఇచ్చినప్పుడు ఎంతో ఆనందించామని కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నరకావొస్తున్నా ఇంతవరకు హామీ నెరవేర్చలేదని ఆవేదన వ్యక్తం చేశారు.మే 2024 , 2025 పెండింగ్ వేతనాలు ఇంతవరకు విడుదల చేయకపోవడంతో ఆర్థిక ఇబ్బందులతో సతమత మవుతున్నామన్నారు.రెగ్యులర్ ఉద్యోగుల మాదిరిగా పదవీవిరమణ వయస్సు 62 కి పెంచకపోవడంతో ఎంతో మంది అన్యాయం అయిపోతున్నారన్నారు.రెగ్యులరైజేషన్ కోరుతూ ఇప్పటికే పలు అందోళన కార్యక్రమాలు నిర్వహించినప్పటికీ ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమన్నారు.విద్యాశాఖా మంత్రి లోకేష్ ని,ఇతర మంత్రుల్ని పలుమార్లు కలిసి విన్నవిం చినప్పటికీ ఫలితం దక్కలేద న్నారు.ఇ ప్పటికయినా ప్రభుత్వం రెగ్యులర్ చేసి న్యాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బిజె గాంధీ,కె.రత్న కుమారి,కె.శేషగిరిరావు,నేతల శ్యాం కిరణ్,ఎస్.లత,దాసరి ఉమాదేవి, పాలిటెక్నిక్ కళాశాల నాయకులు సాయిరాజు,స్వాతి,దుర్గా మల్లీశ్వరి,డిగ్రీ కళాశాల నాయకులు కలగా శ్రీనివాస్ యాదవ్,దాసరి రాజు,సం తోష్,ప్రభా కర్,సుందర్రావు తదితరులు పాల్గొన్నారు.

# బస్సు ప్రమాదం పై విచారణ చేపట్టాలి.

**బాధ్యులను గుర్తించి కఠినంగా శిక్షించాలి.**

**కామన ప్రభాకరరావు.**

**మండపేట. పెన్ పవర్.అక్టోబర్24:** బస్సు ప్రమాదం పై విచారణ చేపట్టాలని ఈ ఘటన కు బాధ్యులైన వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ కామన ప్రభాకరరావు డిమాండ్ చేశారు. హైదరాబాదు నుండి బెంగళూరు ప్రయాణిస్తున్న కావేరి ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు కర్నూలు జిల్లాలోని సంభవించిన ఘోర అగ్ని ప్రమాదంలో పలువురు ప్రయాణికులు దుర్మరణం చెందడంపై ఆయన తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మృతి చెందిన వారి ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుని కోరుకుంటూ వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగడ సంతాపం తెలియజేసారు. ఈ కష్ట సమయంలో కుటుంబ సభ్యులు అందరూ ధైర్యంగా ఉండాలని,క్షత గాత్రులకు మెరుగైన వైద్య సహాయం అందించాలని కోరారు. మృతుల కుటుంబాలకు, క్షత గాత్రులకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వం లు వెంటనే మృతులకు ఒక్కొకరికి రూ 50 లక్షల ఆర్థిక సాయం ప్రకటించాలని ప్రభుత్వం కు విజ్ఞప్తి చేశారు. ఈ ఘోర ప్రమాదానికి గల కారణాలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా రవాణా భద్రత నిబంధనలను కట్టు దిట్టం చేయాలని కోరారు. తరచు ప్రైవేట్ బస్ లలో ప్రమాదం లు జరుగుతుంటే ప్రభుత్వం ఏం చర్యలు తీసుకొంటుందని ప్రశ్నించారు. ఈ ప్రమాదం పై బస్ యాజమాన్యం పై కూడా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తక్షణం దీనిపై జ్యూడిషయల్ విచారణ చేపట్టి భాధిత కుటుంబలను ఆదుకోవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం లను డిమాండ్ చేశారు.



# నగర వైసిపి బీసీ మహిళా అక్రమ అరెస్టు - విడుదల



- కూటమి ప్రభుత్వం పైశాచిక చర్యలపై
- ప్రజలే గుణపాఠం చెప్తారు : మాజీ ఎంపీ భరత్ రామ్
- త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ వద్ద
- వైసిపి శ్రేణులు ఆందోళన

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, అక్టోబర్ 24:**రాష్ట్రంలో నిత్యం బాలికలు ,మహిళలపై దారుణమైన దాడులు, దౌర్జన్యాలు జరిగితే నేరస్తులపై ఏ విధమైన చర్యలు తీసుకొని కూటమి ప్రభుత్వం ప్రతిపక్ష వైసిపి పార్టీ నాయకుల పై పైశాచిక చర్యలకు వడిగడుతుందని ప్రజలే గుణపాఠం చెప్తారని వైసిపి నగర అధ్యక్షుడు, రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి, మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ హెచ్చరించారు. హాస్టల్ విద్యార్థిని అత్యాచార సంఘటనపై వైసీపీ నగర శాఖ ఆధ్వర్యంలో. స్థానిక హాస్టల్ వద్ద గురువారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా రైతు బజార్ వద్ద సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు పోస్టర్ పై బీసీ మహిళ అను యాదవ్ పేడ చల్లినట్లుగా ఆరోపణలు వచ్చాయి. సోషల్ మీడియాలో ను హల్చల్ అయినట్లు తెలుస్తోంది. దాంతో తెలుగుదేశం వర్గాల నుంచి స్థానిక 3 టౌన్ పోలీస్ స్టేషన్ లో అను యాదవ్ ఫిర్యాదు అందింది. దాంతో త్రీ టౌన్ పోలీసులు పదిమంది పురుష కానిస్టేబుల్స్ అను యాదవ్ నివసిస్తున్న అను యాదవ్ అపార్ట్మెంట్ కి వెళ్లి ఆమెను స్టేషన్ కు రావడం జరిగింది. ఈ సంఘటన వైసిపి నగర కేడర్ లో కలకలం రాగా, ఆమెకు సంఘీభావంగా పెద్ద ఎత్తున తరలివచ్చి పోలీస్ చర్యను నిరసిస్తూ ఆందోళనకు దిగారు. మాజీ ఎంపీ భరత్ రామ్ , న్యాయవాది శంభూ ప్రసాదు లు రంగ ప్రవేశం చేసి సంబంధిత పోలీస్ అధికారులతో చర్చించిన మీదట ఆమె కు 41 ( ఏ) నోటీస్ ఇచ్చి 26వ తేదీన మరోసారి రావలసిందిగా చెప్పి పంపించి వేశారు. అయితే సీఐ అప్పారావు వెనక్కి పిలిచి స్టేషన్లో కూర్చోవలసిందిగా ఆదేశించడంతో సమస్య మళ్ళీ మొదటి వచ్చింది. కొద్దిసేపు స్టేషన్ వద్ద వైసీపీ పార్టీ శ్రేణులకు, పోలీసుల మధ్య ఉద్రిక్తత వాతావరణం చోటుచేసుకుంది. సౌత్ జోన్ డీఎస్పీ శ్రీకాంత్ , సిఐలు బాజీలాలు వి ఏ రావు లు మాజీ ఎంపీ మార్గాని తో చర్చలు జరిపి పరిస్థితిని అదుపులోకి తీసుకురావడం జరిగింది.

**ప్రజలే గుణపాఠం చెప్తారు : మాజీ ఎంపీ**

ఈ సందర్భంగా మాజీ ఎంపీ భరత్ రామ్ మీడియాతో మాట్లాడుతూ , రాష్ట్రంలో మహిళలపై బాలికలపై జరిగే అత్యాచారాలు దాడులను నిరసిస్తూ మరోసారి ఇటువంటి సంఘటనలను పునరావృతం కాకుండా ప్రభుత్వం జాగరుగత కలిగి ఉంటుందనే ఉద్దేశంతో చేస్తున్న శాంతియుత నిరసనలను పోలీసులు అడ్డం పెట్టుకొని కూటమి ప్రభుత్వం పైశాచిక చర్యలకు దిగడం అలవాటుగా మారిందని మాజీ ఎంపీ భరత్ రామ్ విమర్శించారు. బీసీలు, బీసీల ఉద్ధరణ అంటూ గొప్పలు చెప్పుకునే ప్రభుత్వ పెద్దలు, ప్రజాప్రతినిధులు బీసీ మహిళపై దౌర్జన్యం చేయడం, కక్ష సాధింపు చర్యలకు దిగడం దారుణం అన్నారు. పోలీసుల నిష్పక్షపాతంగా పనిచేయాలని, ఈ ప్రభుత్వంలో ప్రతి సంఘటన బాధ్యులపై డిజిటల్ బుక్కు లో ఎక్కిన బాధ్యులపై ఆ తర్వాత కఠిన చర్యలు తీసుకుంటామని భరత్ హెచ్చరించారు. మద్యం సిండికేట్ లో అడ్డంగా దొరికిన తెలుగుదేశం నాయకుడిని ఏ ఐ సృష్టి నీ అన్నప్పుడు, అను యాదవ్ విషయంలో ఏ ఐ ఎందుకు కాకుండదని ఆయన ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు గుర్రం గౌతం మారుతి లక్ష్మి మజ్జీ అప్పారావు తదితరులు పాల్గొన్నారు

## నగరాన్ని స్వచ్ఛంగా ఉంచేందుకు పారిశుద్ధ్య పనులు పకడ్బందీగా చేపట్టాలి

కమిషనర్ రాహుల్ మీనా



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, అక్టోబర్ 24:**నగరాన్ని స్వచ్ఛంగా ఉంచేందుకు పారిశుద్ధ్య కార్యక్రమాలను మరింత మెరుగ్గా చేపట్టాలని కమిషనర్ రాహుల్ మీనా ఆదేశించారు. శుక్రవారం తెల్లవారుజామున 8వ వార్డు ప్రకాష్ నగర్ పరిసర ప్రాంతాలలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక శానిటరీ ఇన్స్ పెక్టర్ కార్యాలయాన్ని సందర్శించి రికార్డులు, రిజిష్టర్లను పరిశీలించారు. ప్రతిరోజూ ఎంతమంది పారిశుద్ధ్య కార్మికులు విధులకు వస్తున్నది ఆరా తీశారు. ఉదయం 7 గంటలకు కల్లా డోర్ టూ డోర్ చెత్త సేకరణ మొదలు కావాలని ఆదేశించారు. ప్రతి వాహనానికి రూట్ మ్యాట్ తప్పనిసరిగా ఉండాలన్నారు. పలు వీధులలో శానిటేషన్ మరియు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్వహణ విధానాన్ని పరిశీలించి సిబ్బందికి ఆదేశాలిచ్చారు. వర్షాల నేపథ్యంలో సైడ్ కాలువల్లో ఎక్కడా నీరు నిలిచిపోకుండా ఎప్పటికప్పుడు పూడికను తొలగించాలన్నారు. రోడ్లపైన వ్యర్థాలు ఉండటానికి వీల్లేదని.. ఊడ్చిన చెత్తను ఎప్పటికప్పుడు ఎత్తివేయాలన్నారు. ఖాళీ స్థలాలలో పిచ్చి మొక్కలు లేకుండా చూడాలని, ఇందుకోసం స్థల యజమా నులకు నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. ఖాళీ స్థలం చుట్టూ గ్రీన్ మ్యాట్ ను ఏర్పాటు చేసుకోవడం ద్వారా స్థానికులు చెత్త వేయకుండా పరిరక్షించవచ్చున్నారు. పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత ఈ సందర్భంగా తెలియజేశారు. నగర ఆరోగ్యశాఖాధికారి వినూత్న, ఇతర అధికారులు, పారిశుద్ధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఏడువారాల వెంకన్న దర్శనానికి భక్తుల రద్దీ





**నిత్య అన్నదానానికి భక్తుల విరాళం**

**ఆత్రేయపురం పెన్ పవర్ అక్టోబర్ 24:**ఏడువారాల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకునేందుకు తెలుగు రాష్ట్రాల నలుమూలల నుండి భక్తులు తరలివస్తున్నారు. స్వామివారి దివ్యదర్శనం పొందిన భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరించారు.స్వామివారి వసంత మండపంలో నిర్వహించిన అష్టోత్తర నిత్యకళ్యాణ మహోత్సవంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తి పర్వదినాన్ని చేసుకున్నారు.స్వామివారి సన్నిధిలో జరుగుతున్న నిత్య అన్నదానానికి సఖినేటిపల్లి మండలం, అంతర్వేది గ్రామానికి చెందిన బెల్లంకొండ నాగ మల్లేశ్వరరావు, భానుకళ దంపతులు తమ కుటుంబ సభ్యులతో కలిసి రూ.1,00,116 విరాళం అందించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేద మంత్రాలతో ఆశీర్వచనం చేయగా, ఆలయ ఉప కమిషనర్ నల్ల సూర్య చక్రధర్‌రావు, ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు, గబ్బర్ సింగ్ స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు.

## వరి కోతలు వాయిదా వేసుకోవాలి.



**వ్యవసాయ అధికారుల సూచన.**

**మండపేట. పెన్ పవర్.అక్టోబర్ 24** :వాతావరణ మార్పులు నేపద్యంలో రైతులు వరి కోతలు వారం రోజుల పాటు వాయిదా వేసుకోవాలనీ మండపేట మండల వ్యవసాయ శాఖ అధికారి కే ప్రభాకర్ సూచించారు.

మండపేట మండలం ఏడిద గ్రామంలో క్షేత్రస్థాయిలో పంట పొలాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

గత నాలుగైదు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు నేలకు ఒరిగిన పంటపొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించినట్లు చెప్పారు.ఈ సందర్భంగా రైతులకు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు.

వాతావరణం శాఖ హెచ్చరికల మేరకు వరి కోతకి వచ్చిన పంట పొలాలను పంట కోతలు వాయిదా వేసుకోవాల్సిందిగా కోరారు. తెలియపరుస్తున్నాము.

పడిపోయిన పంట పొలాల నుండి వర్షపు నీటిని బోదేలు ఏర్పాటు చేసుకుని మురుగునీటి కాలువలోకి మళ్లించాలని చెప్పారు. మొలక రాకుండా ఐదు శాతం ఉప్పు ద్రావణమును పిచికారి చేయాలన్నారు.

పాలు పోసుకునే దశలో వరి ఉన్నట్లయితే ఈ దశలో నీట మునిగితే రెండు మూడు రోజులలో గింజ రంగు మారే ప్రమాదం ఉంటుందన్నారు. బరువు కూడా తగ్గుతుందన్నారు. నీటిని పూర్తిగా తీసివేసి కార్బన్డిజం 2గ్రాములు లేదా ప్రొఫెనోకోనజల్ 1 మిల్లీలీటర్ లీటర్ నీటికి కలిపి బాగా తడిచే విధంగా పిచికారి చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు గొడవర్తి సత్యనారాయణ , గ్రామ టిడిపి నాయకులు పర్వతనేని వీర్రాజు, మేక జేజి బాబు రైతులు, గ్రామ వ్యవస్థ సహాయకులు పాల్గొన్నారు.

## మండల ఎస్సీ సెల్ అధ్యక్షులుగా బర్ల నాగరాజు



**కూనవరం,పెన్ పవర్,అక్టోబర్ 24.**తెలుగుదేశం పార్టీ అనుబంధ సంగం మండల ఎస్సీ సెల్ కమిటీ అధ్యక్షుడిగా బర్ల నాగరాజు, ఉపాధ్యక్షులుగా గంపల కృపానందం,సూదిపాక అశోక్ ప్రధాన కార్యదర్శిగా మారపాక శ్రీను ఏకగ్రీవంగా పార్టీ కార్యాలయం నందు ఎన్నుకున్నారు.ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి,మండల ప్రెసిడెంట్ యడవల్లి భాస్కర్ రావు ఆదేశాల మేరకు ఏకగ్రీవంగా నియమించారు. ఎస్సీ సెల్ సంఘం సభ్యులుగా 10 మంది సభ్యులను నియమించారు.కార్యనిర్వాహక కార్యదర్శులు కుచ్చర్లపాటి చంటి,గడ్డం బాబురావు,బల్లెం వెంకటేశ్వర్లు,కార్యదర్శులుగా పసుపులేటి శ్రీను,మేడిపల్లి చంద్రం,కోడి సామేలు నియమించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పొడియం అప్పారావు,చెలికాని ఉమా,ఎచ్చు రవి,పారి సోమయ్య,లంబు వాసు యూనిట్ ఇంచార్జ్,దాసరి నాగేశ్వరరావు,మల్లన్న నరసింహారావు,మడకం చిన్ని,మేకల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు కంటి పరీక్షలు



**గోకవరం, పెన్ పవర్, అక్టోబరు 24** : మండలంలోని గంగంపాలెం ప్రభుత్వ ఎంపియుపి పాఠశాల విద్యార్థులకు శుక్రవారం ఆప్తాలమిక్ అధికారి సిహెచ్ ఆనందరావు, కొత్తపల్లి పిహెచ్ సి వైద్యసిబ్బంది ఆధ్వర్యంలో కంటి పరీక్షలు నిర్వహించారు. విద్యార్థులకు నేత్రదానంపై అవగాహన సదస్సులో భాగంగా ఈ కంటి పరీక్షలు నిర్వహించారు. వైద్య సిబ్బంది 105 మంది విద్యార్థినీ విద్యార్థులకు నేత్ర పరీక్షలు నిర్వహించగా వారిలో ఆరుగురు విద్యార్థులకు దృష్టిలోపం వున్నట్లు గుర్తించారు. వీరందరికీ త్వరలో కళ్ళజోళ్ళు పంపిణీ చేస్తామని ఆప్తాలమిక్ అధికారి తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నతనం నుండే విద్యార్థులు క్లాస్ రూంలో ఎక్కువ సమయం గడుపుతారు కాబట్టి వారిలో దృష్టిలోపం ఉన్నట్లు ఉపాధ్యాయులు గమనించి వెంటనే వైద్యసిబ్బందికి తెలియపరిస్తే వారు పరీక్షలు నిర్వహించి కళ్లజోళ్ళు పంపిణీ చేస్తారని, విధిగా ప్రతీ ఒక్క విద్యార్థి కంటి పరిక్షలు చేయంచుకుని దృష్టి లోపం లేకుండా చూసుకోవాలన్నారు.అనంతరం పాఠశాల విద్యార్థులకు నేత్రధానం గురించి వివరించి ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు హరిప్రసాద్, ఉపాధ్యాయులు ,వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## గుమ్ములూరు జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు

- ఈవ్ టీజింగ్, ఆన్లైన్ గేమ్స్, విద్యార్థుల హెయిర్ కటింగ్ మరియు క్రమశిక్షణ మీద విద్యార్థులకు అవగాహన..





**కోరుకొండ,పెన్ పవర్, అక్టోబర్ 24:**తూర్పు గోదావరి జిల్లా కోరుకొండ మండలం గుమ్ములూరు జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో నార్త్ జోన్ డిఎస్పి పరిధిలో ఏఎస్ఐ పి రామకృష్ణ బృందం విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈవ్ టీజింగ్, ఆన్లైన్ గేమ్స్, విద్యార్థుల హెయిర్ కటింగ్ మరియు క్రమశిక్షణ మీద విద్యార్థులకు అవగాహన కల్పించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గంగాభవాని అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది.

ఈ సందర్భంగా ఏఎస్ఐ రామకృష్ణ మాట్లాడుతూ పాఠశాలలో ఈవ్ టీజింగ్, ఆన్లైన్ గేమ్స్, విద్యార్థుల హెయిర్ కటింగ్ మరియు క్రమశిక్షణ మీద విద్యార్థులకు పలు సూచనలు చేశారు, ఈ సందర్భంగా మహిళా కానిస్టేబుల్ జ్యోతి మాట్లాడుతూ బాలికల మీద జరుగుతున్న అత్యాచారాలను వివరిస్తూ శక్తి యాప్ మీద బాలికలకు అవగాహన కలగజేసారు. ప్రతి బాలిక లేదా మహిళా ఫోన్స్ నందు శక్తి యాప్ డౌన్లోడ్ చేసుకోమని అవగాహన కల్పించారు, ఈ కార్యక్రమంలో పోలీస్ కానిస్టేబుల్స్ రాము, శ్రీనివాస్ ఉపాధ్యాయులు రామకృష్ణ, మధు, నాగేశ్వరరావు, చంద్రబోస్, జాకోరాజ్, చిన్నారావ్, లక్ష్మీ ప్రసన్న, లింగేశ్వరి, కృష్ణకుమారి, త్రీలక్ష్మి, కుమారి మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది

## విద్యార్థులుకు వృత్తి విద్యలో ప్రత్యేక శిక్షణ.



**మండపేట. పెన్ పవర్.అక్టోబర్ 24 :**మండపేట పట్టణంలొ గల శ్రీ గౌతమీ మున్సిపల్ హైస్కూల్ విద్యార్థులకు వృత్తి విద్య ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మండపేట లోని శ్రీ గౌతమీ మున్సిపల్ హైస్కూల్ లో శుక్రవారం ఈ కార్యక్రమం నిర్వహించారు. వీ ఎస్ ఎం ఇంజనీరింగ్ కాలేజ్ అసిస్టెంట్ ప్రోఫసర్ సీహెచ్ ప్రవీణ్ కుమార్ ముఖ్య అతిథిగా విచ్చేశారు.

9, 10వ తరగతి విద్యార్థులకు ఆటోమోటివ్ వృత్తి విద్య కోర్స్ ప్రాముఖ్యత వివరించారు. విద్యార్థులకు ఆటోమొబైల్ సబ్జక్ట్స్ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వృత్తి విద్యా ట్రైనర్ వై.ఎస్.రాజు, హెచ్ ఎం డి.శ్రీనివాసు, పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో కూటమిదేహవ



**జీలుగుమిల్లి, పెన్ పవర్, అక్టోబర్ 24:** కూటమి ప్రభుత్వం సమన్వయంతో స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం ఖాయమని ఏలూరు జిల్లా బిజెపి అధ్యక్షులు ఎస్ విక్రమ్ కిషోర్ అన్నారు. శుక్రవారం జీలుగుమిల్లిలో బిజెపి జిల్లా నాయకులు చాట్రాతి ప్రసాదు ఇంటి వద్ద విలేకరుల సమావేశం నిర్వహించారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి పథంలో నడుస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి చేరాలని అన్నారు. ఏపీలోనే పార్లమెంటు నియోజకవర్గం కి ఒక మెడికల్ కాలేజీ కి ప్రధాని నరేంద్ర మోడీ ఆమోదించారని అన్నారు. డబల్ ఇంజన్ సర్కారు తో రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుందని అన్నారు. నరేంద్ర మోడీ పిలుపుమేరకు స్వయం సమృద్ధి పాలనతో దేశ ఆర్థిక వ్యవస్థ ఎంతో పటిష్టమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు బి నిర్మల కిషోర్, జిల్లా నాయకులు చాట్రాతి ప్రసాదు, కొండపల్లి ప్రసాద్, బిజెపి మండల అధ్యక్షులు గుడ్ల రాంబాబు, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బొరగం వెంకటలక్ష్మి, ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి కృష్ణ ప్రసాద్, సీనియర్ నాయకులు కారంకి శ్రీనివాస్, నివాస్, బి ప్రసాద్ రెడ్డి, పొలగం సుబ్బారెడ్డి, కేతి రెడ్డి నెహ్రూ రెడ్డి ,తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇస్కాన్ టెంపుల్ దామోదర మాస కార్యక్రమాలు



**జీలుగుమిల్లి ,పెన్ పవర్, అక్టోబర్ 24 :** జీలుగుమిల్లిలో ఇస్కాన్ టెంపుల్ శ్రీనిధి ప్రభు జి, మాలిని మాతాజీ ఆధ్వర్యంలో నిర్మాణం పనులు జరుగుతున్నాయి. శుక్రవారం ఇస్కాన్ టెంపుల్ వద్ద మహా మంత్రం, కృష్ణ ప్రసాదం కార్యక్రమం నిర్వహించారు .ఈ సందర్భంగా మాలిని మాతాజీ మాట్లాడుతూ హరే కృష్ణ యోగ వలన మానసిక ప్రశాంతత ,మానసిక ధైర్యం కలుగుతుందని అన్నారు. ఉచ్చరణ చేయడం వలన కంఠ స్వభావం మెరుగుపడుతుందని అన్నారు. కృష్ణ ప్రసాదం తినడం వలన శాంతి చేకూరుతుందని అన్నారు. ఇస్కాన్ టెంపుల్ స్థల దాతలు కేఎల్ నరసింహారావు, కుటుంబ సభ్యులు ద్వారా వందర్ ఆచార్య ఫీజు హోలినెస్ ఏసి భక్తి వేదాంత స్వామి శ్రీల ప్రభుపాద వారి యొక్క ఆధ్వర్యంలో ఈ ఇస్కాన్ టెంపుల్ నడుస్తోందని అన్నారు. కెమిలాయెడ్స్ మేనేజర్ సుబ్రమణ్య శర్మ ఇస్కాన్ టెంపుల్ కి 10 లక్షలు రూపాయలు అందించారని అన్నారు .ఇంకా గ్రామస్తులు, ప్రజలు, భక్తులు, ఇస్కాన్ టెంపుల్ నిర్మాణానికి విరాళాలు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో వి కే డి వి ఎస్ కళాశాల ప్రిన్సిపాల్ శేషు, భక్తులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సంకల్ప బలం ఉంటే భగవంతుడు ప్రసన్నమవుతాడు-ఎమ్మెల్యే బడేటి చంటి



**ఏలూరు అక్టోబర్ 24 పెన్ పవర్ :** భక్తుల సంకల్పాలు బలంగా ఉంటే భగవంతు ప్రసన్నమవుతాడుడు అనడానికి అనేక నిదర్శనాలు ఉన్నాయని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి వెల్లడించారు. అటువంటి దృఢ సంకల్పానికి ప్రతీకే శ్రీ షిరిడీ సాయి ప్రేమ మందిర్ అని ఆయన పేర్కొన్నారు. ఏలూరు ఆదివారపు పేటలో వేంచేసియున్న శ్రీ షిరిడీ సాయి ప్రేమ మందిర్ వద్ద శుక్రవారం శ్రీ అభయాంజనేయ స్వామివారి విగ్రహ ప్రతిష్ఠోత్సవంలో ఎమ్మెల్యే బడేటి చంటి, మీనా దంపతులు, ఏపిఎస్ ఆర్టీసి విజయవాడ జోన్ – 2 చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, నగర మేయర్ షేక్ నూర్జహాన్, కో – ఆప్షన్ సభ్యులు ఎస్సెమ్మార్ పెదబాబు దంపతులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. తొలుత వారికి ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు ఆధ్వర్యంలో ఆత్మీయ స్వాగతం లభించింది. అనంతరం బాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే చంటి,అప్పలనాయుడు, మేయర్ నూర్జహాన్ పెదబాబు అభయాంజనేయ స్వామివారి విగ్రహ ప్రతిష్టను వేడుకగా నిర్వహించారు. అనంతరం అన్నసమారాధనను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాబా ఆలయాభివృద్ధికి కంకణబద్ధులై పయనిస్తున్న భక్తుల అభీష్టాలన్నీ నెరవేరాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో టిడిపి డివిజన్ నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## గోరక్షకుడు సోను త్వరగా కోలుకోవాలని జగ్గంపేటలో ప్రత్యేక పూజలు





**జగ్గంపేట, పెన్ పవర్, అక్టోబర్ 24:** గో సంరక్షకుడు సోను త్వరగా కోలుకోవాలని శుక్రవారం జగ్గంపేట శ్రీ సోమాలమ్మ అమ్మవారి ఆలయం వద్ద భారతీయ ధర్మ పరిషత్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు పాలచర్ల నాగేంద్ర చౌదరి హిందూ బంధువులు కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో నాగేంద్ర చౌదరి మాట్లాడారు. గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలని, గోవధను నిషేధించాలని, డిమాండ్ చేస్తూ హైదరాబాదులో తలపెట్టిన కార్యక్రమంలో గో సంరక్షకుడు ప్రశాంత్ పై జరిగిన దాడి దేశవ్యాప్తంగా చర్చనీయంగా మారిందన్నారు. మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ వద్ద గో సంరక్షణ కార్యకర్త సోను అలియాస్ ప్రశాంత్ అక్రమంగా కబేళాలకు తరలిస్తున్న గోవులను, అడ్డుకుంటున్న పరిస్థితుల్లో గోవులను తరలించే మాఫియా ముఠాలు దారుణంగా సోను పై కాల్పులు జరపటం ఖండిస్తున్నామన్నారు. ఆయనతో పాటు మిగతా ఉన్న గో రక్షకులు వెంటనే సికింద్రాబాద్ లో ఉన్న యశోద హాస్పిటల్ కి తరలించడం వారికి ట్రీట్మెంట్ జరుగుతోంది, సోనుని చూడడానికి హాస్పిటల్ దగ్గర గోరక్షకులు హిందూ బంధువులు వేలాదిగా వెళ్లడం జరుగుతుందన్నారు. సోను తల్లి గ మాట్లాడిన మాటలు యావత్ హిందూ బంధువులు అందరూ కూడా గర్వించే విధంగా ఉన్నాయన్నారు. రాజ్యాంగంలో ఆర్టికల్ 48 లో గోవుల గురించి ప్రత్యేక చట్టం తీసుకువచ్చారు, కానీ ఇప్పుడు అవి అమలులో లేని పరిస్థితిలో ఉన్నాయి, గోవులను సంరక్షించాలి గో జాతిని పెంపొందించాలి గో ఆధారిత వ్యవసాయం చేయాలి గోవధ చేసేవారికి ప్రత్యేక శిక్షలు ఇవన్నీ ఆర్టికల్ 48 లో ఉన్నాయి, అలాగే మా జగ్గంపేట పరిసర ప్రాంతాల్లో గాని ఇక్కడ నేషనల్ హైవేలో గాని అక్రమంగా తరలిస్తున్న గోవులను మేము కూడా మా గోరక్షకులు 24 గంటల వెళ్లి వెహికల్స్ అన్నీ కూడా పరిశీలిస్తూ ఉంటాం ఇకనుంచి మేము కూడా ఇప్పుడు దాకా మేము గోవులని తరలించే వెహికల్స్ ని పట్టుకుని పోలీస్ స్టేషన్ కి అప్ప చెప్పడం జరిగేది, ఏదైతే హైదరాబాదులో ఈ ఘటన జరిగిందో అన్యాయంగా కాల్పులు జరిపారు. ఇకనుంచి మేము సహించేది లేదు, గోవులని తరలించే మాఫియా ముఠాలకి, ఇదే మా వార్నింగ్. ఖబడ్దార్, గోవులని మా గోమాతలను ఎవరైనా అన్యాయంగా తరలిస్తే వారి తాటకి తీస్తామని చెప్పేసి ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను అని నాగేంద్ర చౌదరి అన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో హిందూ బంధువులు పాల్గొన్నారు.

## అంకిత భావంతోపనిచేస్తున్న గ్రంథాలయాలను మనం గౌరవించాలి



**ఏలూరు అక్టోబర్ 24 పెన్ పవర్:** అంతర్జాతీయ గ్రంథాలయ దినోత్సవం అనగా అంకిత భావంతోపనిచేస్తున్న గ్రంథాలయాలను మనం గౌరవించుకోవడంఅని జిల్లా గ్రంథాలయసంస్థకార్యదర్శి ఎం. శేఖర్ బాబు అన్నారు.శుక్రవారం అంతర్జాతీయ గ్రంథాలయ దినోత్సవంనుఏలూరుజిల్లా కేంద్ర గ్రంథాలయంనందు నిర్వహించారు.చదువరులకు,విద్యార్థులు,ఉద్యోగ స్తులకు వారికి కావలసిన సమాచారాన్ని వెంటనే అందించుట,పాఠకులకుకావలసిన వసతిని కల్పించడంలో గ్రంథాలయ సంస్థ సిబ్బంది సమకూర్చడం ముఖ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడిపశ్చిమ గోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి యం.శేఖర్ బాబు గ్రంథాలయసిబ్బంది వి టి సందీప్ కుమార్, బి.రమేష్, వై. వి సాయిబాబు, మరియు పాఠకులు పాల్గొన్నారు.

## లింగపాలెం గ్రామంలో పారిశుద్ధ్య కార్యక్రమాలు



**ఏలూరు అక్టోబర్ 24 పెన్ పవర్:** లింగపాలెం మండలం లింగపాలెం గ్రామంలో శుక్రవారం జడ్పి సీఈవో కె శ్రీహరి, మండల డిప్యూటీ ఎంపీడీవో సుందరి, సెక్రెటరీ సుగుణ రాజు,సింగ గూడెం సెక్రెటరీ రాజు, ఎం ఆర్ సి ప్రభుదాసు ఆధ్వర్యంలో లింగపాలెం గ్రామంలో కుమ్మర్ల బజార్లో గార్బేజ్ చెత్తను స్లిప్పర్స్ ద్వారా సేకరించారు. ఎస్ డబ్ల్యు ఎం షెడ్డును రోడ్లకు ఇరువైపులు ఉన్న చెత్తను తొలగించి, వాటిని సుబ్రపరిచారు.

## సమస్యల పరిష్కారమే ప్రజా దర్బార్ లక్ష్యం



ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

**జగ్గంపేట, పెన్ పవర్, అక్టోబర్ 24 :** ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. జగ్గంపేట మండలం ఇర్రిపాక శివాలయం ఆవరణలో ప్రజల నుంచి శుక్రవారం ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ వినతులు స్వీకరించారు. ఈ వినతుల పై తక్షణం స్పందిస్తూ అధికారులతో ఫోన్లో మాట్లాడి పరిష్కరించాలని కోరారు. జగ్గంపేట గ్రామానికి చెందిన వి.రిషిత కైట్ విద్యాసంస్థల్లో బీటెక్ సి ఎస్ ఈ(ఏఐడి) బ్యాచ్ నందు అడ్మిషన్ కు అప్లై చేసుకుంది. ఈ అమ్మాయి ఫీజు కట్టలేని పరిస్థితిలో ఉందని రాష్ట్ర మంత్రి నారా లోకేష్ అమరావతిలో నిర్వహిస్తున్న ప్రజా దర్బార్ లో అర్జీ సమర్పించిందని మంత్రి లోకేష్ నాకు ఎండార్స్ చేయడం జరిగిందని వెంటనే ఈ అమ్మాయికి ఫీజు తగ్గించాలని చైర్మన్ పోతుల విశ్వంకు లెటర్ రాసి పంపించడం జరిగింది. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ రోడ్లు, కాలువల నిర్మాణం వంటి కనీస వసతులపై అధికంగా విజ్ఞప్తులు వస్తున్నాయని, గత వైసీపీ ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో కనీస వసతులను కల్పించడంలో ఘోరంగా విఫలమైందని విమర్శించారు. గాంధీజీ కలలుగన్న గ్రామస్వరాజ్య స్థాపనకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తుందన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భారత్, జగ్గంపేట మండలం టిడిపి అధ్యక్షులు జీను మణిబాబు, మణికర్ణిక యువజన సంఘం అధ్యక్షురాలు గున్నాబత్తుల అనూష కూటమి నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## అడ్డతీగల మండలంలో పాఠశాలలను సందర్శించిన ఎస్ఎస్సీ పరీక్షల అసిస్టెంట్ కమిషనర్ శశి కుమార్.




**అడ్డతీగల, పెన్ పవర్, అక్టోబర్ 24:** అడ్డతీగల మండలంలోని బాలురు గురుకుల పాఠశాల,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల విద్యా వనరుల కేంద్రం, గిరిజన సంక్షేమ ఉన్నత పాఠశాల, అడ్డతీగల మరియు డి. భీమవరం పాఠశాలలను అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ గవర్నమెంట్ ఎగ్జామినేషన్ విద్యాశాఖ అధికారి శశి కుమార్ సందర్శించరు. ఉన్నత పాఠశాలల్లో గత సంవత్సరంలో ఫలితాలు ను బట్టి ఈ సంవత్సరం మరింత మంచి ఫలితాలు తేవాలని బీ మరియు సీ గ్రేడ్ పిల్లలకి విద్యను బోధించి 100% ఫలితాలు సాధించాలని, అలాగే నవంబర్ నెల చివరకు సిలబస్ పూర్తిచేయాలని సూచించారు.

అలాగే ఉన్నత పాఠశాలల్లోనూ, మరియు స్త్రీ శక్తి కార్యాలయంలోనూ, మండల పరిషత్ కార్యాలయంలోనూ ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం ద్వారా పదో తరగతి మరియు ఇంటర్మీడియట్ అడ్మిషన్లు జరుగుతున్నాయని,అక్టోబర్ 31 వరకు అడ్మిషన్లు జరుగుతాయని %ూ×% కోఆర్డినేటర్లు మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్, దీనిపై దృష్టి పెట్టి బడి బయట పిల్లలను, మరియు డ్రాపౌట్స్ స్టూడెంట్స్ ను పదవ తరగతి, ఇంటర్మీడియట్ ఫెయిల్ అయిన విద్యార్థులకు ఓపెన్ స్కూల్ గూర్చి తెలియజేయాలని సూచించారు. ఏపీ ఓపెన్ స్కూల్ కరపత్రాన్ని ప్రదర్శించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సిహెచ్ ప్రభాకర్ మండల అభివృద్ధి అధికారి కుమార్. మండల విద్యాశాఖ అధికారి పి. శ్రీనివాస్ , ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్స్ చిన్ని బాబు. అడపా వీరబాబు. ఆయా స్కూల్ లా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సిఆర్పిలు పాల్గొన్నారు.

## వానపల్లి పళ్లాలమ్మ దేవస్థానంలో కార్తీకమాసపు తొలి శుక్రవారం వైభవం

**కొత్తపేట, పెన్ పవర్, అక్టోబరు24:**డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట మండలం వానపల్లి గ్రామంలోని శ్రీ పళ్లాలమ్మ తల్లి దేవస్థానం లో కార్తీక మాసం సందర్భంగా తొలి శుక్రవారం ప్రత్యేక పూజలు, సేవలు వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజామున నుంచే భక్తులు తల్లి దర్శనార్థం భారీ సంఖ్యలో తరలి వచ్చి భక్తి పరవశంలో పాల్గొన్నారు.అమ్మవారిని వట్టివేళ్లు ,,చామంతి పూల మాలలతో విశిష్టంగా అలంకరించారు. ఆలయ ఆవరణ పూలతో, దీపాలతో శోభాయమానమైంది. మహిళలు దీపాలు వెలిగించి తల్లిని ప్రార్థించగా, భక్తులు కుటుంబ సౌఖ్యం, ఆరోగ్యం, ఐశ్వర్యం కోసం అర్చనలు చేశారు.

ఆలయ ధర్మకర్తలు, గ్రామ పెద్దలు, సేవాదారులు తల్లి సేవలో పాల్గొని భక్తులను ఆహ్వానించారు. సాయంత్రం దీపారాధన, కుంకుమార్చన,



మంగళహారతి ఘనంగా నిర్వహించగా, తల్లి దర్శనంతో భక్తులు ఆధ్యాత్మికానందంలో తేలిపోయారు.

## ఏలేరు వరదలపై అప్రమత్తంగా ఉండాలి-ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

**జగ్గంపేట, పెన్ పవర్, అక్టోబర్ 24:** స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడారు. అకాల వర్షాల కారణంగా ఏలేరు జలాశయం నిండుకుండలా మారిందని రోజు 2100 క్యూసిక్కులు నీరు దిగువ ప్రాంతానికి వదలడం జరుగుతుందని అదే 2500 క్యూసెక్కుల నీరు కిందకు వదిలితే కృష్ణవరం, ఎస్ తిమ్మాపురం, శృంగారాయుని పాలెం, భూపాలపట్నం, రాజుపాలెం గ్రామాల కు ముంపు వాటిల్లే ప్రమాదం ఉందని కాబట్టి ఈ గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు. ముఖ్యంగా ముందు మనం చేపట్టిన బ్రిడ్జి పనులు ముంపు నివారించే పనులు మళ్లీ చేపట్టుకుని ఎత్తైన ప్రాంతాలకు పునరావాస కేంద్రాల ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ పరంగా కూడా ఎమ్మార్వో గ్రామాల్లో దండోరా కూడా వేయించాలని కోరడం జరిగిందని కాబట్టి ఏలేరు పరివాహక గ్రామాల ప్రజలు ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే నెహ్రూ కోరారు.



# ఈనెల 26న కోరుకొండలో మాజీ ఎంపీ హర్ష కుమార్ ఆధ్వర్యంలో దళితుల బహిరంగ సభ





- గాడాల దళిత యువకుడ్ని గాయ పరిచిన నిందితులను అరెస్టు చెయ్యాలి
- కూటమి ప్రభుత్వంలో
- దళితులకో న్యాయం? కాపులకో న్యాయం?
- గూగుల్ వల్ల రాష్ట్రానికి అన్ని విధాల నష్టం
- క్విడ్ ప్రో కో జరిగిందని అనుమానం
- కూటమి ప్రభుత్వంపై మాజీ ఎంపీ హర్ష కుమార్ విమర్శలు

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, అక్టోబర్ 24:**కోరుకొండ మండలం , మధురపూడి గ్రామ దళిత యువకుడు పాము శ్రీను పై గాడాల గ్రామంలో కొంతమంది అగ్రవర్ణాల యువకులు దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన నిందితులను వెంటనే అరెస్టు చేయాలని మాజీ ఎంపీ హర్ష కుమార్ డిమాండ్ చేశారు. గత నెలలో గాడాలలో జరిగిన ఈ ఘటనలో నలుగురు నిందితులను అరెస్ట్ చేశారని , మరో ఐదు నిందితులను అరెస్ట్ చేయలేదని ఆయన ధ్వజమెత్తారు. స్థానిక కాలేజీలో శుక్రవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, ఈ సంఘటనలో వాస్తవాలను పోలీసులు దర్యాప్తు చేపట్టలేదని, పోలీసుల వెనకాల కొంతమంది ప్రభుత్వ పెద్దలు ఒత్తిడి పనిచేస్తుందని ఆరోపించారు. రాష్ట్రంలో రాష్ట్రంలో దళితులకు ఒక న్యాయం కాపులకు ఒక న్యాయం జరుగుతోందనన్నారు. కందుకూరులో కాపు యువకుడు హత్య జరిగితే ప్రభుత్వ పెద్దలు వాలిపోయి బాధిత కుటుంబానికి లక్షల రూపాయలు ఆర్థిక సహాయం చేశారని, దారుణ హత్యలు, అత్యాచారాలు జరిగిన దళితుల పై వివక్షత చూపుతున్నారని విమర్శించారు. గాడాల సంఘటనలో నిందితులను అరెస్టు చేయాలని ఈనెల 26వ తేదీన కోరుకొండ లో దళిత వర్గాలతో భారీ బహిరంగ సభ జరుపుతున్నామని తెలిపారు. విశాఖలో ఏర్పాటు అయ్యే గూగుల్ ప్రాజెక్ట్ వల్ల రాష్ట్రంలో ఆర్థికంగా, పర్యావరణపరంగా అన్ని విధాల తీవ్ర నష్టమని అన్నారు. ప్రపంచంలో ఈ ప్రాజెక్టును ఏ దేశము వారి దేశాల్లో ఏర్పాటు చేసేందుకు అంగీకరించలేదని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల డబల్ ఇంజన్ సర్కార్లతో అదానీ కలవడం వల్ల ఈ ప్రాజెక్టు ఏర్పాటు అయిందన్నారు. ఈ ప్రాజెక్టు ఏర్పాటు లో క్విడ్ ప్రో కో జరిగిందని అనుమానాలు ఉన్నాయన్నారు. గత వైసిపి ప్రభుత్వం ఈ ప్రభుత్వానికి తేడా ఏమీ లేదని , కూటమి ప్రభుత్వం అయితే మరీ చెత్త పరిపాలన చేస్తుందన్నారు. ఈ సమావేశంలో దళిత నాయకులు ఈ సమావేశంలో దళిత నాయకులు నక్క రాంబాబు, ఆరే రాము, పిట్ట కృష్ణ , విజ్జన మధు తదితరులు పాల్గొన్నారు.

# వాడపల్లి వెంకన్నను దర్శించుకున్న ఎస్సీ కమిషన్ చైర్మన్ జవహర్





**ఆత్రేయపురం పెన్ పవర్ అక్టోబర్ 24:**కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని శుక్రవారం రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ కె.ఎస్. జవహర్ దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణానికి చేరుకున్న ఆయనకు ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు, డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు, ఆత్రేయపురం ఎంఆర్ఓ రాజేశ్వరరావు సాదర స్వాగతం పలికారు.తరువాత జవహర్ స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు వేద మంత్రాలతో ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా ఎం.ఆర్.పి.ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కొమ్మర రాఘవ, ఆత్రేయపురం మండల యువసేన అధ్యక్షుడు లంకా ప్రేమ్‌కుమార్, ఎం.ఎస్.పి నాయకులు సిరిపెల్ల బాబి తదితరులు జవహర్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.

# మరిడమ్మ సన్నిధిలో హైకోర్టు జడ్జి పూజలు



**పెద్దాపురం, పెన్ పవర్, అక్టోబర్ 24 :** భక్తుల పాలిట కొంగుబంగారంలా విరాజిల్లుతున్న పెద్దాపురం పట్టణంలో కొలువైన మరిడమ్మ అమ్మవారిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి మాంధాత సీతారామమూర్తి కుటుంబ సమేతంగా శుక్రవారం దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన వారికి దేవస్థానం అసిస్టెంట్ కమీషనర్ కె. విజయలక్ష్మి, అర్చకులు ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికారు. అమ్మవారిని దర్శించుకున్న అనంతరం వేద పండితుల బృందం ఆశీర్వచనం చేసి అమ్మవారి చిత్రపటం, ప్రసాదాలను వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం ఏడవ అదనపు జిల్లా కోర్టు జడ్జి జి. చంద్రమౌళీశ్వరి, ఆలయ సిబ్బంది రమణ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల రక్షణ కోసమే పోలీస్ వ్యవస్థ



గంగవరం ఎస్ఐ వెంకటేష్

**గంగవరం, పెన్ పవర్ ,అక్టోబర్ 24:**ప్రజల రక్షణ కోసం పోలీసు వ్యవస్థ ఉందని గంగవరం ఎస్సై వెంకటేష్ అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం గంగవరం పోలీస్ స్టేషన్ లో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలురు ఉన్నత పాఠశాల విద్యార్థులు పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్సై వెంకటేష్ సిబ్బంది పోలీస్ స్టేషన్ లోని పలు విభాగాలను విద్యార్థులకు పరిచయం చేశారు. పోలీసు లాకప్ ఆయుధాలు వాటి పనితీరు కమ్యూనికేషన్ వ్యవస్థ తదితర విభాగాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. అత్యవసర పరిస్థితుల్లో పోలీస్ శాఖ ద్వారా సహాయం పొందేందుకు ఏర్పాటుచేసిన టోల్ ఫ్రీ నెంబర్లు గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ లు రజాక్, మహర్షి సిబ్బంది పాల్గొన్నారు.

# మరిడమ్మ సన్నిధిలో వైభవంగా స్వర్ణ పుష్పార్చన



**పెద్దాపురం, పెన్ పవర్, అక్టోబర్ 24 :** పెద్దాపురం పట్టణంలో కొలువైన మరిడమ్మ దేవస్థానంలో శుక్రవారం అమ్మవారికి స్వర్ణ, రజత పుష్పాలతో ప్రత్యేక పూజలు అత్యంత వైభవంగా నిర్వహించారు. వేకువజామున నిత్య కైంకార్యాలు నిర్వహించిన అనంతరం ఉత్సవమూర్తులను మేళతాళాలు, మంగళ వాయిద్యాల నడుమ గర్భగుడి నుంచి ఆస్థాన మండపానికి తీసుకొచ్చారు. మండపంలోని ప్రత్యేక వేదికపై అమ్మవారిని అధిష్టింపచేసి వేదపండితుల పవిత్ర మంత్రోచ్చారణల నడుమ ప్రత్యేక పూజలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం అమ్మవారి ప్రసాదాన్ని భక్తులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అసిస్టెంట్ కమీషనర్ కె. విజయలక్ష్మి, దేవస్థానం సిబ్బంది రమణ, వేద పండితులు నాగదేవర వెంకటశాస్త్రి, ఇంద్రగంటి ప్రసాద్ శర్మ, అధిక సంఖ్యలో భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# శృంగార వల్లభ స్వామి సన్నిధిలో హైకోర్టు జడ్జి పూజలు



**పెద్దాపురం, పెన్ పవర్, అక్టోబర్ 24 :** మండల పరిధిలోని తిరుపతి గ్రామంలో కొలువైన శ్రీ శ్రీదేవీ, భూదేవీ సమేత శృంగార వల్లభ స్వామిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి మాంధాత సీతారామమూర్తి కుటుంబ సమేతంగా శుక్రవారం దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన వారికి దేవస్థానం కార్యనిర్వాహణాధికారి వడ్డి శ్రీనివాసరావు, అర్చకులు పెద్దింటి పురుషోత్తమాచార్యులు, పెద్దింటి నారాయణాచార్యులు ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. అమ్మవారిని దర్శించుకున్న అనంతరం వేద పండితుల బృందం ఆశీర్వచనం చేసి స్వామివారి చిత్రపటం, ప్రసాదాలను వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం ఏడవ అదనపు జిల్లా కోర్టు జడ్జి జి. చంద్రమౌళీశ్వరి, ఆలయ సిబ్బంది కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# రేపు కాట్రావులపల్లిలో చాగంటి కోటేశ్వరరావు ప్రవచనం



**జగ్గంపేట, పెన్ పవర్, అక్టోబర్ 24:** ఈనెల 26వ తేదీ ఆదివారం సాయంత్రం జగ్గంపేట మండలం కాట్రావులపల్లి గ్రామంలో అఖిలభారత అయ్యప్ప సేవా సంఘం ఆధ్వర్యంలో జరగనున్న బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు ప్రవచన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అర్చక పురోహిత విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మామిళ్ళపల్లి అయ్యప్ప కోరారు. ఈ సందర్భంగా కాట్రావులపల్లి గ్రామంలో నిర్వాహకులు శుక్రవారం ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ బ్రహ్మశ్రీ ఇంద్రగంటి సత్యం గురువు (కాశీ) ఆశీస్సులతో కాట్రావులపల్లి గ్రామంలోని హైస్కూల్ రోడ్లో ఏలేటి బొజ్జయ్య సన్నిధానం చలివేంద్రం ఎదురుగా ఉన్న గ్రౌండ్లో చాగంటి కోటేశ్వరరావు ప్రవచన కార్యక్రమానికి భారీ స్థాయిలో 5వేల మంది భక్తులు హాజరయ్యేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. కాట్రావులపల్లి పరిసర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో వచ్చే భక్తుల రద్దీకి అనుగుణంగా పాసులు(ఉచితంగా) సమకూర్చడం జరిగిందన్నారు. పాస్ ఉన్నవారిని లోపలకి అనుమతించడం జరుగుతుందన్నారు. అయ్యప్ప భక్తులు , సాయి మాల ధారణ చేసిన భక్తులు శివ మాల ధారణ చేసిన భక్తులు, సాధారణ భక్తులు మహిళలు హాజరై చాగంటి కోటేశ్వరరావు ప్రవచనాలను భక్తిశ్రద్ధలతో తిలకించాలని కోరారు. కార్యక్రమంలో నిర్వాహకులు గిడియాల సూరిబాబు, యడ్లపల్లి రమేష్, సముద్ర ఫ్లెక్స్ గణేష్ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# తిరుమాలి లో పశు వైద్య శిబిరం.





**ఏలేశ్వరం, పెన్ పవర్, అక్టోబర్ 24:** మండల పరిధి తిరుమాలి గ్రామంలో జిల్లా పశు గణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో పశువైద్య శిబిరం శుక్రవారం నిర్వహించారు. వైద్య శిబిరంలో పాడి పశువులకు వైద్య పరీక్షలు అందించారు. అయితే 50 పశువులకు గర్భకోశ వ్యాధుల చికిత్స నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. అలాగే 300 పశువులకు గాలి కుంట వ్యాధి టీకాలు వేసినట్లు ఉపసంచాలకులు డాక్టర్ కాంతారావు మీడియాకు తెలిపారు. ప్రభుత్వం రైతుల సౌకర్యార్థం పెయ్యి దూడలు పుట్టించే వీర్యాన్ని రూ 500 నుండి 150 రూపాయలకు తగ్గించిందన్నారు. వాతావరణ పరిస్థితులు దృష్ట్యా ప్రతి రైతు గాలికుంటు వ్యాధి టీకాలు వేయించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు సహాయ సంచాలకులు డాక్టర్ యోగేశ్వర్, డాక్టర్ ప్రసాద్, డాక్టర్ సాయి కృష్ణ, గ్రామ సర్పంచ్ సూతి వీర కృష్ణ ప్రసాద్, కూటమి నాయకులు సూతి వీర ప్రభాకర్ రైతులు పాల్గొన్నారు.

# యు వి ఆర్ సంస్థ ఆధ్వర్యంలో దుర్గాదేవి ఆలయం వద్ద మహా అన్నదాన కార్యక్రమం.





**ఏలేశ్వరం, పెన్ పవర్, అక్టోబర్ 24:** స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ ప్రాంగణంలో ఉన్న శ్రీ కనకదుర్గమ్మ ఆలయం వద్ద యు వి ఆర్ సంస్థల మేనేజింగ్ డైరెక్టర్ ఉమ్మిడి వెంకట్రావు ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మిడి వెంకట్రావు మాట్లాడుతూ శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి నవరాత్రుల అనంతరము ప్రతి ఏడాది ఆలయ నిర్వహకులు అన్నదానం నిర్వహించడం జరుగుతుందని,ఈ సంవత్సరంలో తమ ఆధ్వర్యంలో సుమారు 5000 మంది భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని అన్నారు.అమ్మవారి దయతో మరిన్ని సేవా కార్యక్రమాలు యు వి ఆర్ సంస్థల ఆధ్వర్యంలో చేయాలని కోరుకుంటున్నాను అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా పూర్వ అధ్యక్షులు చిలుకూరి రామ్ కుమార్, నగర పంచాయతీ కౌన్సిలర్లు అలమండ చలమయ్య,బొద్దిరెడ్డి గోపాలకృష్ణ,మూది నారాయణస్వామి,బదిరెడ్డి గోవిందు, ఆలయ ధర్మకర్త గుత్తుల దుర్గమ్మ, గొల్లపూడి సత్యనారాయణ,శివ స్వాములు, అయ్యప్ప స్వాములు, భవానీలు,సత్య దీక్ష స్వాములు,భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని అన్న ప్రసాదాలను స్వీకరించారు.

# ప్రకృతి మానవ మనుగడకు జీవనాధారం



* నాగారాధనతో జీవావరణ సమతుల్యం
* నేడే నాగుల చవితి

**పెద్దాపురం, పెన్ పవర్, అక్టోబర్ 24 :** దీపావళి అమావాస్య తరువాత వచ్చే కార్తీక శుద్ధ చవితిని "నాగుల చవితి" పర్వదినం అంటారు. నాగుపాముల ఆరాధన ఈనాటి కాదు. యుగాలనాటిది. సౌభాగ్యానికి, సంతానప్రాప్తికి సర్పపూజ చేయడం అనేది చాలా సంవత్సరాలుగా ఉన్నట్లు మన పురాణాలు చెబుతున్నాయి. దీనికి దేశమంతటా పలు దేవాలయాల్లో మెలికలతో ఉన్న ఎన్నో నాగేంద్రుని విగ్రహాలు కన్పించడమే నిదర్శనం. నాగుల చవితినాడు నాగేంద్రుని శివభావముతో అర్చిస్తే సర్వ రోగాలు తొలగిపోయి సౌభాగ్యులవుతారని పండితులు చెబుతున్నారు. సాధారణంగా ప్రకృతికి మనకు ఎంతో అవినాభావ సంబంధము కనిపిస్తూ ఉంటుంది. ప్రకృతి మానవ మనుగడకు జీవనాధారమైంది. కనుక దానిని దైవ స్వరూపంగా భావించి నాటి నుంచి నేటివరకు చెట్టును, పుట్టను, రాయిని, రప్పను, కొండను, కోనను, నదిని, పర్వతాన్ని ఇలా సమస్త ప్రాణి కోటిని దైవ స్వరూపంగా పూజిస్తూ వస్తున్నారు. ఇదే తరహాలో విషనాగులు, పాములను కూడా పూజిస్తున్నారు. పాములు భూమి అంతర్భాగమునందు నివసిస్తూ భూసారాన్ని కాపాడే ప్రాణులుగా సమస్త జీవకోటికి నీటిని ప్రసాదించే దేవతలుగా ఆనాటి నుంచి నేటివరకు భావిస్తున్నారు. ఇవి పంటలను నాశనం చేసే క్రిమి కీటకాదులను తింటూ పరోక్షంగా రైతుకు పంటనష్టం కలుగకుండా చేస్తున్నాయి. అలా ప్రకృతిపరంగా అవి మనకు ఎంతో సహాయపడుతూ ఉంటాయి.

కంటికి కనిపించే విషనాగు పాములకంటే మానవ శరీరమనే పుట్టలో నిదురిస్తున్న నాగుపాము మరింత ప్రమాదకరమని పెద్దలన్నారు. కాని నాగుల చవితి రోజున ప్రత్యక్షంగా విషసర్ప పుట్టను ఆరాధించి పుట్టలో పాలు పోస్తే మానవునిలో ఉన్న విష సర్పం కూడా శ్వేతత్వం పొంది మన అందరి హృదయాల్లో నివసించే మహావిష్ణువునకు తెల్లని ఆదిశేషువుగా మారి శేషపాన్పుగా అవుతాడనే కోరికతో చేసేదే ఈ నాగుపాము పుట్టలో పాలు పోయడంలో ఆంతర్యమని పండితులు చెబుతున్నారు. ఇకపోతే కుజ, రాహు, దోషాలున్నవారు, సాంసారిక బాధలున్నవారు ఈ కార్తీక మాసములో వచ్చే షష్ఠీ, చతుర్దశి తిథులలో మంగళవారం నాడు గాని, చతుర్దశి బుధవారం కలిసి వచ్చే రోజున, లేదా నాగుల చవితి రోజున దినమంతా ఉపవాసముండి

పాహి పాహి సర్పరూప నాగదేవ దయామయ సత్సంతాన సంపత్తిం దేహిమే శంకర ప్రియ, అనంతాది మహానాగ రూపాయ వరదాయచ తుభ్యం నమామి భుజగేంద్ర సౌభాగ్యం దేహిమే సదా అంటూ ఆవు పాలును పుట్టలో పోసి చలిమిడి, చిమ్మిలి, అరటిపళ్ళు మున్నగునవి నివేదన చేస్తే అనుకున్న కార్యాలు దిగ్విజయంగా పూర్తవుతాయని భక్తుల విశ్వాసం. అలాగే నాగుల చవితి రోజున ఈ క్రింది శ్లోకాన్ని పఠిస్తే కలిదోష నివారణ అవుతుందని శాస్త్రాలు పేర్కొంటున్నాయి.

కర్కోటకస్య నాగస్య దయయంత్యా నలస్య చ
ఋతుపర్ణస్య రాజర్షేః కీర్తనం కలినాశనమ్ అంటూ తామర పువ్వులు, కర్పూరం, పువ్వులతో సర్పారాధన చేసి, లడ్డూ నైవేద్యం పెడితే వారి వంశం తామరతంపరగా వర్ధిల్లుతుందని పురాణాలు చెబుతున్నాయి. ఇకపోతే మనదేశంలోని కొన్ని ప్రాంతాల్లో ఇలవేల్పుగా సుబ్రహ్మణ్యస్వామిని పూజిస్తారు. ఆయన అందరికి ఆరాధ్యదైవం కాబట్టి వారి పేరును నాగరాజు, ఫణి, సుబ్బారావు వగైరా పేర్లు పెట్టుకుంటున్నారు. అంతేకాదు తమిళనాడులోని నాగర్‌కోయిల్ అనే ఊరిలో నాగుపాము విగ్రహం ఉంది. దాని సమీపంలో ఆరు నెలలు తెల్లని ఇసుక, ఆరు నెలలు నల్లని ఇసుక భూమిలో నుంచి ఉబికి పైకి వస్తుందని భక్తులు చెప్తూ ఉంటారు. ఇదిలా ఉంటే నాగుపాము కుబుసానికి కూడా మంచి ఆయుర్వేద గుణాలు ఉన్నాయని, గరళాన్ని ఆయుర్వేద మందులలో తగుమోతాదులతో ఉపయోగిస్తారని ఆయుర్వేద శాస్త్రం చెబుతోంది.

వ్రతం ఆచరించే పద్ధతి / పూజ చేయు విధానం: నాగులచవితి రోజున ఉదయాన్నే లేచి తలంటు పోసుకొని ఇంట్లో దేవుని వద్ద దీపారాధన చేయాలి. ఎరుపు రంగు దుస్తులు ధరించాలి. తర్వాత పూజామందిరము, ఇంటిని శుభ్రం చేసుకోవాలి. గడపకు పసుపు, కుంకుమ, గుమ్మానికి తోరణాలు, పూజా మందిరాన్ని ముగ్గులతో అలంకరించుకోవాలి. పూజా మందిరంలో కలశమును ఏర్పాటు చేసి దానిపై ఎరుపు వస్త్రాన్ని పరుచుకోవాలి. నాగేంద్రస్వామి ప్రతిమనుగానీ, లేదా ఫోటోనుగానీ పూజకు ఉపయోగించాలి. పూజకు మందారపూలు, ఎర్రటి పువ్వులు, కనకాంబరములు నైవేద్యమునకు చిన్నచిన్న ఉండ్రాళ్ళు, వడపప్పు, అరటిపండ్లు, చలిమిడిలను సిద్ధం చేసుకోవాలి. పూజకు ముందు నాగేంద్ర అష్టోత్తరము, నాగేంద్ర స్తోత్రము, నాగస్తుతిః, నాగేంద్ర సహస్ర నామములను పఠించడం ద్వారా సకలసంతోషాలు ప్రాప్తిస్తాయని విశ్వాసం. స్తోత్రములు పఠించేందుకు వీలుకాని పక్షములో "ఓం నాగేంద్రస్వామినే నమః" అనే మంత్రాన్ని 108 సార్లు జపించాలి.

దీపారాధనకు నువ్వులనూనెను వాడాలి. 7 దూదివత్తులు, ఆవునేతితో సిద్ధం చేసుకున్న దీపముతో హారతినిచ్చి నైవేద్యమును సమర్పించుకోవాలి. పూజ ముగిశాక నాగేంద్ర స్వామి నిత్యపూజ అనే పుస్తకమును తాంబూలముతో చేర్చి ముత్తైదువులకు అందజేయాలి. తరువాత దగ్గరలో ఉన్న పుట్టవద్దకు పోయి దీపం వెలిగించి పుట్టలో పాలుపోసి పూజ చేయాలి. పూజ అయిన తరువాత నైవేద్యం పెట్టి ఆ రోజు పగలంతా ఉపవాసం ఉండి రాత్రికి భోజనం చేయాలి. ఇది వ్రతం ఆచరించే పద్ధతి. నాగుల చవితి రోజున నాగదేవతలకు పంచామృతములతో అభిషేకం చేయిస్తే సర్వం సిద్ధిస్తుందని నమ్మకం. అలాగే దేవాలయాల్లో నాగేంద్ర అష్టోత్తర పూజ, నాగేంద్ర సహస్రనామ పూజలు చేయించడం శుభదాయకం. ఇంకా మోపిదేవి ఆలయం, నాగేంద్రస్వామి పుట్టలను నాగుల చవితి రోజున సందర్శించేవారికి అనుకున్న కార్యాలు దిగ్విజయంగా పూర్తవుతాయని పండితులు అంటున్నారు. చెవిబాధలు, కంటిబాధలు ఉన్నవాళ్లకు చవితి ఉపవాసం మంచిది. నాగవస్త్రాలు పుట్టమీద పెట్టి తీసి ధరిస్తే మనోరథాలు తీరుతాయి. అందుచేత నాగుల చవితి రోజున నాగరాజును నిష్ఠతో పూజించి ఆయన అనుగ్రహం పొందుదుముగాక...

## అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే సహించేది లేదు

గంగవరం ఎస్సై వెంకటేష్

**గంగవరం, పెన్ పవర్, అక్టోబర్24:**మండల పరిధిలో ఎక్కడైనా జూదాలు సారాయి తయారీ విక్రయాలు తదితర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే సహించేది లేదని కఠిన చర్యలు తప్పవని గంగవరం ఎస్సై వెంకటేష్ తెలిపారు. గంగవరం గ్రామ శివారులో పేకాట ఆడుతున్న ఐదుగురుతులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేయడం జరిగిందని ఆయన తెలిపారు అలాగే నెల్లిపూడి గ్రామ శివారులో నాటు సారా కలిగి ఉన్న ఒక మహిళను ఐదు లీటర్ల సారా తో అదుపులో తీసుకోవడం జరిగిందని వీరిపై కేసులు నమోదు చేసి రంపచోడవరం కోర్టులో హాజరపరిచినట్లు ఎస్సై వెంకటేష్ తెలిపారు.

## నియోజకవర్గ స్థాయి క్విజ్ పోటీలకు ముగ్గురు విద్యార్థులు ఎంపిక




**అంబాజీపేట, పెన్ పవర్, అక్టోబర్ 24:**భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని అంబాజీపేట మండలంలో నిర్వహించిన పోటీలలో ముగ్గురు హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబర్చి నియోజకవర్గ క్విజ్ పోటీలకు ఎంపికైనట్లు ఎంఈఓలు కాండ్రేగుల వెంకటేశ్వరరావు, మోకా ప్రకాష్ లు చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పాఠశాల విద్యా శాఖ ఉత్తర్వుల మేరకు ఈ నెల 26 న రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల స్థాయిలో 9 జెడ్పీ హైస్కూళ్లలో 8,9.10వ తరగతి విద్యార్థులకు వ్యాసరచన, వకృత్వ క్విజ్ పోటీలను స్థానిక హైస్కూలులో నిర్వహించామన్నారు.

ఈ క్విజ్ పోటీలలో తొండవరం హైస్కూలు విద్యార్థిని పి.శ్రీమనస్విని, అంబాజీపేట విద్యార్థిని బి.డింపుల్ సాయి వరలక్ష్మి. పుల్లేటికుర్రు విద్యార్థిని సీహెచ్, జయశ్రీ ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో గెలుపొందారన్నారు. ఈ విద్యార్థినిలు ఈ నెల 29న జరిగే నియోజకవర్గ స్థాయి క్విజ్ పోటీలల్లో పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో హైస్కూలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మూడు తరాలుగా సాగు చేసుకుంటున్న ఆదివాసుల భూమికి పట్టాలు ఇవ్వాలి...



**కూనవరం,పెన్ పవర్,అక్టోబర్ 24.**మండలంలోని చూచిరేవులగూడెం గ్రామ పంచాయతీ అయ్యవారిగూడెం గ్రామ ప్రజలు తాతల కాలం నుండి సాగు చేసుకుంటున్నా భూమికి పట్టాలు ఇవ్వాలంటూ వైయస్సార్ పార్టీ యూత్ లీడర్ కరక రాజ్ కుమార్ మండల తాసిల్దార్ కే శ్రీనివాసుకు కు వినతి పత్రాన్ని అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు తరాలుగా సాగు చేసుకుంటున్న భూమికి పట్టాలు ఇవ్వకపోవడం సంబంధిత అధికారుల యొక్క నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు.ఆఫీసుల చుట్టూ ఏళ్ల తరబడి తిరిగిన సాగు చేసుకుంటున్న భూమికి పట్టాలు ఇవ్వకపోవడం బాధాకరమని అన్నారు.ఎంతోమంది అధికారులు వస్తున్నారు,వెళ్తున్నారు మా సమస్య మాత్రం అలానే ఉంది.మీరైనా మా సమస్యను గుర్తించి సాగు చేస్తున్న భూమికి పట్టాలు ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో నూపా శేఖర్,నూపా నాగబాబు,వెట్టి వీరాజు,పొడియం నాగబాబు,సోడే సంతోష్,సోడే వీరబాబు,సోడే జోగారావు పాల్గొన్నారు.

## రాయి పైనుండి జారిపడి వ్యక్తి మృతి



**వై రామవరం, పెన్ పవర్, అక్టోబర్ 24:** శుక్రవారం ఉదయం పొలం నుండి ఇంటికి వస్తూ నాచు పట్టిన రాయి పైనుండి జారిపడి వ్యక్తి మృతి చెందిన సంఘటన కొయ్యూరు మండలం మంప పంచాయతీ ఆర్. దొడ్డవరం గ్రామంలో జరిగింది.

గురువారం రాత్రి పొలం కాపలాకు వెళ్లిన మొట్టడం శ్రీనివాసరావు (50) అనే వ్యక్తి శుక్రవారం ఉదయం ఇంటికి తిరిగి వస్తూ ప్రమాదానికి గురి అయ్యాడని గ్రామస్తులు తెలిపారు. వెంటనే అంబులెన్స్ లో వై.రామవరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు ఆసుపత్రి సూపరింటెం డెంట్ డాక్టర్ చైతన్య కుమార్ తెలిపారు. మంప పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతుడికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారన్నారు.

## జనార్ధనస్వామి ఆలయానికి పోటెత్తిన భక్తులు





**కృష్ణాజిల్లా విజయవాడ నుంచి తరలివచ్చిన మహిళలు**

**స్వామి దర్శనం సకల పుణ్యఫలప్రదమని వ్యాఖ్య**

**ఆలమూరు, పెన్ పవర్, అక్టోబర్ 24:**ఆలమూరు నవ జనార్ధనస్వామి ఆలయానికి శుక్రవారం భక్తజనం పోటెత్తారు. విజయవాడ నుంచి 40మంది మహిళలు నవ జనార్ధన క్షేత్ర సందర్శనలో భాగంగా ప్రత్యేక బస్సులో ఆలమూరు వచ్చారు. వారికి ఆలయ చైర్మన్ బైరిశెట్టి రాంబాబు, సభ్యులు సాదర స్వాగతం పలికారు. అర్చకులు అంగర భగవానాచార్యులు వారికి స్వామివారి దర్శనం చేయించి క్షేత్ర విశిష్టతను తెలియజేశారు.నారద ప్రతిష్ఠిత జనార్ధనస్వామివారిని దర్శించుకుని మహిళాభక్తులు పులకితులయ్యారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు వారికి తీర్థప్రసాదాలు అందజేశారు. ఉదయం 2 గంటలకు విజయవాడలో బయల్దేరి ధవళేశ్వరంతో మొదలుపెట్టి మడికి, జొన్నాడ జనార్ధన ఆలయాలను దర్శించుకుని ఆలమూరు వచ్చామని తెలిపారు. మరెక్కడా లభించని స్వాగతం ఇక్కడ లభించిందన్నారు. ఆలమూరు జనార్ధన స్వామి వారి ఆలయంలో నాలుగు శనివారాలు నాలుగు ప్రదక్షిణలు చేసి, నాలుగు వారాలు స్వామిని దర్శించుకుంటే కోరిన కోరికలు నెరవేరతాయని ఇక్కడకు వచ్చాక తెలిసిందన్నారు. స్వామి వారి దర్శనం గొప్ప ఆధ్యాత్మిక అనుభూతిని కలగజేసిందని మహిళా భక్తులు అన్నారు. స్వామి దర్శనం సకల పుణ్యప్రదమని, పురాతన క్షేత్రాన్ని దర్శించుకోవడం సంతోషంగా ఉందని మహిళా భక్తులు వ్యాఖ్యానించారు.

## బాధ్యులైన అధికారులను సస్పెండ్ చేయాలి




**ఆలమూరు, పెన్ పవర్, అక్టోబర్ 24:**రాజమండ్రి,తుని ప్రాంతాల్లో జరిగిన అత్యాచార ఘటనలో బాధ్యులైన ఏఎస్ డబ్ల్యూఓ, ప్రిన్సిపాల్ ను తక్షణం సస్పెండ్ చేయాలని ఏఐఎస్ఎఫ్ డిమాండ్ చేశాయి.వసతిగృహాల్లో చదువుతున్న విద్యార్థినులపై అత్యాచారం జరగడం సిగ్గుచేటని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కోశాధికారి జి.రవికుమార్ పేర్కొన్నారు. సాంఘిక సంక్షేమశాఖ నిర్లక్ష్యం వల్లే ఇటువంటి దారుణాలు జరుగుతున్నాయని వారు విమర్శించారు. వసతిగృహాల్లో భద్రత కొరవడిందని, విద్యార్థులు ఫిర్యాదు చేసేంతవరకు హాస్టలు వార్డెన్, ఎఎస్ఈడబ్ల్యూవో లపై చర్యలు తీసుకోకపోవడం దారుణమన్నారు. ఈ ఘటనలో సమగ్ర విచారణ జరపాలన్నారు. గురుకుల పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, బాలికలకు 24 గంటలూ భద్రత కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు కె.వెంకట్,జి సతీష్,జి సందీప్, సాయిరామ్,సుహాస్, చిరు,వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## గుర్తేడు మండల భారత ఆదివాసి పార్టీ అధ్యక్ష రాలుగా కాసులమ్మ



**వై రామవరం, పెన్ పవర్, అక్టోబర్ 24 :** రంపచోడవరం నియోజకవర్గం పరిధిలో గుర్తేడు మండల భారత ఆదివాసి పార్టీ అధ్యక్షురాలుగా పల్లాల కాసులమ్మను నియమించినట్లు రంపచోడవరం ఇంచార్జి మద్దిటి అంజిరెడ్డి తెలిపారు. గతంలో ఈమె వైయస్సార్సీపి నుండి ఎంపీటీసీగా పోటీ చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం పార్టీకి రాజీనామా చేసి భారత ఆదివాసి పార్టీలో చేరడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమానికి మారేడుమిల్లి మండల అధ్యక్షుడు చిన్నారెడ్డి, ప్రధాన కార్యదర్శి పి భీమ్ రెడ్డి, వై రామవరం మండలం పార్టీ అధ్యక్షుడు కే సత్యనారాయణ దొర, గంగవరం మండలం పార్టీ అధ్యక్షుడు ఎస్ బాబురావు, అడ్డతీగల మండల పార్టీ అధ్యక్షుడు ఎస్ అబ్బాయి రెడ్డి, దేవీపట్నం మండల అధ్యక్షుడు ఎస్ విద్యాసాగర్, కార్యదర్శి ఎం కృష్ణారెడ్డి, రంపచోడవరం మండల అధ్యక్షుడు పి కృష్ణమూర్తి, కార్యదర్శి వెంకటరెడ్డి, రామదాసు దొర రాజారెడ్డి తదితరులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు.

# భారీ వర్షాలకు నేలకొరిగిన సార్వా వరిపంట

**నష్ట నివారణ చర్యలపై ఏఓ సత్య సూచనలు**

**కరప, పెన్ పవర్, అక్టోబర్ 24:** మండల పరిధిలో ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల కారణంగా చేతికొచ్చే దశలో ఉన్న సార్వా వరిపంట నేలకొరిగింది. ఈ అకాల వర్షాల వల్ల వివిధ దశలలో ఉన్న వరి పంటకు తీవ్ర నష్టం వాటిల్లే అవకాశం ఉండటంతో, నష్ట నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలపై మండల వ్యవసాయ అధికారిణి ఐ. సత్య పలు గ్రామాలలో పర్యటించి రైతులకు అవగాహన కల్పించారు. వరి చేలు పడిపోయినట్లయితే, వాటిని తిరిగి నిలబెట్టి కట్టడం ద్వారా గింజ రంగు మారడం, బరువు తగ్గడం వంటి నష్టాలను నివారించవచ్చు. అలాగే, వరి పొలాల నుండి మురుగు నీరు త్వరగా బయటకు పోయే విధంగా కాలువలు (బాటలు) తీసుకుని, నీటి నిల్వ లేకుండా చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. గింజ గట్టి పడే దశలో చేలు పడిపోయినట్లయితే, గింజ మొలకెత్తే అవకాశం ఉన్నందున, దీని నివారణకు 5 శాతం ఉప్పు ద్రావణాన్ని చేనుపై పిచికారీ చేయాలి. ?వరి చేలు గింజ పాలు పోసుకునే లేదా గింజ గట్టిపడే దశలో పడిపోవడం వలన గింజ బరువు తగ్గడం, తద్వారా తోలు గింజలు ఏర్పడటం, దిగుబడి తగ్గడం జరుగుతుంది. దీనిని అరికట్టడానికి లీటరు నీటికి 1 గ్రాము కార్బెండిజమ్, లేదా 2 గ్రాముల కార్బెండిజమ్ మాంకోజెబ్, లేదా 1 మిల్లీలీటరు ప్రోపికానజోల్ మందును కలిపి పిచికారీ చేసుకోవాలని ఏఓ సత్య రైతులకు సూచించారు. కరప మండల పరిధిలోని వివిధ గ్రామాలలో



ప్రాథమికంగా సుమారు 77 హెక్టార్లలో వరి చేలు నేలకొరిగినట్లుగా గుర్తించడం జరిగింది. రైతులు ఏమాత్రం ఆలస్యం చేయకుండా తక్షణమే నివారణ చర్యలు చేపట్టాలని, ఏవైనా సందేహాలుంటే వ్యవసాయ అధికారులను సంప్రదించాలని ఆమె కోరారు.

# దొండగుంట రేవు వద్ద అక్రమ ఇసుక రవాణా చేస్తున్న లారీలు పట్టివేత

* మైన్స్ ఏడి ఫణి భూషణ్ రెడ్డి






**కొవ్వూరు, పెన్ పవర్, అక్టోబర్ 24:** జిల్లా స్థాయి ఇసుక కమిటీ తూర్పు గోదావరి జిల్లా చైర్మన్ అండ్ జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ఆదేశాల మేరకు సాధారణ తనిఖీ కార్యక్రమం శుక్రవారం చేపట్టడం జరిగింది. ఈ నేపథ్యంలో జిల్లా గనులు, భూగర్భశాఖ అధికారి డి.ఫణి భూషణ్ రెడ్డి, రాయల్టీ ఇన్స్పెక్టర్ డి.జ్యోతిర్మయి, ఇన్స్పెక్టర్ ఆంజనేయులు తదితర జిల్లా స్థాయి ఇసుక టాస్క్ ఫోర్స్ అధికారులు కలిసి కొవ్వూరు మండలంలోని దొండగుంట గ్రామంలోని డిసిల్టేషన్ రీచ్ వద్ద గల ఇసుక ర్యాంపును సందర్శించి తనిఖీ చేశారు. తనిఖీ సందర్భంగా పరిమితికి మించి అధిక లోడ్‌తో వెళ్తున్న ఏపీ 07 టీజీ 6881, ఏపీ 39 టివై 3333, ఏపీ 39 యూవై 1259, ఏపీ 39 టికే 1249 వాహనాలు గుర్తించబడ్డాయని అధికారులు తెలిపారు. వాటిని తదుపరి చర్యల కోసం, సంరక్షణ నిమిత్తం కొవ్వూరు పోలీస్ స్టేషన్‌కు అప్పగించడమైనదని అన్నారు. అలాగే ఎన్టీఆర్ జిల్లా, గంపలగూడెం మండలం, రాజవరం గ్రామానికి చెందిన టీఎస్ 05 యూఈ 4899, టీఎస్ 07 యూకే 6129, టీఎస్ 05 యూఎఫ్ 3555 వాహనాలలో ఒక్కొక్క లారీకి సుమారు 36 టన్నుల ఇసుక రవాణా చేస్తున్నట్లు గుర్తించారు. విచారణలో ఉచిత ఇసుక విధానం 2024 లో ఆన్‌లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకుని 12 సెప్టెంబర్ 2025 నుండి 23 అక్టోబర్ 2025 మధ్య మొత్తం 2071 మెట్రిక్ టన్నుల ఇసుక పొందినట్లు తేలింది. అయితే సంబంధిత గ్రామమైన రాజవరం వద్ద అధికారులు తనిఖీ చేసినప్పుడు ఎటువంటి ఇసుక నిల్వలు లేవని నిర్ధారించబడింది. దాంతో ఇసుకను దొండగుంట గ్రామం నుండి రాజవరం పేరుతో తరలించి, వాస్తవానికి తెలంగాణ రాష్ట్రానికి రవాణా చేస్తున్నట్లు గుర్తించారు. అందువల్ల ఆ వాహనాలను సంరక్షణ నిమిత్తం కొవ్వూరు పోలీస్ స్టేషన్‌కు అప్పగించి, చట్టపరమైన చర్యలు ప్రారంభించడమైనదని అన్నారు. ఉచిత ఇసుక విధానం 2024 మార్గదర్శకాలను ఉల్లంఘించినవారు, పరిమితికి మించి ఇసుక రవాణా చేసినవారు లేదా నిషేధితంగా ఇతర రాష్ట్రాలకు ఇసుక తరలించినవారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని అధికారులు వ్యాఖ్యానించారు. ఈ తనిఖీలో జిల్లా గనులు, భూగర్భశాఖ అధికారి డి.ఫణి భూషణ్ రెడ్డి, రాయల్టీ ఇన్స్పెక్టర్ డి.జ్యోతిర్మయ, ఇన్స్పెక్టర్ ఆంజనేయులు, జిల్లా స్థాయి ఇసుక టాస్క్ ఫోర్స్ అధికారులు పాల్గొన్నారు.

# చెముడులంకలో వృద్ధుడి నేత్రదానం.

**భార్య ఆశయాన్ని నెరవేర్చిన కుటుంబ సభ్యులు.**





**ఆలమూరు, పెన్ పవర్, అక్టోబర్ 24:** గ్రామీణ ప్రాంతాల్లో కూడా రక్తదానం మాదిరిగా నేత్రదానంపై అవగాహన పెరుగుతుంది. మనిషి మరణాంతరం మళ్లీ చూడగలిగే అవకాశం కలుగుతుంది ఈ నేత్ర దానం వల్ల. ఇంక వివరాల్లోకి వెళితే డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం చెముడులంక గ్రామానికి చెందిన చోడపనీడి వీర్రాజు (81) వృద్ధాప్యంతో గురువారం రాత్రి మృతి చెందాడు. అయితే తన భర్త కళ్లు దానం చేయాలని వీర్రాజు భార్య సరస్వతి పట్టుపట్టడంతో వారి కుటుంబ సభ్యులు ఆయన నేత్రాలు దానం చేయడానికి నిడదవోలు శ్రీమతి రాజేశ్వరి రామకృష్ణనన్ నేత్ర వైద్యశాలకు సమాచారం ఇచ్చారు. ఆ లయన్స్ క్లబ్ ప్రతినిధులు చెముడులంక వచ్చి వీర్రాజు నేత్రాలను సేకరించి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా వీర్రాజు కుటుంబ సభ్యులు మాట్లాడుతూ 81 సంవత్సరాలు వచ్చినప్పటికీ ఎప్పుడు కళ్ళజోడు అవసరం లేకుండా ఎంతో ఆరోగ్యవంతంగా ఉన్న ఆయన నేత్రాలు ఆయనతో పాటు మంటల్లో కలిసిపోకుండా ఉండేందుకు ఇలా దానం చేసి మరో ఇద్దరికి చూపుని ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు. అలాగే ఆ కంటి ఆసుపత్రి ప్రతినిధి సుధారాణి మాట్లాడుతూ మనిషి మరణించిన తర్వాత ఆరు గంటల లోపు తమకు సమా ఇవ్వాలన్నారు. మృతి చెందిన వారు కంటిపై తడిగుడ్డ ఉంచాలన్నారు. అలాగే ఫ్రీజర్ బాక్స్ లో మృత దేహాన్ని ఉంచితే 24 గంటల వరకు నేత్రాలు సేకరించడానికి అవకాశం ఉంటుందన్నారు. తమ ఆసుపత్రికి ఫోన్ నెం.9390434887 ద్వారా సమాచారం ఇవ్వొచ్చన్నారు. వీర్రాజు నేత్రాలు దానం చేసిన ఆ కుటుంబ సభ్యులను పలువురు అభినందించారు.

# బాలల సంరక్షణ - వ్యక్తిగత భద్రతపై అవగాహన



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, అక్టోబర్ 24:** బేటీ బచావో - బేటీ పడావో కార్యక్రమం భాగంగా మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో బాలల సంరక్షణ, వ్యక్తిగత భద్రతపై అవగాహన ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమం జిల్లా బీసీ వెల్ఫేర్ మరియు సాధికారత అధికారి బి. శశాంక అధ్యక్షతన, రాజమహేంద్రవరం కోటిపల్లి బస్టాండ్ వద్ద గల బీసీ వెల్ఫేర్ హాస్టల్‌లో జరిగింది. ఈ సందర్భంగా జిల్లా మహిళా భివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ సాధికారత అధికారి శ్రీమతి టి. శ్రీదేవి మాట్లాడుతూ విద్యార్థులు కృషి చేసి అభివృద్ధి సాధించడంతో పాటు వ్యక్తిగత భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. మంచి స్పర్శ, చెడు స్పర్శల మధ్య తేడా తెలుసుకోవడం ద్వారా పిల్లలు తమను తాము రక్షించుకోవచ్చని వివరించారు. మంచి స్పర్శ అనేది తల్లిదండ్రుల ప్రేమలో మాత్రమే లభిస్తుందని, అసౌకర్యం కలిగించే లేదా అసహ్యం అనిపించే స్పర్శను వెంటనే "డోంట్ టచ్" అని నిరాకరించాలన్నారు. పోక్సో చట్టం %–% 2012 (బాలలపై లైంగిక వేధింపుల నిర్మూలన చట్టం) బాల్యవివాహ నిషేధ చట్టం %–% 2006 గురించి వివరించారు. కనీస వివాహ వయస్సు అబ్బాయికి 21 సంవత్సరాలు, అమ్మాయికి 18 సంవ త్సరాలుగా నిర్ధారించబడిందని, ఈ వయస్సు నిండకముందు జరిగే వివాహం చట్టవిరుద్ధమని పేర్కొన్నారు. బాల్యవివా హానికి సహకరించే వారిపై రెండు సంవత్స రాల జైలు శిక్ష లేదా లక్ష రూపాయల జరిమానా లేదా రెండూ విధించబడతాయని తెలిపారు. ఎక్కడైనా బాల్యవివాహం జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే చైల్డ్ హెల్ప్‌లైన్ %–% 1098 కు సమాచారం అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ అధికారి ఆర్. అనంత ప్రదీప్, ప్రొటెక్షన్ ఆఫీసర్ జి. క్రాంతిలాల్, వన్ స్టాప్ సెంటర్ పారా లీగల్ ఆఫీసర్ డి. మంజు భార్గవి, అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ ఎ. సుబ్బారావు, ఐసిడీఎస్ సూపర్వైజర్ వరలక్ష్మి, జిల్లా బాలల పరిరక్షణ విభాగం సోషల్ వర్కర్ వి. శిరీష, అవుట్‌రీచ్ వర్కర్ ఎస్. పావని, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఎ. సూర్యకుమారి విద్యార్థులు పాల్గొన్నారు.

# నకిలీ మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు - మంత్రి సుభాష్

**ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్‌తో నకిలీ మద్యం గుర్తింపు**






**రామచంద్రపురం, పెన్ పవర్, అక్టోబర్ 24:** ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు కూటమి ప్రభుత్వం ఎలాంటి రాజీ పడదని, నకిలీ మద్యం విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటా మని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ స్పష్టం చేశారు. శుక్రవారం రామచంద్రపురం బస్టాండ్ సమీపంలోని ఆర్‌ఆర్ వైన్‌షాప్‌ను ఆయన పరిశీ లించా రు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రత్యేక మద్యం విధానాన్ని అమలు చేస్తూ, నాణ్యమైన మద్యం అందుబాటులోకి తెచ్చిందన్నారు. ముఖ్యంగా నకిలీ మద్యం అమ్మ కాలను అరికట్టేందుకు ప్రభుత్వం 'ఏపీ ఎక్సైజ్ సురక్ష' యాప్‌ను రూపొందించిందని వెల్లడించారు. మద్యం కొనుగోలు చేసే ప్రతి వ్యక్తి బాటిల్‌పై ఉన్న క్యూ.ఆర్ కోడ్‌ను ఈ యాప్ ద్వారా స్కాన్ చేసి మద్యం నాణ్యతను, కంపెనీ వివరాలను, తయారీ తేదీ,ధర వంటి సమాచారాన్ని తెలుసుకోవచ్చని తెలిపారు. యాప్ వినియోగంపై ప్రతి గ్రామంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. గత వైసీపీ పాలనపై విమర్శలు గుప్పించిన మంత్రి, 'జే బ్రాండ్స్' పేరుతో నాసిరకం మద్యం విక్రయం ద్వారా ప్రజల ఆరోగ్యా లతో ఆటలాడారని ఆరోపించారు. డిజిటల్ చెల్లింపులు లేకుండా కేవలం నగదు రూపంలో మద్యం అమ్మకాలు జరిగి, ఆ మొత్తం అక్రమంగా లబ్ధిపొందినట్లు ఆరోపించారు. ప్రస్తుతం ప్రభుత్వం పకడ్బందీ చర్యలతో నకిలీ మద్యం తయారీ,విక్రయాలను అణచి వేస్తోందని తెలిపారు. గూగుల్ ప్లే స్టోర్ నుంచి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని ప్రతి వినియోగదారుడు తనకు చేరే మద్యం మీద అవగాహన కలిగి ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ పి. శ్రీనివాస్, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి వేదికగా సానా సతీష్ బాబు ప్రజా దర్బార్



**కాకినాడ, పెన్ పవర్ అక్టోబర్ 24::** "సమస్య మీది%ొ% పరిష్కారం మాది" నినాదంతో రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు నిర్వహిస్తున్న ప్రజా దర్బారు కార్యక్రమం ప్రజల్లో మంచి స్పందనను సంతరించుకుంటోంది. శు క్రవారం జరిగిన 26వ ప్రజా దర్బార్‌కు వర్షాన్నే ఎదుర్కొంటూ ప్రజలు భారీగా తరలివచ్చారు. సామర్లకోట మండలం కొప్పవరం గ్రామంలోని రాజ్యసభ సభ్యుల కార్యాలయంలో నిర్వహించిన ఈ దర్బార్‌లో ప్రజల నుంచి అర్జీలను స్వీకరించి, సంబంధిత అధికారులకు పంపించి పరిష్కార దిశగా వెంటనే చర్యలు ప్రారంభించినట్లు కార్యాలయ ఇన్‌ఛార్జి మేకా లక్ష్మణమూర్తి తెలిపారు. ప్రజల్లో సానా సతీష్ బాబు ప్రజాదర్బార్‌పై విశ్వాసం మరింత పెరుగుతోందని, వర్షం మధ్యలో కూడా ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరైన తీరు దానికి నిదర్శనమని రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ చప్పడి వెంకటేశ్వరరావు, టిడిపి సీనియర్ నాయకులు నులుకుర్తి వెంకటేశ్వ రరావులు పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు నూటన్ ఆనంద్, చింతపల్లి అర్జున్, డీఆర్‌యుసిసి సభ్యులు ముత్యాల అనిల్, జున్నూరు బాబి, ఐటిడిపి పాలిక సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న డిజిటల్ మహిళా సంఘం వస్తు ప్రదర్శన

* గృహ పరిశ్రమలు నడిపే మహిళలను ప్రోత్సహించే వేదికగా డి.ఎం.ఎస్
* జాతీయ అధ్యక్షురాలు తేజస్విని






**రాజమహేంద్రవరం, పెన్ పవర్, అక్టోబర్ 24:** గ్రామీణ, పట్టణ స్థాయిలో గృహ , కుటీర పరిశ్రమలు నడిపే మహిళలకు ప్రపంచ వ్యాప్తంగా ఆన్లైన్ వ్యాపారంలో డిజిటల్ మహిళా సంఘంఒక వేదికగా నిలిచి వారిని ప్రోత్సహిస్తుందని డి.ఎం.ఎస్ జాతీయ అధ్యక్షురాలు తేజస్విని తెలిపారు. డి.ఎం.ఎస్ ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ కన్వెన్షన్ సెంటర్లో శుక్రవారం వస్తు ప్రదర్శన నిర్వహించారు. మీ సందర్భంగా తేజస్విని మీడియాతో మాట్లాడుతూ, తమ సంఘంలో 1400 మంది మహిళలు సభ్యులుగా ఉన్నారని, వారు సంప్రదాయ, ఆధునిక రీతిలో వస్తువులు తయారు చేసి ఆన్లైన్ ద్వారా విక్రయించుకుంటూ లాభాలు పొందుతున్నారని అన్నారు. మహిళలకు వస్తువులు తయారీ, మార్కెటింగ్ ,ప్రమోషన్ వంటి అంశాల్లో హైదరాబాద్కు చెందిన నిర్మల శిక్షణ ఇస్తుందన్నారు. డిఎంఎస్ ఆన్లైన్ లో అమ్మకాలను బట్టి మహిళలను ప్రోత్సహించేందుకు మూడు కేటగిరీలుగా ప్రకటించి నగదు బహుమతులు అందజేస్తున్నామని ఆమె తెలిపారు. బెంగళూరు ,చెన్నై, విశాఖ, విజయవాడ, హైదరాబాద్, వంటి నగరాల్లో ప్రదర్శనలు జరుగుతున్నాయని ఆమె తెలిపారు. ప్రజలు మహిళల నుంచి వస్తు ప్రదర్శనకు ఆకట్టుకుంటుందని, ఆదరణ ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎంఎస్ నాయకులు సింధుష, జాగృతి ,భాను గీతారాణి, తదితరులు పాల్గొన్నారు

## అధ్వానంగా ఆర్అండ్‌బి రహదారులు



**ఆలమూరు,పెన్ పవర్,అక్టోబర్ 24:**మండలంలోని ఆర్అండ్‌బి రహదారులు అధ్వానంగా ఉన్నాయి. జొన్నాడ నుండి మండపేట వెళ్లే ఆర్అండ్‌బి రోడ్డు అలాగే కొత్తూరు సెంటర్ నుండి వెదురుమూడి వెళ్లే ఆర్అండ్‌బి రోడ్లు పూర్తిగా అడుగడుగునా గుంతలతో అధ్వానంగా ఉన్నాయి. గత కొంతకాలంగా ఈ రోడ్లకు కనీసం తాత్కాలిక మరమ్మతులు చేయకపోవడంతో ఈ రహదారులపై ప్రయాణించే వాహనదారుల అవస్థలు వర్ణనాతీతంగా ఉన్నాయి. ప్రధాన రహదారులు కావడంతో ఈ రోడ్డుపై నిత్యం భారీ వందలాది వాహనాలు తిరుగుతుంటాయి.రోడ్డు ఇరుకుగా ఉండి పెద్ద పెద్ద గుంతలతో అస్తవ్యస్తంగా ఉన్నాయి. కొద్దిపాటి వర్షం కురిస్తే చాలు వర్షపు నీరంతా రోడ్లు పైనున్న గుంతల్లో నిలబడి మరింత ప్రమాదకరంగా పాదచారులు సైతం పడరాని కష్టాలు పడుతున్నారు. గత ప్రభుత్వం అధికారంలో ఉన్న ఐదేళ్లలో రోడ్లకు తాత్కాలిక మరమ్మతులకు సైతం నిధులు విడుదల చేయలేదని, ఇప్పటికైనా ప్రస్తుత పాలకులు, అధికారులు స్పందించి రహదారులను వెడల్పుచేసి,మరమ్మతులు చేసి, వాహనదారుల ప్రయాణ కష్టాలు తీర్చాలని పలువురు ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

* పోలీసుల సేవలపై అవగాహన



**చింతూరు, పన్ పవర్ అక్టోబర్ 24:**అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా చింతూరు జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రాంగణంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. లైంగిక వేధింపుల నుండి మహిళలు, పిల్లల రక్షణలో విద్యార్థుల పాత్ర అనే అంశంపై విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ఎస్ ఐ పి రమేష్ మాట్లాడుతూ, పోలీసుల సేవలు, త్యాగాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. దేశ అంతర్గత భద్రత కోసం ప్రాణత్యాగం చేసిన పోలీసు అమరవీరులను ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న స్మరించుకుంటామని తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర కీలకమని, ప్రజలు నిశ్చింతగా జీవించేందుకు పోలీసులు 24 గంటలు అప్రమత్తంగా ఉంటారని పేర్కొన్నారు. డయల్ 100/112 ద్వారా ప్రజలకు అత్యవసర సేవలు అందిస్తున్నారని, రోడ్డు ప్రమాదాలు, అగ్నిప్రమాదాలు, వరదల వంటి విపత్తుల సమయంలో ప్రజలకు అండగా నిలుస్తారని వివరించారు. దొంగతనాలు, మోసాలు, మాదకద్రవ్యాల అక్రమ రవాణా, మహిళలు, పిల్లలపై జరిగే నేరాలను నియంత్రించడంలో పోలీసులు ఎల్లప్పుడూ ముందుండి పనిచేస్తారని అన్నారు. ఈ అవగాహన కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో దేశభక్తి, పోలీసుల పట్ల గౌరవభావం పెంపొందాలని ఎస్ ఐ రమేష్ ఆకాంక్షించారు.

## అకాల వర్షాలతో నేలకొరిగిన వరిచేలు





**ఆలమూరు,పెన్ పవర్,అక్టోబర్ 24:**ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ఆలమూరు మండల పరిధిలోని 18 గ్రామాల్లో వరిపంట దెబ్బతింది. ఆయా ప్రాంతాఆల్లో మురుగుకాల్వలు పొంగి ప్రవహిస్తున్నాయి. పంట చేతికందే సమయంలో భారీ వర్షాలు కురుస్తుండటంతో రైతాంగానికి కంటి మీద కునుకు లేకుండాపోయింది.పండిన పంట భారీ ఎదురుగాలు,వర్షాలకు నేలకు ఒరిగి నీటమునిగి దెబ్బతింది. ముంపుబారిన పంటను రక్షించుకునే పనిలో రైతులు నిమగ్నమయ్యారు. ఈ మేరకు పెద్దపల్ల గ్రామానికి చెందిన రైతు మేడిశెట్టి కొండయ్య కౌలుకు పండిస్తున్న తన పొలంలో నేలకు ఒరిగిన పంటను చూపించి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ముందుకు వచ్చి రైతులకు తగిన నష్టపరిహారం అందించాలని మండలంలోని రైతాంగం కోరుతున్నారు.అలాగే లంక గ్రామాల్లో ఉద్యాన పంటలకు కూడా భారీ నష్టం వాటిల్లింది.

ప్రభుత్వానికి నివేదిక పంపించాం..

–మండల వ్యవసాయ అధికారిని మీనా

ఈ విషయంపై మండల వ్యవసాయ అధికారిని మీనాను వివరణ కోరగా మండలంలోని ప్రతి గ్రామంలో ఇప్పటికే తమ సిబ్బంది నీట మునిగిన పంట పొలాలను పరిశీలించారన్నారు. మండలంలో మొత్తం 10వేల ఎకరాలు భూమిని రైతులు సాగు చేస్తూఉండగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు 555 ఎకరాలు పంట నష్టం వాటిలిందన్నారు. దీనిపై ప్రభుత్వానికి ఇప్పటికే నివేదిక అందించామని, రైతులకు తగు న్యాయం చేస్తామని ఏవో మీనా తెలియజేశారు.

## మహిళా స్వయంసహాయ సంఘాల ఆర్థిక బలోపేతానికి సమిష్టి కృషి



ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎన్.వి.వి.ఎస్. మూర్తి

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, అక్టోబర్ 24**

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రౌండింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని, బ్యాంకర్ల తో సమన్వయం చేసుకోవాలని, బ్యాంకర్లు సహకరించాలని డీఆర్‌డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎన్.వి.వి.ఎస్. మూర్తి కోరారు. జిల్లా డీఆర్‌డీఏ – సెర్ప్ ఆధ్వర్యంలో శుక్రవారం రూరల్‌లోని సైన్స్ మ్యూజియం సమావేశ మందిరంలో అన్ని బ్యాంక్ కంట్రోలర్లు, బ్యాంక్ మేనేజర్లు, డీఆర్‌డీఏ సిబ్బంది పాల్గొన్న కన్వర్జెన్స్ సమావేశం ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎన్.వి.వి.ఎస్. మూర్తి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ డైరెక్టర్ మాట్లాడుతూ, స్వయంసహాయక సంఘాల మహిళల ఆర్థిక చేకూర్పు చేసే విధానంలో మహిళా సంఘాలను ఇబ్బందులకు గురి చేయరాదని, రుణాల విడుదలలో పారదర్శకత పాటించాలని సూచించారు.మైక్రో క్రెడిట్ ప్లాన్ (ఎం.సి.పి.) అనుసరించి ఎం.సి.పి.ల అమలులో ఆంక్షలు, నిలుపుదల, మహిళా నేతృత్వంలోని వ్యాపార యూనిట్ల గ్రౌండింగ్, ఎస్సెచ్‌జీ పొదుపు మొత్తంలో స్థిర డిపాజిట్లు, ఎన్‌పిఎ ఎస్సెచ్‌జీల రికవరీ, అలాగే పీఎమ్ఈజీపీ , ప్రధాన్ మంత్రి ఉపాధి సృష్టి పథకం, పీఎమ్ఎఫ్ఎమ్ఈ , ప్రధాన్ మంత్రి మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్ప్రైజెస్ పథకం యూనిట్ల గ్రౌండింగ్ వంటి అంశాలపై చర్చ నిర్వహించి, వాటి పరిష్కారం కోసం సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

ప్రభుత్వ పథకాల ద్వారా మంజూరు చేసిన మొత్తాన్ని రుణ మొత్తానికి సర్దుబాటు చేయకుండా జాగ్రత్త వహించాలని, అంతర్గత రుణాల సక్రమ వినియోగం జరగాలని ఆయన సూచించారు. ప్రతి కుటుంబం నుండి ఒక మహిళ పారిశ్రామిక వేత్తగా తయారవ్వడం ప్రభుత్వ లక్ష్యం అని, అందుకు ప్రతి బ్యాంకు, అధికారులు, డీఆర్‌డీఏ సిబ్బంది తమ వంతు బాధ్యతతో వ్యవహరించాలని పిలుపునిచ్చారు.

2025%–%26 సంవత్సరానికి ఎం.సి.పి. మోడల్ కింద లక్ష్యం: 9246 ఎస్సెచ్‌జీలు %– ?%698.83 కోట్ల రూపాయలు, కాగా ఇప్పటివరకు 6182 ఎస్సెచ్‌జీలు %– ?%461.18 కోట్ల రూపాయలు సాధించినట్లు తెలిపారు. బ్యాంకు రుణాల చెల్లింపులు, వసూళ్లలో ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే డీఆర్‌డీఏ దృష్టికి తీసుకురావాలని సూచించారు. బ్యాంకర్ల మధ్య పరస్పర సహకారం, సమన్వయం (మ్యూచువల్ అండర్‌స్టాండింగ్) తో లక్ష్య సాధన సులభమవుతుందని అన్నారు.

లీడ్ బ్యాంక్ మేనేజర్ (ఎల్‌డీఎమ్) డి.వి. ప్రసాద్ మాట్లాడుతూ, మహిళా స్వయంసహాయ సంఘాల ఆర్థిక స్థితిని బలోపేతం చేయడంలో బ్యాంకర్ల పాత్ర కీలకమని పేర్కొన్నారు. ప్రతి బ్యాంకు శాఖ మైక్రో క్రెడిట్ ప్లాన్ ప్రకారం ఎస్సెచ్‌జీలకు సమయానికి రుణాలు మంజూరు చేయాలని, గ్రౌండింగ్ ప్రక్రియలో బ్యాంకులు చురుకైన భాగస్వామ్యం వహించాలని సూచించారు. బ్యాంకు అధికారుల మధ్య సమన్వయం, డీఆర్‌డీఏ సిబ్బందితో పరస్పర అవగాహనతో కార్యక్రమాలు సాఫీగా సాగుతాయని బ్యాంకర్లు పేర్కొన్నారు.

ఈ సమావేశంలో అదనపు ప్రాజెక్ట్ డైరెక్టర్ వై.టి. నాయుడు, డీపీఎమ్ వై. జనార్ధన రెడ్డి, అన్ని బ్యాంక్ కంట్రోలర్లు, బ్రాంచ్ మేనేజర్లు, డీఆర్‌డీఏ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేషన్ కమిషనర్‌గా కె.టి. సుధాకర్‌కు పూర్తి అదనపు బాధ్యతలు



**కాకినాడ, పెన్ పవర్ అక్టోబర్ 24::**కాకినాడ నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ కె.టి. సుధాకర్‌కు కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ రాష్ట్ర మున్సిపల్ కమిషనర్ మరియు డైరెక్టర్ డాక్టర్ పి. సంతోష్‌కుమార్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం, సుధాకర్ తదుపరి ఆదేశాలు వచ్చే వరకు కమిషనర్‌గా బాధ్యతలు కొనసాగిస్తారని పేర్కొన్నారు.కొత్త బాధ్యతలు చేపట్టిన సందర్భంగా కార్పొరేషన్ అధికారులు సుధాకర్‌ను కలసి అభినందనలు తెలిపారు. ఎస్.ఇ. వెంకట్రావు, డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసరావు, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృధ్వీ చరణ్, టిపిఆర్వో శైలజ తదితరులు పాల్గొన్నారు

## ప్రమాదకర స్థితిలో కముజువారిపాలెం వంతెన

**వంతెన దిగువ ర్యాంపు ధ్వంసం- ప్రజల్లో భయం**





**కొత్తపేట, పెన్ పవర్, అక్టోబర్ 24:** కొత్తపేట మండలంలోని బిళ్లకుర్రు గ్రామపంచాయతీ పరిధిలోని కముజువారిపాలెం దగ్గర బొబ్బర్లంక–అమలాపురం ప్రధాన పంటకాలువపై ఉన్న వంతెన ఇప్పుడు ప్రమాదకర స్థితిలో ఉంది. ఇటీవల కురిసిన భారీ వర్షాలతో వంతెన దిగువ ర్యాంపు వద్ద మట్టి కొట్టుకుపోవడంతో పెద్ద రంధ్రం ఏర్పడింది. దీంతో వంతెనకు అండగా ఉన్న మట్టిబేస్ దెబ్బతింది.

ఈ వంతెన మార్గం ద్వారా ప్రతిరోజు స్కూల్ బస్సులు, ఆటోలు,బైకులు, రైతుల వ్యవసాయ వాహనాలు తరచుగా రాకపోకలు జరుపుతున్నాయి. మట్టి కొట్టుకుపోయి, బలహీనంగా మారిన ర్యాంపు ఎప్పుడైనా కూలిపోవచ్చన్న భయంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పిల్లలు స్కూల్‌కి వెళ్తూ వస్తున్న సమయంలో ఏదైనా ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరిది అంటూ గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు.

గ్రామస్తులు పంచాయతీ అధికారులు, ఆర్అండ్‌బీ శాఖకు తక్షణ చర్యలు చేపట్టాలని,వర్షాలు ఇంకా కొనసాగుతున్న నేపథ్యంలో మరింత నష్టం జరగకముందే వంతెనకు తక్షణ మరమ్మతులు చేయాలి అని గ్రామ పెద్దలు, రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## తక్షణమే రాజుపాలెం రామవరం రోడ్డు నిర్మించాలి.

* లేనిపక్షంలో చేపలు పెంచటానికిస్తారా....
* జగ్గంపేట ఇండిపెండెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి పాటంశెట్టి సూర్యచంద్ర





**కిర్లంపూడి, పెన్ పవర్, అక్టోబర్ 24**: చెరువులను తలపిస్తున్న రాజుపాలెం రామవరం రోడ్డును తక్షణమే నిర్మాణం చేపట్టాలని, లేనిపక్షంలో చేపలు పెంచడానికిస్తారా అని ప్రముఖ సామాజిక ఉద్యమకారుడు, జగ్గంపేట నియోజకవర్గం ఇండిపెండెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి పాఠం శెట్టి సూర్యచంద్ర ప్రశ్నించారు.శుక్రవారం గోతుల మాయంగా మారిన రోడ్డుపై ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూఎన్నికలకు ముందు అడుగుకో గొయ్యి–గజానికో గుంత అనే నినాదంతో తక్షణం రహదారులు నిర్మించాలని గత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని అందరం కలిసి దుమ్మెత్తి పోసామని,కూటమి ప్రభుత్వంలో రహదారులకు మహర్దశ వస్తుందని వెంటనే రోడ్లు నిర్మిస్తారని ఆశపడ్డ ప్రజలకు 16 నెలలవుతున్నా నేటికీ నిరాశే ఎదురైందన్నారు.జగ్గంపేట నియోజకవర్గంలోని రామవరం నుండి రాజుపాలెం రోడ్డుపై ఏర్పడిన గుంతల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. ప్రభుత్వం సమస్యను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహించడంపై ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారన్నారు.తక్షణమే రహదారి నిర్మించాలని డిమాండ్ చేస్తూ వాహనదారులతో కలసి పాటంశెట్టి సూర్యచంద్ర చెరువులను తలపించే విధంగా రోడ్డుపై ఉన్న నీటిలో చేపలను పడుతూ నిరసన తెలియజేశారు. రోడ్డు నిర్మాణం వెంటనే మొదలుపెట్టాలని చేతకాకపోతే చెరువులకు లీజుకివ్వండని ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎండగట్టారు.ఈ రోడ్డుపై ప్రయాణించడం ప్రయాణికులకు ప్రాణసంకటంగా మారిందని ఈ సమస్యపై ప్రజలు స్థానిక అధికారులకు, పాలకులకు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ ఇంతవరకు ఎలాంటి చర్యలూ తీసుకోలేదన్నారు. ఈ సమస్యపై వెంటనే దృష్టి సారించి రోడ్డు నిర్మాణ పనులు వేగవంతంగా మొదలుపెట్టాలని నిర్లక్ష్యం చేసిన ఎడల ఈ రహదారిలో ఉన్న గ్రామ ప్రజలతో కలిపి పెద్ద ఎత్తున నిరసనలు, ఆందోళనల ద్వారా ప్రభుత్వం మొద్దు నిద్ర వీడేలా చేస్తామన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రోడ్డు నిర్మాణ పనులు తక్షణం మొదలుపెట్టాలని పాటంశెట్టి సూర్యచంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## పెదపళ్ళ లో ఉపాధి హామీ గ్రామసభ




**ఆలమూరు, పెన్ పవర్, అక్టోబరు 24:**మండలంలోని పెదపళ్ళ గ్రామంలో సచివాలయం వద్ద శుక్రవారం ఉపాధిహామీ గ్రామసభ నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ఏడిద సత్య శ్రీ మెహెర్ ప్రసాద్ అధ్యక్షతన జరిగిన గ్రామసభలో 2026–27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి గ్రామంలో గుర్తించిన ఉపాధి హామీ పనుల నివేదికను వినిపించారు. జాబ్కార్డు కలిగిన ప్రతి ఒక్కరూ ఈకేవైసీ చేయించుకోవాలని జేఈ పైడికొండల ప్రకాష్ సూచించారు. గ్రామసభలో మాట్లాడుతున్న జేఈ ప్రకాష్ 37 పనులను గుర్తించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వి.వేణి, ఎంపీటీసీ నెక్కంటి ప్రమీల ప్రకాష్, మేట్లు,ఉపాధి కూలీలు, పలువురు రైతులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ముంపు ప్రభావిత పంట పొలాల పరిశీలన-జేడీఏ





**రైతుల నష్ట నివారణకు తక్షణ చర్యలు అవసరం**

**పెద్దాపురం, పెన్ పవర్:** అకాల వర్షాలతో ముంపుకి గురైన పంట పొలాలను జిల్లా వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకులు ఎన్. విజయ్‌కుమార్, పెద్దాపురం ఏరువాక డాట్ సైంటిస్ట్ ఏ. సీతారామశర్మ శుక్రవారం పరిశీలించారు. మండలంలోని పెదలంక, కోలంక, నామవాని పాలెం,పల్లిపాలెం సహా పల్లపు గ్రామాల్లో పర్యటించి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా జేడీఏ విజయ్ కుమార్ మాట్లాడుతూ, ఇటీవల అకాల వర్షాల కారణంగా వరి పంట గింజ పాలు పోసుకునే దశలోనే నీట మునిగిపోయిందని, ఇది రైతులకు తీవ్రమైన ఆర్థిక నష్టం కలిగించే పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. పల్లపు ప్రాంతాల్లో నీరు నిలిచి ఉండడం వల్ల పంటలకు పెద్ద నష్టం జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.రైతుల సమస్యలు ప్రత్యక్షంగా తెలుసుకుని, తగిన సాంకేతిక సూచనలు అందించడం, ముంపు నివారణ చర్యలను త్వరితగతిన చేపట్టడం అత్యవ సరమని అధికారులు పేర్కొన్నారు. నీటి పారుదల వ్యవస్థ లోపాలను గుర్తించి భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని నవంబర్ మొదటి వారంలో మరోసారి పంట పొలాలను పరిశీలిస్తామని వెల్లడించారు.పంట బీమా పథకాల అమలు మరింత సమర్థవంతంగా జరిగితే రైతులకు ఆర్థిక భరోసా లభిస్తుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేశారు.రైతులు మాట్లాడుతూ, నష్టపోయిన పంటలకు ప్రభుత్వం వెంటనే అంచనా వేసి పరిహారం అందిస్తే తిరిగి సాగులో నిలదొక్కుకోగలమని కోరారు. వ్యవసాయ శాఖ,ప్రభుత్వం సమగ్ర ప్రణాళికతో కృషి చేస్తేనే రైతులు ఆర్థికంగా బలోపేతం అవుతారని అభిప్రాయపడ్డారు.ఈ పరిశీలన కార్యక్రమంలో ఏడీఏ బాబురావు, మండల వ్యవసాయ అధికారి అశోక్, కోలంక సహకార సంఘం చైర్మన్ బోండా వెంకట నరసింహ నాయుడు, నీటి సంఘం డీసీ చైర్మన్ దాట్ల విజయరాజు, మాజీ సహకార సంఘం అధ్యక్షులు భూపతిరాజు రామచంద్ర రాజు, వ్యవసాయ శాఖ సిబ్బంది దుర్గాప్రసాద్, సాయిప్రసన్న, పలువురు రైతులు, కౌలు రైతులు పాల్గొన్నారు.

# వ్యాసరచన పోటీలలో వై టి సి విద్యార్థులు

- పోటీలు నిర్వహించిన సీఐ కన్నపరాజు, ఎస్సై అప్పలరాజులు
- అమరవీరుల సంస్కరణ వారోత్సవాలలో విద్యార్థులకు వ్యాచారచన పోటీలు.



**ఎటపాక,పెన్ పవర్,అక్టోబర్ 25:**ఎటపాక మండల పరిధిలోని వై టి సి ట్రైనింగ్ సెంటర్ లో అమరవీరుల సంస్కరణ వారోత్సవాలలో భాగంగా ఎటపాక పోలీస్ సిబ్బంది విద్యార్థిని విద్యార్థులకు శుక్రవారం వ్యాసరచన పోటీలను నిర్వహించారు, ఈ పోటీలలో ఎటపాక ఎస్సై అప్పలరాజు పర్యవేక్షణలో నిర్వహించి, విద్యార్థులకు పలు విషయాలపై అవగాహన కలిగే విధంగా లైంగిక వేధింపుల నుంచి మహిళలు పిల్లలు ఏ విధంగా రక్షించుకోవాలి అనే అంశాలపై పోటీలలో నిర్వహించారు, అదేవిధంగా పోలీస్ అమరవీరుల సంస్కరణ దినోత్సవం యొక్క విశిష్టతను, వారి త్యాగాలను స్మరించుకుంటూ విధి నిర్వహణలో దేశం కోసం తమ ప్రాణాలను పణంగా పెట్టి దేశ రక్షణలో భాగంగా ఉన్నటువంటి పోలీస్ అమరవీరులపై వ్యాసరచన పోటీలలో నిర్వహించడం జరిగింది, ప్రతి సంవత్సరం అక్టోబర్ 21వ తేదీన పోలీసు అమరవీరుల సంస్కరణ వారోత్సవాలను జరుపుకుంటున్నామని, వారు చేసిన త్యాగాలను స్మరించుకుంటున్నామని, అందులో భాగంగా పోలీసు వారి సేవలు శాంతి భద్రతల పరిరక్షణ పోలీస్ వ్యవస్థ సమాజానికి అందిస్తున్న నిస్వార్థ సేవలను అధికారులు కొనియాడారు, అదేవిధంగా శాంతి భద్రతలకు పోలీసులు లేకపోతే ఆ సమాజాన్ని ఊహించలేం, ప్రజలకు శాంతి భద్రతల విషయంలో పోలీసులు 24 గంటలు శ్రమిస్తూ అత్యవసర పరిస్థితులలో డయల్ 100 డయల్ 112 ద్వారా ఎటువంటి ఆపద వచ్చిన కాల్ చేస్తే అందరికంటే ముందు స్పందించే అధికారులు పోలీసులే అని తెలిపారు, నేర నియంత్రణ దొంగతనాలు మోసాలు, గంజాయి వంటి మారకద్రవి అక్రమ రవాణాను మహిళలు పిల్లలు పై జరిగే నేరాలను నియంత్రిస్తూ నిందితులను చట్టం ముందు నిలబెట్టే ఒకే ఒక వ్యక్తి పోలీసేనని అన్నారు, అదేవిధంగా రోడ్డు ప్రమాదాలు వరదల సమయాలలో ప్రమాదకరము విపత్తుల సమయంలో పోలీస్ అధికారులు ముందు ఉండి ప్రజలను రక్షిస్తారని, అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు కూడా పోలీసులే ప్రజలకు అండదండగా నిలిచి వారి యోగక్షేమాలు కోరుకునే వ్యక్తులు పోలీసులనే అన్నారు, ఈ వ్యాసరచన కార్యక్రమంలో విద్యార్థులలో దేశభక్తితో పాటు పోలీసుల పట్ల గౌరవం పెరగాలని ఉద్దేశంతో పోటీలను నిర్వహించామని ఎటపాక సిఐ కన్నప రాజు ఎస్సై అప్పలరాజులు తెలియజేశారు...

# అకాల వర్షాలతో అవస్థలు పడుతున్న రైతులు







**గోపాలపురం,పెన్ పవర్ అక్టోబర్ 24** :బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం కారణంగా నియోజకవర్గ వ్యాప్తంగా గత కొన్ని రోజుల నుండి ప్రతినిత్యం వర్షాలు కురుస్తూనే ఉన్నాయి.ఆకాశం మేఘావృతమై మబ్బులు కొమ్ముకొని ఆకస్మికంగా ఎక్కడపడితే అక్కడ వర్షం దారాల కురుస్తూ ఉండడంతో పలు సమస్య ఉత్పన్నమవుతున్నాయి.ముఖ్యంగా వరి పంటకు తీవ్ర నష్టం వాటిల్లే అవకాశం ఉంది.గోపాలపురం,దేవరపల్లి,నల్లజర్ల మండలాల పరిధిలోని పొలాల్లో కొన్ని చోట్ల వరి పంట కోతకు వచ్చింది.ప్రతినిత్యం కురుస్తున్న వర్షం కారణంగా వరి పంట కోత కొయ్యడానికి వాతావరణం అనుకూలించడం లేదు.దీంతో చేతికొచ్చిన పంట నీటి పాలు అవుతున్నదని రైతులకు పెడుతున్నారు.ఈదురు గాలులు వర్షం కారణంగా వరి పైరు నేలను తాకి చాప మాదిరిగా పడిపోయింది.ధాన్యం కంకులు కొన్ని చోట్ల కుళ్ళిపోతుండగా మరికొన్నిచోట్ల మొలకలు వస్తున్నాయి.పడిపోయిన వరి పంట నీటిలో నానుతున్నది.పంట పొలంలో ఉన్న నీరు బయటకు పంపించడానికి రైతులు ఎన్నో అవస్థలు పడుతున్నారు.ఇదిలా ఉంటే వరి కోతలు కోసిన చోట్ల ఆ ధాన్యాన్ని ఆరబెట్టడానికి అవకాశం లేకుండా పోయింది.నల్లజర్ల,దేవరపల్లి మండలాలకు చెందిన రైతులు జాతీయ రహదారికి ఇరువైపులా ఉన్న సర్వీస్ రోడ్లు వెంబడి ధాన్యం ఆరబెట్టడానికి రాసులుగా పోసారు.ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షం కారణంగా ఆ ధాన్యపు రాశులపై టార్పాన్ తదితర వాటిని కప్పి ధాన్యం తడవకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారు.అలాగే మినుములు సైతం ఈ వర్షానికి తడిసి ముద్దవుతున్నాయి.వాటిని ఆరబెట్టే పరిస్థితి కానరాకపోవడంతో రైతులు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఇక వర్జినియా పొగాకు నాట్లు విషయానికొస్తే వర్షం కారణంగా ఎక్కడపడితే అక్కడ పొగాకు నారు పెరిగిపోయింది.నాట్లు వేయడానికి భూమి అదును ఇవ్వడం లేదు.దుక్కులు దున్నాలంటే భూమి కాస్త తేమతో పొడిగా ఉండాలి.ప్రతిరోజు కూర్చున్న వర్షాల కారణంగా పొలాల్లో నీరు నిలబడిపోయి ఉంది.అలా ఉండడం వల్ల దున్నడానికి అవకాశం లేకపోవడంతో రైతులు నిరాశ కనబరుస్తూవరుణుడిపై కోపంతో కల్లెర్ర చేస్తున్నారు.వర్షం తగ్గుముఖం పట్టి ఎండలు కాస్తే పొగాకు నాట్లు వేయవచ్చని ఆశతో ఎదురుచూస్తున్నారు.అయితే వాతావరణ శాఖ మాత్రం ఈనెల 29 వరకు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయనే సంకేతాలతో రైతాంగం బెంబేలెత్తిపోతున్నారు.ఒకవైపు చేతికొచ్చిన వరి పంట పాడైపోతుండగా మరోవైపు వర్జినియా పొగాకు నాట్లు వేయడానికి కాలం కలిసి రావడం లేదనే బాధ రైతులని వెంటాడుతున్నది.ఈ నేపథ్యంలో వరుడు ఎప్పుడు శాంతిస్తాడు సూర్య భగవానుడు తన ప్రతాపాన్ని ఎప్పుడు ప్రదర్శిస్తాడోనని రైతులు గంపెడ ఆశతో చూస్తున్నారు.



# మందేశ్వర ఆలయాభివృద్ధికి కృషి చేస్తా : ధర్మకర్త నేరేడుమిల్లి మహాలక్ష్మి



**కొత్తపేట,పెన్ పవర్, అక్టోబర్ 24:** డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం మందపల్లి గ్రామంలోని అత్యంత పురాతనమైన శ్రీ పార్వతీ సమేత మందేశ్వర స్వామి దేవస్థానం లో ధర్మకర్తల పాలకమండలి ప్రమాణ స్వీకార మహోత్సవం శుక్రవారం వైభవంగా జరిగింది.

ఈ కార్యక్రమంలో నూతన ధర్మకర్తగా బాధ్యతలు స్వీకరించిన నేరేడుమిల్లి మహాలక్ష్మి మాట్లాడుతూ ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఎమ్మెల్యే బండారు సత్యానందరావు సమక్షంలో జరగడం నాకు గర్వకారణం. ఆయనకు నా హృదయపూర్వక ధన్యవాదములు. విజయనగరం మహారాజా వంశీకులు, గోవా గవర్నర్ పూసపాటి అశోక్ గజపతి రాజు స్థాపించిన ఈ ఆలయానికి ధర్మకర్తగా అవ్వడం నా అదృష్టం, దైవకృప" అని పేర్కొన్నారు.

కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆలయాల అభివృద్ధి పట్ల ప్రత్యేక దృష్టి సారించబడింది. రాష్ట్రవ్యాప్తంగా పేరుగాంచిన ఈ మందేశ్వర స్వామి ఆలయానికి శనివారాల్లో వేలాదిగా భక్తులు తరలివస్తారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు కల్పించే దిశగా పాలకమండలి కృషి చేస్తుంది. మాకు లభించిన ఈ బాధ్యతను భక్తిశ్రద్ధలతో ఆలయాభివృద్ధికి వినియోగిస్తాం అని ధర్మకర్త నేరేడుమిల్లి మహాలక్ష్మి తెలిపారు.

# ఉపాధి హామీ గ్రామ సభలు




**కపిలేశ్వరపురం పెన్ పవర్ అక్టోబర్ 24 :**కపిలేశ్వరపురం మండలం టేకి , నల్లూరు గ్రామాల్లో పంచాయతీల వద్ద సర్పంచ్ లు కే.నాగమణి, కె.ఉదయశ్రీ అధ్యక్షతన మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ గ్రామ సభలు జరిగాయి. ఈ సందర్భంగా 2026 – 27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఎక్కువ గా రైతులకు ఉపయోగపడేలా పంట బోదెలు , పూడికతీత పనసులను సభలో తీర్మానించారు. ఉద్యాన వన పంటలు సాగు చేయ దలచుకుంటే ఉపాధి కార్యాలయం లో రైతులు పత్రాలుతీసుకువచ్చి నమోదు చేసుకోవాలని టెక్నికల్ అసిస్టెంట్ రవి కుమార్ కోరారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకుడు దాసరి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రస్తుతం తుఫాన్ కారణంగా చేతికి అంది వచ్చిన వరి పంట వెన్ను విరిగి రైతు తీవ్రంగా నష్టపోయి ఉన్నారని , ఆర్థిక సాయం కోసం ఉన్నతాధికారులకు చెప్పి రైతు కు సాయం చేయాలని సభలో ఆవేదన వ్యక్తం చేశారు.

# గోదావరి బాల ఉత్సవాల పోటీలు వాయిదా




**. రాజమహేంద్రవరం, పెన్ పవర్, అక్టోబర్ 24:**ఈనెల 26వ తేదీన స్థానిక ఎస్ కే వి టీ కళాశాలలో జరగనున్న గోదావరి బాలోత్సవ పోటీలు వర్షాలు కారణంగా వాయిదా వేశామని గోదావరి బాలోత్సవ కమిటీ నిర్వాహకురాలు పి తులసి తెలిపారు. ఉత్సవాలకు రాష్ట్రవ్యాప్తంగా పదవ తరగతిలోపు బాల ,బాలికలు హాజరుకారున్నారని అయితే వర్షాల కారణంగా వేదిక నిర్వహణ కష్టసాధ్యంగా ఉందని వాయిదా వేశామన్నారు. ఇప్పటివరకు దరఖాస్తులు చేసుకొని విద్యార్థిని విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

# తామరాడ రామాలయం వద్ద ఘనంగా అయ్యప్ప స్వామి లక్ష బిల్వార్చన.

-ముఖ్యఅతిథిగా హాజరైన జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్.





**కిర్లంపూడి, పెన్ పవర్,అక్టోబర్ 24:** కిర్లంపూడి మండలం తామారాడ గ్రామంలో అంగరంగ వైభవంగా జరిగిన శ్రీ అయ్యప్ప స్వామి లక్ష బిల్వార్చన పడిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ మహోత్సవ కార్యక్రమంలో జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ముఖ్య అధిదిగా పాల్గొన్నారు. తామరాడ జనసేన నాయకులు తుంగపల్లి గోవింద్ అన్నయ్య తుంగపల్లి శ్రీను అయ్యప్ప మాల ధరించి 18 వ సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్బంగా లక్ష బిల్వార్చన పూజని ఏర్పాటు చేశారు.ముందుగా అయ్యప్ప స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్బంగా తుమ్మలపల్లి రమేష్ ని కమిటీ సభ్యులు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం వేద పండితులు వారికి ఆశీర్వచనం చేసి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేసారు. ఈ కార్యక్రమంలో తామరాడ సర్పంచ్ తోట అయ్యన్న, ఎంపీటీసీ గోకేడ రాజా, గోకేడ రాంబాబు,అనుకుల శ్రీకాంత్,కాయల మణికంఠ, సత్యంశెట్టి గణేష్, గోకేడ ప్రసాద్, కాయల శ్రీను,కాయల వినయ్, కాయల రాంబాబు గోకేడ రమణ,జగ్గంపేట నియోజకవర్గం జనసైనికులు నాయకులు పాల్గొన్నారు

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District, Andhrapradesh -533003 Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com